నమస్తే తెలంగాణ

మహబూబ్‌నగర్

వాతావరణం
గరిష్ఠం 31.8°
కనిష్ఠం 18.0°

బుధవారం 3, జనవరి 2018 | ntnews.com | ntmbnr.com | పేజీలు : 20

కంది కొనుగోళ్ల జోరు

- సందడిగా పేట కొనుగోలు కేంద్రం
- 500 క్వింటాళ్లకు పైగా కొనుగోలు



కంది ధాన్యం బస్తాలతో నిండిపోయిన పేట యార్డులోని గోదాం

జేసీ శివకుమార్ బదిలీ

రాష్ట్ర ప్లానింగ్ బోర్డు కార్యాలయానికి బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ



20

నిరంతర విద్యుత్ సరఫరా..

దేశానికే ఆదర్శం

- జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్

వివరాలు 20లో..


- అక్రమ నిల్వల సమాచారం ఇస్తే అంతే..
- మిల్లర్లకు డిపార్ట్‌మెంట్ నుంచే ఇన్ఫర్మేషన్
- సమాచారమిచ్చే అధికారికి నజరానా..
- దారి తప్పుతున్న పీడీఎస్ బియ్యం
- ఎఫ్‌సీఐకి చేరుతున్న దొడ్డు బియ్యం
- బహిరంగ మార్కెట్‌లో బ్లాక్ దందా
- రంగంలోకి విజిలెన్స్ అధికారులే..?
- లీకులను అరికట్టేదెలా అని ఆలోచన?
- సమాచారం ఇస్తే చర్యలు తీసుకుంటాం
- జిల్లా సివిల్‌సప్లై అధికారిణి శారదా ప్రియదర్శిని



18 వ పేజీ లో..

సివిల్ సప్లయిలో..

లీక్ వీరులు



హలో.. మేం వస్తున్నాం.. మీరు జాగ్రత్త !

"పేదల బియ్యానికి మిల్లర్లు ఎసరు పెడుతున్నారు. ఊరూరా బ్రోకర్లను ఏర్పాటు చేసుకుని కొనుగోలు చేసి రీ సైక్లింగ్‌తో సన్నగా మార్చి వాటినే ప్రభుత్వానికి తిరిగి అమ్ముతున్నారు. ఎఫ్‌సీఐకి పెట్టాల్సిన లేవీకి కూడా దొడ్డు బియ్యాన్ని సరఫరా చేస్తున్నారు. ప్రభుత్వం మిల్లర్లకు లేవీ కోసం ఇచ్చిన ధాన్యం మొత్తం వెనకేసుకుని.. వాటిని బ్లాక్ మార్కెట్‌లో విచ్చలవిడి ధరకు అమ్ముతున్నారు'' ఈ విషయాన్ని స్వయంగా జిల్లా కేంద్రంలో రెవెన్యూ శాఖలో విధులు నిర్వర్తిస్తున్న ఓ ఉన్నతాధికారే చెప్పారు..

.. సివిల్ సప్లైలో కొందరు లీకువీరులు తయారయ్యారు. పేదల పీడీఎస్ బియ్యాన్ని మిల్లర్లు మిల్లులో రీసైక్లింగ్ చేస్తున్నారు. ఈ బియ్యాన్నే ఎఫ్‌సీఐ ద్వారా హాస్టళ్లకు అందిస్తున్నారు. ఇలా పాలీష్ చేసిన సన్నబియ్యం మిల్లుల్లో అక్రమంగా నిల్వ చేశారనే సమాచారం సివిల్ సప్లై అధికారులకు అందితే.. వారు తనిఖీకి వెళ్లేలోపు అదే శాఖలో పనిచేస్తున్న కొందరు అధికారులు సమాచారాన్ని లీక్ చేస్తున్నారు. మీరు జాగ్రత్త అని మిల్లర్లకు ముందుగానే సమాచారాన్ని చేరవేస్తున్నట్లు తెలిసింది. దీంతో దాడులకు వెళ్లేలోగా అక్కడున్న బియ్యాన్ని వేరే చోటకు తరలిస్తున్నారు. ఆ తర్వాత సమాచారం ఇచ్చిన అధికారికి నజరానా ముట్టజెబుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

- మహబూబ్‌నగర్, నమస్తే తెలంగాణ ప్రతినిధి

వన్యప్రాణుల సంరక్షణకు చర్యలు

- పాలమూరు జిల్లా.. హరితవనం ఖిల్లా
- జిల్లాలో కోటీ14 లక్షల మొక్కలు నాటాం
- 124 నర్సరీలలో 75 లక్షల మొక్కలు
- జిల్లాలో 6 చిరుత పులులు
- 200 ఎకరాల్లో మయూరి
- ఎమ్మెల్యే, కలెక్టర్ చొరవతో పార్కు అభివృద్ధి..
- పర్యావరణాన్ని కాపాడే బాధ్యత అందరిదీ..
- 'నమస్తే'తో డీఎఫ్‌వో సీ.హెచ్.గంగారెడ్డి

వివరాలు 03లో..





వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ రొనాల్డ్‌రోస్, అధికారులు

భూసేకరణలో.. జాప్యం ఉండొద్దు

- ప్రాజెక్టుల నిర్మాణానికి భూమి అడ్డంకి కావొద్దు
- అవసరమైన భూమిని అందుబాటులో ఉంచండి
- ఎక్కడా ప్రాజెక్టు పనులు ఆగిపోవద్దు..
- ప్రతి విషయం పరిగణలోకి తీసుకుని ముందుకు సాగాలి..
- వీసీలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎస్.కే జోషి, ప్రిన్సిపల్ సెక్రటరీ వికాస్‌రాజ్

20

పాలమూరులో వెల్లివిరిసిన..

మతసామరస్యం

- అయ్యప్పలకు వావర్ స్వాముల అల్పాహారం
- భారీగా తరలి వచ్చిన ముస్లిం సోదరులు
- ఈ సంప్రదాయం రాష్ట్రానికే మార్గదర్శకం
- పాలమూరు ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్

13




సమస్యల్లో గ్రామాలు

- డ్రైనేజీలు, సీసీరోడ్లు లేక ప్రజలు అవస్థలు
- రోడ్లపై పారుతున్న మురికినీరు
- వీధిలైట్లు లేక ఇబ్బందులు
- పట్టించుకోని అధికారులు



రోడ్డు పక్కన పారుతున్న మురికినీరు

హన్వాడ : మండలంలో ఏ గ్రామానికి వెళ్లిన సమస్యల వలయంలో కూరుకుపోయాయి. ఏ వార్డుకు తిరిగిన సమస్యలు దర్శనం ఇస్తున్నాయి. డ్రైనేజీలు, సీసీరోడ్లు లేకపోవడంతో వర్షపునీరు, మురికి నీరు ఇండ్ల మధ్యలో ప్రవహిస్తున్నాయి. ఉన్న డ్రైనేజీలలో మురికిని తొలంగించడంలేదు. దీంతో దుర్గంధమైన వాసన వెదజల్లుతుందని ఆయా కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే ఈగలు, దోమలు ఎక్కువై రాత్రివేళల్లో నిద్రపట్టడంలేదని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. సీసీ రోడ్లు, డ్రైనేజీలు లేనిచోట్ల వర్షాకాలంలో ప్రజల అవస్థలు చెప్పనక్కర్లేదు. సీసీరోడ్డు లేక వాహనాదారులు, గ్రామ ప్రజలు నానా అవస్థలు ఎదుర్కొంటున్నారు. కాలనీలో ప్రధానంగా డ్రైనేజీ లేక ఇళ్ల మధ్యలో మురికినీరు నిల్వగా ఉండటంతో కాలనీవాసులు వాసనతో ఇబ్బందులు పడుతున్నామని వాపోతున్నారు. ప్రజా ప్రతినిధులు మాత్రం చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు. కొంత మంది సర్పంచులు నిధులు లేవని పట్టించుకోవడంలేదు. గ్రామ పంచాయతీలకు చాలీచాలని నిధులు వస్తే తాగునీటి బోర్లు, పైపు లైన్ లీకేజీలకు సరిపోతున్నాయని పలువురు ప్రజా ప్రతినిధులు ఆరోపిస్తున్నారు. చాలా గ్రామాలలో వీధి లైట్లు వెలగక చీకట్లోనే కాలం వెళ్లదీస్తున్నారు. కొన్ని గ్రామాల్లో సంవత్సరం కావస్తున్నా వేయని వీధి లైట్లు వేయని పరిస్థితి ఉంది. మండలంలోని 19 గ్రామాలలో ఇదే పరిస్థితి నెలకొంది. అధికారులకు సమస్యను పరిష్కరించాలని కోరినా సరే అంటూ కాలం గడుపుతున్నారు. పరిశుభ్రతపై మొగ్గుచూపడంలేదు. ఇప్పటికైనా గ్రామాలలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.



ఇండ్ల మధ్యనే మురికినీరు

ఆయా వార్డులల్లో డ్రైనేజీలు, సీసీరోడ్లు లేకపోవడంతో ఇండ్ల మధ్యలో మురికినీరు ప్రవహిస్తుంది. ప్రధాన రోడ్డు పక్కన డ్రైనేజీ లేకపోవడంతో నానా అవస్థలు పడుతున్నాం. మురికి నీరు రోడ్డుపైకి రావడంతో గుంతలు ఏర్పడుతున్నాయి. అధికారులు స్పందించి ఆయా వార్డుల్లో డ్రైనేజీ, సీసీరోడ్ల నిర్మించేందుకు నిధులు విడుదల చేయాలి.

- రాజు చిన్నదర్‌పల్లి

రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నాం

సీసీరోడ్డు లేకపోవడంతో ఇళ్ల నుంచి వచ్చే నీరు రోడ్లపై నిల్వ ఉంటుంది. దీంతో రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నాం. డ్రైనేజీలు లేక ఇండ్ల మధ్య ఎక్కడ పడితే అక్కడ మురికినీరు నిల్వ ఉంటుంది. ఉన్న డ్రైనేజీలలో మురికి నిండి కంపు కొడుతున్నాయి. వీధిలైట్లు లేక రాత్రి వేళల్లో చాలా అవస్థలు పడుతున్నాం. ప్రజా ప్రతినిధులకు చెప్పినా నిధులు లేవని సమాదానం ఇస్తున్నారు.



–బాలకిష్టయ్య, హన్వాడ

లైంగిక దాడులను ఖండించాలి



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న డాక్టర్ ప్రతిభ

మహబూబ్‌నగర్ రూరల్ : సమాజంలో రోజురోజుకు స్త్రీలపై జరుగుతున్న లైంగికదాడులు పెరుగుతున్నాయని, వాటిని అరికట్టాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందని సుశృత ప్రజా వైద్యశాల డాక్టర్ ప్రతిభ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఏఐవైఎఫ్ కార్యాలయంలో వారు రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాశ్చాత్య విష సంస్కృతి పట్ల యువత జాగ్రత్తగా ఉండాలన్నారు. ప్రభుత్వాలు పటిష్టమైన చట్టాలను అమలు చేసి భ్రూణహత్యలను, మహిళలపై దాడులను అరికట్టాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జాతీయ నాయకురాలు శ్యామల, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి పి.సురేష్, నరేష్, మధు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రేపు లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలు

మహబూబ్‌నగర్ రూరల్ : అంధుల లిపి, సృష్టికర్త లూయిస్ బ్రెయిలీ 209 జయంతి వేడుకలను జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ కళాభవన్‌లో నిర్వహించనున్నట్లు జిల్లా మహిళా శిశు వికలాంగుల, వయో వృద్ధుల సంక్షేమ శాఖ అధికారి జి.శంకరాచారి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా కలెక్టర్ రొనాల్డ్‌రోస్ హాజరవుతారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని అంధులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

ఆర్డీవోను కలిసిన పీఆర్ మినిస్టీరియల్ ఉద్యోగులు



ఆర్డీవోకు శుభాకాంక్షలు తెలుపుతున్న పీఆర్ మినిస్టీరియల్ ఉద్యోగులు

మహబూబ్‌నగర్ రూరల్ : నూతన సంవత్సరంలో విధినిర్వహణలో చురుకుగా పని చేయాలని ఆర్డీవో లక్ష్మీనారాయణ అన్నారు. మంగళవారం తన కార్యాలయంలో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపేందుకు వచ్చిన పీఆర్ ఉద్యోగులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. పనులను పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు క్లియర్ చేయాలన్నారు. ఉద్యోగులను ఇబ్బందులకు గురిచేయద్దన్నారు. కార్యక్రమంలో పీఆర్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్ రావు, రామకృష్ణా రెడ్డి, మహ్మద్ షబ్బీర్, దస్తగిరి జిలాని, శ్రీహరి, రవికుమార్, బాల్ రెడ్డి పాల్గొన్నారు.

శుభాకాంక్షలు తెలిపిన నాల్గో తరగతి ఉద్యోగులు

మహబూబ్‌నగర్ ఆర్డీవో లక్ష్మీనారాయణకు జడ్పీ 4వ తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శేఖర్ అధ్వర్యంలో ఆయన కార్యాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ విధులకు సకాలంలో హాజరు కావాలని సూచించారు. కార్యక్రమంలో రాములు, ఆనంద్, జహంగీర్, గోపాల్, పద్మ, సాయిలమ్మ, గోపాల్, పద్మ, హఫీజ్, జ్ఞానేశ్వర్, భూపాలాచారి, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



ఆర్డీవోను కలిసి శుభాకాంక్షలు తెలుపుతున్న నాల్గో తరగతి ఉద్యోగుల సంఘం నేతలు

విప్లవ యోధుడు ఏబీ బర్దన్

- సీపీఐ జిల్లా కార్యదర్శి కందాల రామకృష్ణ



మాట్లాడుతున్న కందాల రామకృష్ణ

మహబూబ్‌నగర్ రూరల్ : వామపక్ష రాజకీయాల్లో తనదైన ముద్రవేసి విప్లవ రాజకీయాలను ప్రభావితం చేసిన గొప్ప నాయకుడు ఏబీ బర్దన్ అని సీపీఐ జిల్లా కార్యదర్శి కందాల రామకృష్ణ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏబీ బర్దన్ రెండో వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వామపక్ష భావజాల వ్యాప్తికి ఆయన చేసిన సేవలు మరువలేనివన్నారు. జీవించి ఉన్నంత కాలం శ్రమ జీవుల విముక్తి కోసం పోరాటాలు నిర్వహించారన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పరమేశ్వర్‌గౌడ్, మాకాం రాంమోహన్, బి.విల్సన్, బాల్‌కిషన్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

డీఆర్‌వోకు శుభాకాంక్షలు తెలిపిన వీఆర్‌ఏ సంఘం నేతలు

మహబూబ్‌నగర్, నమస్తే తెలంగాణ : నూతన సంవత్సరం సందర్భంగా డీఆర్‌వో వెంకటేశ్వర్లను ఆయన చాంబర్‌లో వీఆర్‌ఏ సంఘం నేతలు కలిసి పూలబోకేను అందజేసి నూతన శుభాకాంక్షలు తెలిజేశారు. శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు రమేష్‌బహదూర్, జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి కృష్ణ, కరుణాకర్, శంకర్‌నాయక్, శేఖర్ తదితరులు ఉన్నారు.



నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న నేతలు

కొనసాగుతున్న గ్రామ సభలు



మాచన్‌పల్లిలో గ్రామసభ నిర్వహిస్తున్న రెవెన్యూ అధికారులు

మహబూబ్‌నగర్ రూరల్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన భూ ప్రక్షాళన అనంతరం లెక్కతేలిన భూ వివరాలను రెవెన్యూ అధికారులు గ్రామాలలో సభలు నిర్వహించి వారి భూముల వివరాలను వెల్లడిస్తున్నారు. నూతనంగా ప్రభుత్వం అందించిన ఫాం – 1బీ పత్రాలను రైతులకు అందిస్తున్నారు. కొత్తగా వచ్చిన సర్వే నెంబర్లను వారికి వివరిస్తున్నారు. సభకు హాజరైన రైతుల నుంచి సంతకాలు సేకరిస్తున్నారు. ఒక గ్రామంలో ఏ రైతుకు ఎంత భూమి ఉన్న విషయాన్ని వారు సభలో వినిపిస్తున్నారు. రైతుల సందేహాలు ఏమైనా ఉంటే నివృత్తి చేస్తున్నారు. అంతేకాకుండా గ్రామాలలోని ప్రభుత్వ భూముల వివరాలు, వివాదస్పద భూముల వివరాలను తెలుపుతున్నారు. ఈ భూములను ఎవరూ కొనడం కాని విక్రయించరాదని తెలిపారు. ఇప్పటికీ మండలంలో అప్పాయిపల్లి, కోడూరు, ధర్మాపూర్, వెంకటాపూర్, మాచన్‌పల్లి తదితర గ్రామసభలు నిర్వహించారు. త్వరలో మనికొండ, రాంచంద్రాపూర్, ఇప్పలపల్లి గ్రామాల్లో నిర్వహించనున్నారు.

ప్రతి గ్రామంలో గ్రామసభ

భూ ప్రక్షాళన అనంతరం ప్రతి గ్రామంలో గ్రామసభ నిర్వహించాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. కలెక్టర్ ఆదేశాల ప్రకారం మండలంలోని అన్ని రెవెన్యూ గ్రామాల్లో సభలు నిర్వహిస్తున్నాం. ఇప్పటికీ దాదాపు సగం గ్రామాల్లో సభలు నిర్వహించాం. మిగతా గ్రామాల్లో కూడా నిర్వహిస్తాం. ఇప్పటి వరకు నిర్వహించిన గ్రామాల్లో రైతులకు ఉన్న భూముల వివరాలను తెలియజేశాం. వారి సందేహాలను నివృత్తి చేశాం.

- శంకర్, రూరల్ తహసీల్దార్

మమ్మరంగా స్టేడియం మైదానం ఆధునీకరణ పనులు

మహబూబ్‌నగర్ స్పోర్ట్స్ : పట్టణం కేంద్రంలోని ప్రధాన స్టేడియం ఆధునీకరణ పనులు ముమ్మరంగా కొనసాతున్నాయి. డీవైఎస్‌వో సత్యవాణి స్టేడియం మైదానం ఆధునీకరణ పనులు విషయంపై స్థానిక ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన స్పందించి ఆధునీకరణకు రూ.2 కోట్ల 50 లక్షలు, మినీ స్టేడియం నిర్మాణం కోసం రూ.2 కోట్ల 65 లక్షలు మంజూరు చేయించారు. ఇప్పటికే స్టేడియం మైదానం పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. పనులను డీవైఎస్‌వో పరిశీలిస్తున్నారు. జడ్చర్ల



స్టేడియం మైదానం చదును చేసేందుకు వేసిన మట్టి

స్టేడియం మైదానంలో ఆధునీకరణ పనులు జరుగుతున్నాయి. పనులు పూర్తి అయితే క్రీడాకారులకు ఎంతో ఉపయోగం కలుగనుంది.

నేడు ఎంవీఎస్ కళాశాలలో జాతీయ వర్క్‌షాప్

మహబూబ్‌నగర్ విద్యావిభాగం : జిల్లా కేంద్రంలోని ఎంవీఎస్ ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో రాజనీతిశాస్త్రం విభాగం ఆధ్వర్యంలో ఓటర్ల ప్రవర్తన, వ్యూహాలు – సమస్యలు – సవాళ్లు అనే అంశంపై జాతీయ సదస్సును నిర్వహిస్తున్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ యాదగిరి ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి నిర్వహించే ఈ కార్యక్రమానికి పాలమూరు విశ్వ విద్యాలయం వైస్ ఛాన్సలర్ రాజారత్నం ముఖ్య అతిథిగా హాజరు కానున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ సదస్సుకు దేశంలోని వివిధ యూనివర్సిటీలకు చెందిన ప్రొఫెసర్లు హాజరై పేపర్ ప్రజంటేషన్ చేస్తారని యాదగిరి తెలిపారు.

వన్యప్రాణుల

సంరక్షణకు చర్యలు

- పాలమూరు జిల్లాను హరితవనం ఖిల్లాగా మార్చుతాం..
- జిల్లాలో ఇప్పటి వరకు కోటీ 14 లక్షల మొక్కలు నాటాం
- జిల్లాలోని 124 నర్సరీలలో 75 లక్షల మొక్కల పెంపకం
- జిల్లాలో 6 చిరుతపులులు, 200 ఎకరాల్లో మయూరీ పార్కు
- 'నమస్తే' ఇంటర్వ్యూలో డీఎఫ్‌వో గంగారెడ్డి

మహబూబ్‌నగర్ టౌన్ : మహబూబ్‌నగర్ జిల్లాను అటవీశాఖ పక్షాన హరితవనం ఖిల్లాగా మార్చేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని మహబూబ్‌నగర్ జిల్లా అటవీశాఖ అధికారి సీ.హెచ్.గంగారెడ్డి అన్నారు. మంగళవారం ఆయన 'నమస్తే'కు ఇచ్చిన ఇంటర్వ్యూలో అటవీశాఖ పక్షాన చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు.

మహబూబ్‌నగర్ జిల్లాలో 164 నర్సరీల ద్వారా మొక్కలను పెంచడం జరుగుతుందని డీఎఫ్‌వో చెప్పారు. ఇందులో 124 నర్సరీలు అటవీశాఖ పరిధిలో ఉండగా, 20 నర్సరీలు డ్వామా శాఖ పక్షాన నిర్వహించబడుతున్నాయని అన్నారు. హరితహారం కార్యక్రమంలో భాగంగా ఇప్పటి వరకు జిల్లాలో 2016 సంవత్సరంలో ఒక కోటి 14 లక్షల మొక్కలను నాటడం జరిగిందన్నారు. ప్రస్తుతం 75 లక్షల మొక్కలను అదనంగా పెంచడం జరుగుతుందని, వాటిలో పండ్ల మొక్కలు, టేకు మొక్కలు, పూల మొక్కలు ఉన్నాయని తెలిపారు. గత ఏడాది వర్షాభావ పరిస్థితులు ఎదురయ్యాయని, అటవీశాఖ ద్వారా 3.9 లక్షల మొక్కలు నాటి, వాటిని జియోట్యాగింగ్ చేయడం జరిగిందన్నారు. 2017 సంవత్సరానికి రోడ్డు కిరువైపులా మొక్కలను నాటేందుకు 100 కి.మీ. లక్ష్యం ఉండగా ఇందులో40 కిలోమీటర్లు పూర్తయిందన్నారు. ఇందులో కోయిలకొండ, నవాబ్‌పేట, మక్తల్ పస్పుల రోడ్, నర్వ, నంచర్ల గేట్ నుంచి వికారాబాద్ రోడ్డు ఉన్నాయన్నారు. ఇది ఫిబ్రవరి 15, 2018 వరకు పూర్తిచేయాల్సి ఉందన్నారు. 2016లో జాతీయ రహదారి 44 రోడ్డు కిరువైపులా 57 కిలోమీటర్లు మొక్కలు నాటినట్లు తెలిపారు. 34 కిలోమీటర్లు ఆర్అండ్‌బీ రోడ్లు ఉన్నాయని, మొత్తం 91 కిలోమీటర్ల మేరకు మొక్కలు నాటడం పూర్తయిందన్నారు. మునిమోక్షం, వేపూర్‌లో 71 హెక్టార్లలో బ్లాక్‌ప్లానిటేషన్‌ను చేశాం..

జిల్లాలో 90 వేల ఎకరాల అటవీ విస్తీర్ణం

మహబూబ్‌నగర్ జిల్లాలో దాదాపు 90 వేల ఎకరాల (36410 హెక్టార్ల) అటవీ విస్తీర్ణం ఉందన్నారు. అడవులను కాపాడుకునే క్రమంలో భాగంగా కందకాలను (హద్దులు) నిర్మాణం చేయడం జరుగుతుందని చెప్పారు. దీని వల్ల వర్షం నీరు ఆదా కావడంతోపాటు, భూగర్భ జలాలు వృద్ధి చెందుతాయని, అటవీ విస్తీర్ణం కూడా తమ శాఖ హద్దులో ఉంటుందన్నారు. కందకాలపై గచ్చకాయ మొక్కలను పెంచడం జరుగుతుందన్నారు. రాత్రిళ్లు గస్తీలు తిరగడం వంటి కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. కృష్ణ జింకలను వేటాడిన సంఘటనలో 30 మందిపై అభియోగం మోపబడిందన్నారు. 2008 సంవత్సరానికి సంబంధించిన్న జింకలను వేటాడిన కేసులో మూడేళ్ల కఠిన కారాగార శిక్ష, రూ.10 వేల జరిమానాతో ఇద్దరు నిందితులకు కోర్టు ఇటీవలే శిక్ష విధించిందన్నారు.

ఆహ్లాదకరంగా మార్చుతాం..

హరితవనం కార్యక్రమంలో భాగంగా ఉన్న అటవీ ప్రాంతాన్ని ఆహ్లాదకరంగా మార్చేందుకు ప్రభుత్వ ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటున్నామని గంగారెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా జడ్చర్ల రోడ్డు ప్రాంతంలో గల 200 ఎకరాల స్థలంలో మయూరీ పార్కును ఏర్పాటు చేశామన్నారు. ఇందులో పచ్చదనం, ప్రజలకు ఆహ్లాదకరం, వన్యప్రాణుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియచేసేలా ఈకో పార్కు ఏర్పాటు చేశామన్నారు. ఇప్పటికీ ఈ పార్కుపై మంచి స్పందన వస్తోందన్నారు. తద్వారా ప్రతి రోజు సగటున 1000 మంది ఆదివారాల్లో 4 వేల మంది దాకా వస్తున్నారన్నారు. ఈ పార్కు అభివృద్ధిలో మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్, కలెక్టర్ రొనాల్డ్‌రోస్‌తోపాటు అటవీశాఖ ఉన్నతాధికారుల కృషి ఉందన్నారు. తాజాగా పిల్లలమర్రి కూడా అటవీశాఖ పరిధిలోకి వచ్చేలా కలెక్టర్ ఉత్తర్వులు ఇచ్చారు. పిల్లలమర్రి అభివృద్ధికి చర్యలు తీసుకుంటామన్నారు. ఇక్కడ ఉన్న పక్షులు, జంతువుల పార్కు పట్ల కూడా మరింత శ్రద్ధ కనబరుస్తున్నామన్నారు.

వేపచెట్టును కొడితే చర్యలు

అనుమతి లేనిదే వేప చెట్టును ఇక మీదట కొట్టివేసేందుకు అనుమతి లేదని డీఎఫ్‌వో చెప్పారు. ఫాం-2 అనుమతితోనే ఈ చెట్టును కొట్టాలన్నారు. తద్వారా వారు ఎక్కడ రవాణా చేసుకోవాలన్నా, అనుమతి తప్పనిసరి అన్నారు. వన్యప్రాణులను, అడవిని కాపాడుకునేందుకు గాను గ్రామాల్లో కళాజాత బృందాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తామన్నారు. అటవీ ప్రాంతాలకు దగ్గరల్లో ఉన్న గ్రామాలు 102. ఇక్కడ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. అలాగే అడవుల్లో అగ్ని ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ఇందుకోసం ఫైట్ రేసింగ్ ఆపరేషన్‌ను కూడా చేస్తామన్నారు. కలప రవాణాపై చర్యలు తీసుకుంటామన్నారు. అడవి జంతువుల వల్ల ప్రజలకు గాయాలు, పశువులు చనిపోవడం జరిగితే విచారణ చేపట్టి వారికి నష్ట పరిహారం ఇస్తామని చెప్పారు. ఇప్పటికే రూ.లక్షా 9 వేల పరిహారం ఇచ్చినట్లు తెలిపారు. ఇంకా రూ.లక్షా 50 వేల పరిహారం దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు.

బాధ్యతను తెలుసుకోవాలి

ప్రజలు ప్రతి ఒక్కరూ వారి బాధ్యతను తెలుసుకోవాలన్నారు. అడవిని కాపాడుకోవడం, వన్యప్రాణులను సంరక్షించుకోవడం మనందరి బాధ్యతగా గుర్తించాలి. ఇప్పటికే మయూరీ పార్కును ప్రజలంతా ఆదరిస్తున్నారన్నారు. పార్కులో సాహసోపేతమైన చర్యలను కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్లాస్టిక్‌ను ఉపయోగించకుండా పర్యావరాణాన్ని కాపాడుకోవాలన్నారు. అందరి సహకారంతో జిల్లాను పచ్చదనంగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు.

అభివృద్ధే.. లక్ష్యం కావాలి



యూనిసెఫ్, ఎన్‌జీవోఎస్, అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ రొనాల్డ్‌రోస్

- తోటి వారి అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందించాలి
- కిశోర బాలికల పురోగతిని యాప్‌లో నమోదు చేయాలి
- సమస్యలు ఉన్న చోటే ఎదిగేలా శ్రమించాలి
- అధికారుల సమావేశంలో కలెక్టర్ రొనాల్డ్‌రోస్

మహబూబ్‌నగర్, నమస్తే తెలంగాణ : ఎదో జీవిస్తున్నాం.. ఉదయం టిఫిన్ చేశాం.. మధ్యాహ్నం.. భోజనం అయింది.. రాత్రికి డిన్నర్ అయ్యింది.. ఇక నాకు ఇంత కంటే ఇకేం కావాలి అనుకున్న జీవితంలో మరింత వెనక్కి వెళ్లే ప్రమాదం అంచున్న మనం ఉన్నట్లని జిల్లా కలెక్టర్ రొనాల్డ్‌రోస్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ కార్యాలయంలో యూనిసెఫ్-బర్డ్స్.. తదితర ఎన్‌జీవోఎస్‌ల ఆధ్వర్యంలో యువశక్తి ప్రాజెక్టులో భాగంగా సంబంధించిన అధికారులు కలెక్టర్‌తో సమావేశం అయ్యారు. జిల్లాలో 10 నుంచి 19 ఏళ్ల వయస్సుగల సంక్షేమం.. ఆరోగ్యం.. విద్యా, బాల్యవివాహాలు, సాంఘిక సామాన్య, బాధ్యతలు తదితర అంశాలపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భగా కిశోర బాలబాలికలకు సమస్యలు.. పురోగతికి అవసరమైన మొబైల్‌ను కలెక్టర్ అందజేశారు. కిశోర బాలబాలికల సమస్యలతోపాటు వారి పురోగతిని కూడ మొబైల్‌లో ఉన్న యాప్‌లో నమోదు చేయాలని సూచించారు. యువశక్తి బాలబాలికల సంఘాలు ఏర్పర్చి వారిని ఒక్కతాటిపైకి తీసుకువచ్చి భాగస్వామ్యం పద్ధతి ద్వారా వారి సమస్యలను తెలుసుకుని, ఆ సమస్యల నివారణకు అవసరమైన మార్గాలను అన్వేషించి. వారి శక్తి.. సామార్థ్యం, యోగ్యత, నైపుణ్యం గ్రహించి జ్ఞానం తదితర అంశాలపై మెలకువలు తెలుసుకునేందుకు ఈ యాప్ ఉపయోగపడుతుందని చెప్పారు. జిల్లాలో లింగ వివక్షత, స్త్రీలపై అధిపత్య ధోరణి ఎక్కువగా ఉందని, బాలల హక్కుల పరిరక్షణ విషయానికి వచ్చే సరికి వాటిని పట్టించుకోవడం లేదన్నారు. విద్యార్థిని విద్యార్థులే సంఘటితంగా ఏర్పడి గ్రామంలో ప్రతి శనివారం ఒక సమావేశం ఏర్పాటు చేసుకుని గ్రామంలో ఒక విధిని శుభ్రం చేయాలని సూచించారు. శుభ్రం చేసిన విధి ప్రజలకు ప్రతి వారంలో ఒక్క రోజు విధిగా తమ వీధిని పరిశుభ్రంగా ఉండేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. దీంతో మన పిల్లలు మన వీధిని శుభ్రం చేస్తున్నారు.. కాదా మనం కూడ వీధిని శుభ్రం చేసేందుకుగాను అవసరమైన చర్యలు తీసుకుందామనే ఆలోచన వారికి వస్తుందన్నారు. ఇలా ప్రతి వారం చేసుకుంటూ వచ్చే వారం నిర్వహించే వీధిలో ఏ పనులు నిర్వహించేది అనే విషయాలను గోడపత్రికల ద్వారా తెలియజేయాలని అన్నారు. యువతీ యువకులు భాగస్వామ్యం అయితేనే ఊరు స్వచ్ఛత వైపు పయనిస్తుందని, ప్రతి ఇంటికీ మరుగుదొడ్డిని నిర్మించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డీఈవో సోమిరెడ్డి, డీపీవో వెంకటేశ్వర్లు, డీఎస్‌డీవో సత్యవాణి, మహిళా శిశు సంక్షేమాధికారి శంకరాచారి, యూనిసెఫ్ కోఆర్డినేటర్ బాలచందర్, ఎన్‌జీఓఎస్ ప్రతినిధులు చంద్రశేఖర్, గోవర్ధిని, వినయ్‌కుమార్, లక్ష్మణ్, అశోక్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



కిశోర బాలలకు మొబైల్ అందజేస్తున్న కలెక్టర్

రేవంత్‌రెడ్డి.. అభివృద్ధి నిరోధకుడు

- నేడు కొడంగల్‌కు డిప్యూటీ సీఎం అలీ రాక
- టీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి ఇంతియాజ్ ఇసాక్



సమావేశంలో మాట్లాడుతున్న ఇంతియాజ్ ఇసాక్

కోస్గి : ఎమ్మెల్యే రేవంత్‌రెడ్డి కొడంగల్ నియోజకవర్గ ప్రజల పాలిట అభివృద్ధి నిరోధకుడుగా మారాడని టీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి ఇంతియాజ్ ఇసాక్ ఆరోపించారు. పట్టణంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంత్రులపై అర్థం పర్థం లేని ఆరోపణలు చేస్తున్న రేవంత్‌కు మతి తప్పిందాన్నారు. బాధ్యత ఎమ్మెల్యే పదవిలో ఉన్న ఆయన నిత్యం నియోజకవర్గ ప్రజల మధ్యలో ఉంటూ వారి సమస్యలను తెలుసుకోవాల్సింది పోయి టీవీలు, పేపర్లలో కనిపించేలా ఏవో నాలుగు అసత్య మాటలు మాట్లాడటం సరికాదన్నారు. నీచ సంస్కృతికి ఎమ్మెల్యే తెర లేపారని ఘాటుగా విమర్శించారు. దమ్ము, ధైర్యం ఉంటే స్పీకర్‌కు తన రాజీనామాను ఆమోదింపజేసుకొని ఎన్నికల్లో పోటీ చేయాలని సూచించారు. ఒకవేళ ఎన్నికలు వస్తే ఆయనకు డిపాజిట్ గల్లంతు కావడం ఖాయమని అన్నారు. ఇప్పటికైనా నోటిని అదుపులో ఉంచుకొని మాట్లాడడం నేర్చుకోవాలని హితవు పలికారు. లేకుంటే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని ఆయన హెచ్చరించారు.

చెక్కుల పంపిణీ

డిప్యూటీ సీఎం మైమూద్ అలీ బుధవారం కొడంగల్ పట్టణానికి వస్తున్నట్లు ఇంతియాజ్ ఇసాక్ తెలిపారు. నియోజకవర్గంలో 104 మంది ఇమామ్, మౌజమ్‌లకు రూ. 11,11,500 చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరుకానున్నట్లు చెప్పారు. నియోజకవర్గంలోని మైనార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని ఆయన కోరారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ దోమ రాజేశ్వర్, జడ్పీటీసీ రాస్నం అనితాబాల్‌రాజ్, నాయకులు ఓంప్రకాష్, సలీం, ఎంపీటీసీ రాజేష్, నజీర్, జగదీశ్వర్‌రెడ్డి, శ్రీనివాస్, ముస్తాఫా, ఖలీల్, మౌలానా, కోఆప్షన్ సభ్యుడు జాకీర్, ఉపసర్పంచ్ సిరాజ్, యూసుఫ్, ఫకీరప్ప, కార్యకర్తలు పాల్గొన్నారు.

పేటలో జోరుగా కంది కొనుగోళ్లు



టోకెన్ల కోసం బారులుదీరిన రైతులు

నారాయణపేట టౌన్ : నారాయణపేట వ్యవసాయ మార్కెట్ యార్డులో హాకా సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేంద్రం వద్ద కంది కొనుగోళ్లు జోరందుకున్నాయి. మంగళవారం ధాన్యం కొనుగోళ్లు జోరుగా కొనసాగాయి. ఆయా ప్రాంతాల నుంచి రైతులు కంది ధాన్యాన్ని హాకా సంస్థకు విక్రయానికి తీసుకరావడంతో యార్డు ఆవరణ రైతులతో సందడిగా కనిపించింది. క్వింటాలు కంది మద్దతు ధర రూ.5450తో ధాన్యాన్ని కొనుగోలు చేశారు. ఈ ఒక్కరోజే మార్కెట్ యార్డుకు 963 క్వింటాళ్ల కంది విక్రయానికి వచ్చింది. కనిష్ఠ ధర రూ.3301, గరిష్ఠ ధర రూ.4832 వచ్చిందని యార్డు నిర్వాహకులు తెలిపారు. అదేవిధంగా హాకా సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం 500 క్వింటాళ్లకు పైగా కంది కొనుగోళ్లు చేసినట్లు హాకా సంస్థ మేనేజర్ శ్రీనివాసమూర్తి చెప్పారు. కాగా హాకా సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రం ద్వారా టోకెన్లు లేకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఏఐకేఎంఎస్ నాయకులు చెన్నారెడ్డి, ప్రశాంత్, కాశీనాథ్, నర్సింహులు డిమాండ్ చేశారు.

ముగిసిన నామినేషన్ల గడువు

మక్తల్ టౌన్ : మక్తల్ మండలంలోని లింగంపల్లి ఎంపీటీసీ స్థానానికి ఉపఎన్నిక నేపథ్యంలో మంగళవారంతో నామినేషన్ల దాఖలు గడువు ముగిసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి శంకరాచారి తెలిపారు. లింగంపల్లి ఎంపీటీసీ స్థానానికి మొత్తం 3 నామినేషన్లు దాఖలయ్యాయి. మృతి చెందిన ఎంపీటీసీ లింగప్ప భార్య లింగమ్మతో పాటు రాములు, లక్ష్మణ్‌లు నామినేషన్లు దాఖలు చేసినట్లు తెలిపారు.బుధవారం పరిశీలన, 6న మధ్యాహ్నం 3 గంటల వరకు ఉపసంహరణ, అదేరోజు అభ్యర్థులకు గుర్తులు కేటాయిస్తామన్నారు. 11న పోలింగ్ ఉంటుందని, 13న ఫలితాలు వెల్లడిస్తామని తెలిపారు.

కన్మనూర్ ఎంపీటీసీ స్థానానికి ఐదు నామినేషన్లు

నర్వ : మండలంలోని కన్మనూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని ఎంపీటీసీ స్థానానికి మంగళవారం నాటికి ఐదు నామినేషన్లు దాఖలైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి తిరుపతిరావు, ఎంపీడీవో రాఘవులు తెలిపారు. గాజులయ్యాతండాకు చెందిన చిలకమ్మ, కన్మనూర్‌కు చెందిన ఉమాదేవి, గోవిందమ్మ, బుజ్జమ్మ, బుజ్జిలు తమతమ నామినేషన్లను దాఖలు చేశారు. బుధవారం పరిశీలన,4న ఫిర్యాదుల స్వీకరణ, 6న ఉపసంహరణ,అభ్యర్థుల ప్రకటన, 11న ఉదయం 7 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్, 12న రిపోలింగ్, 13న ఓట్ల లెక్కింపు, అభ్యర్థి ప్రకటన ఉంటుందని ఆయన తెలిపారు.

పాఠశాలల అభివృద్ధిపై సమీక్ష

నర్వ : స్థానిక ఎమ్మార్సీలో మంగళవారం ఎంఈవో బాల్‌రాజ్ అధ్యక్షతన పాఠశాలల అభివృద్ధిపై జీహెచ్‌ఎంలు, హెచ్‌ఎంలకు ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో బాల్‌రాజ్ మాట్లాడుతూ పాఠశాలల అభివృద్ధికి ఏర్పాటు చేసిన నిర్వాహణ కమిటీల బాధ్యతపై ఆయన క్లుప్తంగా వివరించారు. అనంతరం మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు ప్రభుత్వం తరఫున వచ్చిన జియో సీమ్ కార్డులు, వైఫై సేవలకు సంబంధించిన సీమ్ కార్డులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎంలు విజయ్‌భాస్కర్‌రెడ్డి, అడమ్స్, శ్రీనివాస్ రెడ్డి, బాబురెడ్డి, హెచ్‌ఎంలు, సీఆర్‌పీలు రోజా, నర్సింహులు పాల్గొన్నారు.

పదవీ విరమణ తప్పనిసరి

మక్తల్ టౌన్ : ఉద్యోగులకు పదవీ విరమణ తప్పనిసరి మార్కెట్ కమిటీ చైర్మన్ పి. నర్సింహగౌడ్ అన్నారు. మంగళవారం మక్తల్ పట్టణంలోని పంచాయితీరాజ్ కార్యాలయ ఆవరణలో డిప్యూటీ ఈఈ రామ్మూర్తి, చీఫ్ ఇన్ స్పెక్టర్ సుదర్శన్‌గౌడ్‌ల పదవీ విరమణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. దాదాపు ముప్పైఏళ్లకుపైగా వారు పంచాయతీ డిపార్ట్‌మెంట్‌లో ఎనలేని సేవలు అందించారన్నారు. ఎంపీపీ సునీతా గోపాల్ రెడ్డితో పాటు పలువురు పంచాయితీరాజ్ ఉద్యోగులు పదవీ విరమణ పొందిన అధికారులను సన్మానించారు.

కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

నర్వ : టీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు చిత్రపటానికి మంగళవారం మండల కేంద్రంలో పాలభిషేకం చేశారు. ఈ సందర్భంగా టీఆర్‌ఎస్ నాయకులు చుక్క చిన్న ఆసిరెడ్డి, బంగ్లా లక్ష్మీకాంత్‌రెడ్డిలు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నేతృత్వంలో అనేక సంక్షేమ పథకాలు అమలు జరుగుతున్నట్లు తెలిపారు. రైతుల కోసం నూతన సంవత్సరం కానుకగా 24 గంటల పాటు నిరంతరం ఉచిత విద్యుత్ సరఫరా ఎంతో మేలు జరుగుతుందన్నారు. అనంతరం నర్వ పశువుల సంత బజారులో కేక్‌కట్ చేసి పార్టీ నాయకులు, రైతులు, కార్యకర్తలు సంబురాలు చేసుకున్నారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్ నాయకులు కిరణ్‌ప్రకాష్‌రెడ్డి, జనార్దన్‌రెడ్డి, రామన్‌గౌడ్, విజయ్‌కుమార్, శేఖర్ యాదవ్, రవికుమార్‌రెడ్డి, జనార్దన్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఆనందోత్సవాల మధ్య..

న్యూ ఇయర్ వేడుకలు

మక్తల్, నమస్తేతెలంగాణ/ ఊట్కూర్/ నర్వ : నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు నూతన సంవత్సర వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేకుకట్ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఊ ట్కూర్ మండలంలోని కొత్తపల్లి, పాతపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు కొత్త ఏడాది 2018 వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. హెచ్‌ఎంలు శంకర్, రామకృష్ణ, జెల్ విక్టర్‌లు మాట్లాడుతూ నూతన సంవత్సరంలో నూతన ఉత్తేజంతో ముందుకు సాగి చదువుల్లో రాణించాలని విద్యార్థులకు సూచించారు. నర్వ మండలం పెద్దకడ్మూర్ ప్రాథమిక పాఠశాలలో చిన్నారులు 2018 ఆకారంలో ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, బాలప్ప, ప్రాణేషాచారి, ఖాసీం అలీ, శాంతలక్ష్మి, వలంటీర్లు రామలక్ష్మి, ఊట్కూర్‌లో ఉపాధ్యాయులు దయానంద్, పద్మ, స్వరూప, భాస్కర్, అంగన్‌వాడీ టీచర్లు ఇందిర, సుజాత పాల్గొన్నారు.


నర్వ మండలం పెద్దకడ్మూర్‌లో 2018 ఆకారంలో చిన్నారులు


మక్తల్ కేంద్ర ప్రాథమిక పాఠశాలలో


ఊట్కూర్ మండలం పాతపల్లి పాఠశాలలో ..

వైభవంగా ఆలయంలో పూజలు

మక్తల్ టౌన్ : పట్టణంలోని స్థానిక నల్లజానమ్మ ఆలయ ఆవరణలో మట మారయ్య స్వామి150వ జయంతి వేడుకలను ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా స్థానిక అంబేద్కర్ చౌక్ నుంచి నల్లజానమ్మ ఆలయం వరకు భక్తుల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలతో పాటు స్వామివారికి వందన పూజ చేశారు. రాయిచూరు జిల్లా నీలిగిరి సాలిమఠం పీఠాధిపతి సూగురయ్య మహాస్వామి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సేవాగుణాన్ని కలిగి ఉండాలన్నారు. ఈసందర్భంగా అన్నదానం చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ వాకిటి శ్రీహరి, మార్కెట్ కమిటీ చైర్మన్ పి.నర్సింహగౌడ్, ఇన్‌చార్జి ఎంపీపీ సునీతా గోపాల్ రెడ్డి, టీఆర్‌ఎస్ నాయకులు గవినోళ్ల గోపాల్‌రెడ్డి, ట్రస్ట్ నిర్వాహకులు రవికుమార్ యాదవ్, కాంత్‌కుమార్, రామన్‌గౌడ్, మిషన్ కార్తీక్, హన్మంతు, ప్రదీప్, వీహెచ్‌పీ సభ్యులు భీంరెడ్డిలు పాల్గొన్నారు.


పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

చలో నాగార్జునసాగర్‌ను జయప్రదం చేయండి


పోస్టర్లను ఆవిష్కరిస్తున్న దృశ్యం

మక్తల్‌టౌన్ : ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఈ నెల 6,7 తేదీల్లో చేపట్టిన చలో నాగార్జునసాగర్ రాజకీయ శిక్షణా తరగతులను విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జుట్ల శ్రీనివాసులు మాదిగ కోరారు. మంగళవారం పట్టణంలోని ఆర్‌అండ్‌బీ అతిథిగృహంలో కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగార్జునసాగర్ వేదికగా ఈ నెల 6,7 తేదీల్లో ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాలకు రాజకీయ శిక్షణా తరగతులు ఏర్పాటు చేశామన్నారు. దీనికి ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ, గద్దర్, ఐపీఎస్ ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొంటున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి పెద్దవత్తున దళిత సోదరులు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో వెంకటేశ్, హన్మంతు, కృష్ణ పాల్గొన్నారు .

ఆన్‌లైన్ విధానంలో .. ఇసుక రవాణా

మక్తల్, నమస్తే తెలంగాణ : నూతన ఆన్‌లైన్ విధానంలో ఇసుక సరఫరాను కొనసాగించడం జరుగుతుందని తహసీల్దార్ ఓంప్రకాష్ పేర్కొన్నారు. మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలనే లక్ష్యంతో ప్రభుత్వం నుంచి ఇసుక రవాణా చేయించే విధానం జిల్లా కలెక్టర్, పాలమూరు శాండ్ పేరు మీద ఇసుకను వినియోగదారులకు అందించనున్నట్లు సూచించారు. ఇందులో భాగంగానే గత రెండు నెలల కిందట మక్తల్ మండలం, సంగంబండ వాగు నుంచి వినియోగదారులకు ఇసుక సరఫరా చేసినట్లు వివరించారు. వర్షాకాలం సందర్భంగా వాగులో నీరు పారుతుండడం వల్ల ఇసుక సరఫరాను రెండు నెలలుగా నిలిపివేసినట్లు తెలిపారు. ప్రస్తుతం నూతన డీడీలతో ఇసుక రవాణాకు అవకాశం కల్పించిందన్నారు. గతంలో ఇసుక కోసం డీడీలు తీసిన వినియోగదారులు వాటిని తహసీల్దార్ కార్యాలయంలో డీడీల తిరస్కరణ కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఆన్‌లైన్‌లో కిలో మీటర్ల చొప్పున ధర నిర్ణయించడం జరుగుతుందని, వినియోగదారులు తమకు దగ్గరలోని మీసేవా, ఆన్‌లైన్ కేంద్రాల్లో ఇసుక కోసం రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. ఆన్‌లైన్‌లో నమోదు చేసిన 24 గంటల్లోపు ఇసుక రవాణ అందుతుందన్నారు. అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

ప్రతి ఇంటికీ మరుగుదొడ్డి తప్పనిసరిగా నిర్మించుకోవాలి



మక్తల్‌లో గ్రామసభ

మక్తల్ టౌన్ : మక్తల్ గ్రామ పంచాయతీ ఆవరణలో సర్పంచ్ భాగ్యచంద్రకాంత్‌గౌడ్ అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన గ్రామసభలో పలు అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించినట్లు ఈవో శంకర్ తెలిపారు. అక్టోబర్ నుంచి డిసెంబర్ వరకు పంచాయతీ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులకు గాను ఆదాయ వ్యయాలను తెలియజేసినట్లు పేర్కొన్నారు. సీసీ రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ పనులు, బోరు డ్రిల్లింగ్ పనులపై వివరించారు. అనంతరం ఏపీవో చిట్టెం మాధవరెడ్డి మాట్లాడుతూ పంచాయతీ పరిధిలో ప్రతి ఇంటికీ మరుగుదొడ్డి తప్పనిసరి అన్నారు. ఇప్పటికే అన్ని వార్డుల్లో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని, త్వరలో బహిరంగ మలవిసర్జన లేని పట్టణంగా మక్తల్‌ను తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఓంప్రకాశ్, వార్డు మెంబర్లు బుజ్జప్ప, హన్మంతు, ఆనంపల్లి కొండయ్య, వాకిటి నర్సింహ, నాగలక్ష్మి, శంకరమ్మలు పాల్గొన్నారు.

భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలి

మక్తల్ టౌన్ : మక్తల్ పట్టణానికి చెందిన జైభవానీమాత భవన నిర్మాణ కార్మిక సంఘానికి శాశ్వత భవనం నిర్మించుకునేందుకు స్థలం కేటాయించాలని కోరుతూ కమిటీ సభ్యులు తహసీల్దార్ ఓంప్రకాశ్‌కు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు అనీల్‌కుమార్ మేస్త్రీ మాట్లాడుతూ సంఘం తరఫున శాశ్వత భవనం నిర్మాణంకోసం ప్రభుత్వ భూమి 600 గజాలు కేటాయించాలని కోరారు. ఇందుకు తహసీల్దార్ సానుకూలంగా స్పందించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో వెంకటేశ్, సాయిలు, గోవర్దన్, రాజు, కృష్ణలు పాల్గొన్నారు.



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

విద్యార్థులకు ప్లేట్ల పంపిణీ

జడ్చర్ల రూరల్ : నూతన సంవత్సరం సందర్భంగా ఐఎస్ఎస్ ఆధ్వర్యంలో నలంద విద్యాలయంలో మంగళవారం 40మంది విద్యార్థులకు ప్లేట్లు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు ఎండీ సాధిక్ మాట్లాడుతూ పేద విద్యార్థులకు తమ వంతుగా సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్లేట్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ సేవాభావం కలిగి ఉండాలని సూచించారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు శ్రీనివాసులు, ఏ విష్ణు, మధు, శిరీష్, గణేష్, స్వామి, కల్యాణ్, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ చేస్తున్న సంస్థ సభ్యులు

స్టేట్ లెవల్ గ్రాండ్ చాంపియన్‌కు అభినందనలు

జడ్చర్ల రూరల్ : ఇటీవల రాష్ట్ర స్థాయి కరాటే పోటీలలో పాల్గొని రాష్ట్ర స్థాయి గ్రాండ్ చాంపియన్ సాధించిన బ్రిలియంట్ గ్రామర్ పాఠశాల విద్యార్థి సంధూర్ వికాస్‌ను మంగళవారం పాఠశాల యాజమాన్యం అభినందించారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రధానోపాధ్యాయుడు హనుమంత్ రావు మాట్లాడుతూ విద్యార్థులకు కరాటేలో శిక్షణ ఇవ్వడంతో మానసిక, శారీరక దృఢత్వాన్ని పెంచినట్లవుతుందన్నారు. ముఖ్యంగా నేటి సమాజంలో ఆడపిల్లలకు మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణ ఇవ్వడమంటే భవిష్యత్‌లో వారు చాల ఆత్మవిశ్వాసంతో ఉంటారని అన్నారు. కరాటే పోటీలలో పాల్గొని ప్రతిభను కనబరిచిన విద్యార్థితో పాటు కరాటేలో శిక్షణ ఇస్తున్న మాస్టర్ అశ్వక్‌ను వారు అభినందించారు.



సింధూర్‌ను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

రికార్డులను పద్ధతిగా నిర్వహించాలి

జడ్చర్ల రూరల్ : మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో ఖర్చులకు సంబందించిన రికార్డులను పద్ధతిగా నిర్వహించాలని మండల ఇన్‌చార్జి ఎంఈవో మంజులదేవి సూచించారు. మంగళవారం మండల విద్యాధికారి భవనంలో నిర్వహించిన మండల ప్రధానోపాధ్యాయుల సమావేశంలో ఆమె మాట్లాడారు. విద్యార్థులకు బోధిస్తున్న ప్రణాళికలను అడిగి తెలుసుకున్నారు. అలాగే విద్యార్థుల సంఖ్యను వారి ఆధార్ కార్డులను తప్పని సరిగా పంపించాలని తెలిపారు. ప్రతి నెల పాఠశాలలో సమావేశం నిర్వహించి పాఠశాల అభివృద్ధి కొరకు తొడ్పడాలని సూచించారు. 4వ తేది బాదేపల్లి బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల ఎస్ఎంసీ సమావేశం నిర్వహించేందుకు తీర్మానించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రవీంద్రచారి, యుగేందర్, నాగరాజు, సునిత, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఆందోళన

నవాబ్‌పేట: మండలంలోని విలీన గ్రామాలైన మరికల్, మల్కాపూర్, కల్మన్‌కాల్వ, కొత్తపల్లి గ్రామాలను పూర్వ మండలం కుల్కచర్లలో కలపాలని కోరుతూ నాయకులు, ప్రజాప్రతినిధులు, నాయకులు చేపట్టిన ఆందోళన మంగళవారం 16వ రోజుకు చేరుకుంది. మరికల్ చౌరస్తాలో రిలే నిరాహార దీక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. నవాబ్‌పేట వద్దు, కుల్కచర్ల ముద్దు అంటూ నినాదాలు చేశారు. వారు మాట్లాడుతూ విలీన గ్రామాలను వెంటనే కుల్కచర్ల మండలంలో కలపాలన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా డీసీఎంఎస్ ఉపాధ్యక్షుడు వీరసింహారెడ్డి, నాయకులు సుదర్శన్‌రెడ్డి, రాంమోహన్‌శర్మ, దామోదర్‌రెడ్డి, క్రిష్ణాచారి,రాజు, సత్యయ్య, నర్సింహులు, సంతు, వెంకటయ్య పాల్గొన్నారు.

జాతీయ రహదారిపై బారికేడ్లను..

తొలగించండి

- మరుగుదొడ్ల నిధులపై నిలదీత
- రసాభాసగా గ్రామ సభ



కావేరమ్మపేట గ్రామ సభలో మాట్లాడుతున్న సర్పంచ్ బుక్కవెంకటేశం



గ్రామ సభలో బైఠాయించిన యువకులు

జడ్చర్ల రూరల్ :మండలంలోని కావేరమ్మపేట పంచాయతీ పరిధిలోని జాతీయ రహదారి పై ఇటీవల నిర్మించిన బారికేడ్లను తొలగించాలని కోరుతూ గ్రామ ప్రజలు, వార్డు సభ్యులు తీర్మానం చేశారు. మంగళవారం నిర్వహించిన కావేరమ్మపేట గ్రామ పంచాయతీ గ్రామ సభలో పలు సమస్యల పై అధికారులను, సర్పంచ్‌ను ప్రజలు నిలదీశారు. గత రెండేళ్లుగా నిర్మించుకున్న వ్యక్తిగత మరుగుదొడ్లకు ఇప్పటి వరకు ప్రభుత్వం నుంచి ఎలాంటి బిల్లులు అందలేదని అన్నారు. అలాగే గతంలో మరుగుదొడ్ల నిర్మాణం కొరకు ప్రజలతో జాతీయ ఉపాధి హామి సిబ్బంది రూ.900 వసూలు చేశారని కాని ఇప్పటి వరకు ప్రభుత్వం నుంచి రావాల్సిన డబ్బులు రాకపోగా తమ చేతినుంచి డబ్బులు పొయాయని వాపోయారు. అందుకు స్పందించి గ్రామ కార్యదర్శి మాట్లాడుతూ గతంలో పంచాయతీని మున్సిపాలిటిలో కలపడంతో రికార్డులు వారికి అప్పజెప్పడం జరిగిందని అనంతరం తిరిగి గ్రామ పంచాయతీగా కొనసాగించాలని ఉత్తర్వులు రావడంతో కొంత గందరగోల పరిస్థితులు నెలకొన్నాయని అన్నారు. కాని ప్రస్తుతం ప్ర భుత్వం నుంచి స్వచ్ఛ భారత్ ద్వారా గ్రామ పంచాయతీ నుంచే వ్యక్తిగత మరుదొడ్ల ని ర్మాణం చేపట్టడం జరుగుతందన్నారు. ఇం దుకుగాను జిల్లా కలెక్టర్ ప్రత్యేక నిధుల నుంచి బడ్జేట్ కేటాయించి ఖాతాలో డబ్బు లు జమ అయిన వెంటనే పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. పట్టణంలో మిషన్ భగీరథ పనులు చేపడుతున్న కాంట్రాక్టర్లు రోడ్డును నిర్లక్ష్యంగా వదిలేయడంతో గుంతల మయంగా మారి నడవటానికి రాకుండ పోతుందని ప్రజలు వివరించారు. అనంతరం పట్టణంలో పలు కాలనీలలో విద్యుత్ దీపాల సమస్యలు ఉన్నాయంటూ, అంగన్‌వాడీ కేంద్రాల నుంచి చిన్నారులకు పౌష్ఠికాహారం సరిగ్గా అందడం లేదన్నారు. సమావేశం అనంతరం గ్రామ కార్యదర్శి సురేందర్ గత మూడు నెలలుగా పంచాయతీకి వచ్చిన రాబడి, వారు ఖర్చు చేసిన నిధుల వివరాలను ప్రజలకు వివరించారు. గ్రామ సభ ప్రారంభం నుంచి గ్రామంలోని యువకులు జాతీయ రహదారి సమస్యను పరిష్కరించాలని బైఠాయించారు. కార్యక్రమంలో గ్రా మ సర్పంచ్ బుక్క వెంకటేశం, వార్డు సభ్యులు జగదీశ్వరచారి, ప్రీతం, చంద్రమౌళి పాల్గొన్నారు.

రాజాపూర్‌లో..

గ్రామంలోని ప్రతి ఇంటికి మురుగుదొడ్డిని నిర్మించుకోవాలని గ్రామ సర్పంచ్ రామకృష్ణగౌడ్ అన్నారు. మంగళవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గ్రామసభ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గ్రామ పరిశుభ్రతకు అందురూ సహకరించి మరుగుదొడ్డిని నిర్మించుకుని వాడుకోవాలని గ్రామ ప్రజలకు సూచించారు. గ్రామంలో తాగునీటి సమస్యను పరిష్కరించుకునేందుకు జడ్పీటీసీ పట్ల ప్రభాకర్‌రెడ్డి నిధులతో బోరు డ్రిల్లింగ్ చేయించామని, త్వరలోనే బోరుమోటర్ బిగించి నీటి కష్టాలు తీరుస్తామని అన్నారు. గ్రామంలో పరిశుభ్రత కొరకు మురుగుకాల్వలను శుభ్రం చేస్తామని అన్నారు. కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యుడు తాహేర్‌పా షా, గ్రామ కార్యదర్శి లక్ష్మీనారాయణ, ఉపసర్పంచ్ నవనీతరాజు, ఏఎన్ఎంలు, ఫీల్డ్ అసిస్టెంట్ జైపాల్‌రెడ్డి, సలాంపాషా, నర్సింహులు, యాదగిరి, కృష్ణ, పాల్గొన్నారు.

నిరుపేదల ప్రత్యక్ష దైవం కేసీఆర్



రైతులకు భూ పట్టాలు పంపిణీ చేస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

నవాబ్‌పేట: తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ నిరుపేదలకు ప్రత్యక్ష దైవమని మండల రైతు సమన్వయ సమితి కన్వీనర్ అన్నవరం ఉమాపతిరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని లింగంపల్లి, గురుకుంట గ్రామాల్లో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన రెండో విడత గ్రామ సభలకు ఆయన హాజరై మాట్లాడారు. రైతులు గతంలో చిన్నపాటి భూ సమస్యలకు నెలల తరబడి రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరిగే వారని అన్నారు. ఇప్పుడు అధికారులే మీ ఇండ్ల వద్దకు వచ్చి సమస్యలను పరిష్కరించడం జరుగుతుందన్నారు. రైతుల కరెంటు కష్టాలు తొలగించిన మహానుబావుడు కేసీఆర్ అని కొనియాడారు. వ్యవసాయానికి 24గంటల నిరంతర విద్యుత్ ఇచ్చి ప్రత్యక్ష దైవంగా మారాడని అన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో రెండో విడత రెవెన్యూ గ్రామ సభలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. రైతులంతా ముఖ్యమంత్రి కేసీఆర్‌కు రుణపడి ఉండాలని కోరారు. అనంతరం రైతులకు భూపట్టాను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శీనయ్య, తహసీల్దార్ శ్రీనివాస్, ఆర్ఐలు జ్యోత్స్న, సర్పంచ్ ఆంజనేయులు, ఉపసర్పంచ్ నర్సింహులు, వీఆర్వోలు శ్రీకాంత్, వెంకట్‌రాములుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వాహన వేలం

జడ్చర్ల రూరల్ : పట్టణంలోని ఎక్సైజ్ శాఖ కార్యాలయంలో గతంలో నల్లబెల్లం తరలిస్తూ పట్టుబడిన టాటాఎస్ వాహనాన్ని గురువారం వేలం వేయనున్నట్లు ఎక్సైజ్ సీఐ ఖలీద్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వాహనం కొనుగోలు పై ఆసక్తిగల వ్యాపారులు, ప్రజలు జడ్చర్లలోని ఎక్సైజ్ కార్యాలయంలో 4న ఉదయం 10.30గంటలకు హాజరు కావాలని కోరారు.

నేడు మంత్రి పర్యటన

రాజాపూర్: రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి డాక్టర్ సీ లక్ష్మారెడ్డి బుధవారం ఉదయం కుచ్చర్‌కల్ గ్రామంలో పర్యటిస్తారని టీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు రమేష్, బచ్చిరెడ్డిలు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామంలో ఎస్సీ, బీసీ కమ్యూనిటి హాల్‌కు భూమిపూజ, మండల కస్తూర్బా పాఠశాలను ప్రారంభిస్తారని, అలాగే వివిధ పార్టీలో నుంచి టీఆర్ఎస్ చేరే కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. మిడ్జిల్ మండలంలోని వెలుగొమ్ముల గ్రామంలో చెన్నకేశవ్ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం రథోత్సవం, గుడిచుట్టు బండ్లు కార్యక్రమానికి కూడా వస్తున్నట్లు వైస్ ఎంపీపీ సుదర్శన్ తెలిపారు. ఈ కార్యక్రమనికి అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని తెలిపారు.

అనిరుద్ యువసేనలో చేరిక

రాజాపూర్: మండలంలోని తిర్మలాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని నర్సంపల్లి తండాకు చెందిన 25 మంది యువకులు మంగళవారం రంగారెడ్డిగూడ గ్రామంలో అనిరుధ్‌రెడ్డి గృహంలో కలిసి యువసేన చేరారు. అనిరుధ్‌రెడ్డి వారిని ఆహ్వానించి తండా సమస్యలను తీర్చేందుకు సహకరిస్తానని హమి ఇచ్చారు. అలాగే యువసేన ద్వారా మండలంలోని అన్ని గ్రామలలో స్వచ్ఛందంగా సేవ కార్యక్రమాలని చేస్తామని చేరిన సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సింహులునాయక్, నార్యానాయక్, బాసునాయక్, భాస్కర్‌నాయక్, సంతోష్‌నాయక్, తిరుపతినాయక్, రెడ్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు ఆదర్శం సావిత్రీబాయి పూలే

జడ్చర్ల రూరల్ : భారత దేశ మహిళలోకానికి సావిత్రిబాయిపూలే ఆదర్శమని బీసీ సేన ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు గోరంట్ల కృష్ణయాదవ్ అన్నారు. మంగళవారం మండంలోని బూర్గుపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో సావిత్రిబాయ్‌పూలే జయంతి వేడుకల వారోత్సవాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగ ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలోనే మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయిపూలే అన్నారు. ఆమె జీవిత చరిత్ర అందరికి ఆదర్శమని అన్నారు. విద్యార్థునులంతా ఆమె బాటలో నడవాలని కోరారు. అనంతరం పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ కొండయ్య ఆధ్వర్యంలో



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం

ప్రధానోపద్యాయుడు నీల మోహన్, ఉపాధ్యాయులు సుగుణ, కృష్ణయ్యలను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వార్డు సభ్యు లు రాములు, జహంగీర్, వెంకటయ్య, గ్రామస్తులు యాదయ్య, శరత్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.


రేకులంపల్లి రోడ్డుకు.. మహర్దశ


బీటీగా మారనున్న రోడ్డు

- బీటీ రోడ్డుకు రూ. 90 లక్షలు మంజూరు
- హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు

దేవరకద్ర, నమస్తే తెలంగాణ: మండలంలోని రేకులంపల్లి రహదారి బీటీ రోడ్డుగా మార్చేందుకు ప్రభుత్వం రూ.90 లక్షలు నిధులు మంజూరు చేయడంతో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నో ఏళ్ల నుంచి గ్రామానికి చెందిన రోడ్డు బీటీగా మార్చాలని గత పాలకులకు గ్రామస్తులు విన్నవించిన పరిష్కరించే నాయకుడు కరువయ్యాడు. ఈ గ్రామం మండలానికి మారుమూలన ఉండటంతో గ్రామాభివృద్ధికి కృషి చేసేందుకు ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి గ్రామాన్ని దత్తత తీసుకున్నారు. గ్రామానికి వచ్చే రోడ్డు బాగులేక పోవడంతో ఏడాది పాటు గ్రామానికి ఆర్టీసీ అధికారులు బస్సుల రాకపోకలను నిలిపివేశారు. అనంతరం గ్రామానికి తాత్కాలిక మరమ్మతులు చేయడంతో బస్సును పునరుద్ధరించారు. 60 ఏళ్ల పాటు పాలకులు ఏ మాత్రం పట్టించుకోక పోవడంతో గ్రామస్తులు ఇబ్బందులకు గురైయ్యారు. గ్రామానికి రెండు కిలోమీటర్ల మేరకు ఉన్న రోడ్డును బీటీ రోడ్డుగా మార్చేందుకు ఎమ్మెల్యే స్వయంగా రహదారిని పరిశీలించి రహదారి నిర్మాణం కోసం రూ.9లక్షలు మంజూరు చేశారు. బీటీ రోడ్డుకు నిధులు మంజూరు చేయడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యే గ్రామాన్ని దత్తత తీసుకోవడంతో గ్రామాభివృద్ధి కోసం ప్రభుత్వం సీఆర్‌ఎఫ్ నిధుల నుంచి గ్రామంలో సీసీ రోడ్లకు రూ 20 లక్షలు, గ్రామంలో ఉన్న రెండు చెరువులు, ఒక కుంటకు మిషన్‌కాకతీయ పథకంలో పూడిక తీసేందుకు దాదాపు రూ.86లక్షలు, మిషన్ భగీరథలో పైప్‌లైన్‌కు రూ.71 లక్షలు, ఉపాధి హామీ ద్వారా సీసీ రోడ్లకు రూ.8 లక్షలు, జడ్పీనిధుల నుంచి రూ.1లక్ష50వేలు, సీఆర్‌ఎఫ్ నిధుల నుంచి బోరు, పైప్‌లైన్‌కు రూ.5లక్షల50వేలు మంజూరయ్యాయి. గత మూడేళ్ల నుంచి ఒక రేకులంపల్లి గ్రామానికి ఎమ్మెల్యే కృషితో రూ. 2 కోట్ల 56లక్షల అభివృద్ధి పనులు చేయడం జరిగిందన్నారు. గ్రామానికి బీటీ రోడ్డు లేకపోవడంతో ప్రజలు వర్షాకాలంలో తీవ్ర ఇబ్బదులకు గురయ్యేవారు. ప్రజల సమస్యలు పూర్తిగా తొలగిపోవడంతో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.


గత పాలకులు పట్టించుకోలేదు



గ్రామంలోని రోడ్డును బీటీగా మార్చాలని పలుమార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదు. దీంతో రోడ్డుపై నడవడానికి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యేవారు. గ్రామ రోడ్డు బీటీగా మారుతుండం ఆనందంగా ఉంది.

- శ్రీనివాసులు, గ్రామస్తుడు

గ్రామాభివృద్ధికి ఎమ్మెల్యే ప్రత్యేక కృషి



గ్రామాన్ని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి దత్తత తీసుకుని గ్రామాభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపి దాదాపు రూ. 2కోట్ల56లక్షలు నిధులు మంజూరు చేశారు. గ్రామం అభివృద్ధి దిశగా ముందుకెలుతుంది. మేమంతా ఎమ్మెల్యేకు రుణపడి ఉంటాం.

-స్వామి, గ్రామ సర్పంచ్, రేకులంపల్లి

సీఎం సహాయనిధి వరం లాంటిది

- ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి


ఎమ్మెల్యేను సన్మానిస్తున్న కౌకుంట్ల మహిళా సంఘం సభ్యులు

భూత్పూర్/మూసాపేట/చిన్నచింతకుంట: పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఓ వరమని ఎమ్మెల్యే ఆలవెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. మంగళవారం అన్నాసాగర్ గ్రామంలో ఎమ్మెల్యే తన నివాసంలో తాటికొండ గ్రామానికి చెందిన మహేష్‌కు ముఖ్యమంత్రి సహాయనిధి రూ.40వేల చెక్కు, గుడిబండ గ్రామానికి చెందిన వెంకటమ్మకు 36వేలు, తిమ్మాయి పల్లి గ్రామానికి చెందిన సీతమ్మకు రూ.12వేల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును అందజేశారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ఎమ్మెల్యే ఇంటి దగ్గరకు నియోజకవర్గంలోని నాయకులు భారీగా తరలివచ్చారు. ఎమ్మెల్యేకు శాలువా కప్పి స్వీట్లను తినిపించారు. అందరి అభిమానం ఇలాగే పదికాలాల పాటు నిలుపుకునేందుకు ప్రయత్నం చేస్తానని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తకోట ఆర్యవైశ్య సంఘం నాయకులు, కౌకుంట్ల గ్రామానికి చెందిన 2వ గ్రామ సంఘం మహిళాసంఘం సభ్యులు, దేవరకద్ర మార్కెట్ చైర్మన్ జెట్టినర్సింహ్మారెడ్డి, జిల్లా మైనార్టీ కో ఆప్షన్ సభ్యుడు పొనకల్ మహిమూద్, ఎంపీపీలు గుంత మౌనిక, ఈవీ గోపాల్, జడ్పీటీసీలు రాచూ రి చంద్రమౌళి, రామన్‌గౌడ్, రైతు సమన్వయ కమటీ కో ఆర్డీనేటర్ నర్సింహగౌడ్, టీఆర్‌ఎస్ వివిధ మండలాల అధ్యక్షులు సత్తూర్ బస్వరాజ్‌గౌడ్, ఇంద్రయ్యసాగర్, నాగార్జునరెడ్డి, హర్షవర్ధన్‌రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మూసాపేట మండలంలోని నందిపేట గ్రామానికి చెందిన జీ భీమేశ్వరమ్మకు గత ఆరు మాసాల క్రితం అనారోగ్యానికి గురైంది. ఆమెకు హైదరాబాద్‌లోని యశోద దవాఖానలో శస్త్ర చికిత్స చేశారు. ఆమెకు రూ. 44 వేల చెక్కును ఎమ్మెల్యే బాధితురాలికి అందజేశారు. అదేవిధంగా మండలంలోని చక్రాపూర్ గ్రామానికి చెంది న యువకులకు మంగళవారం ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి క్రికెట్ కిట్ అందజేశారు. ఈ కార్యక్రమంలో టీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఇంద్రయ్యసాగర్, మాజీ ఎంపీపీ బగ్గి కృష్ణయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శివరాములు, నందిపేట ఎంపీటీసీ వెంకటేష్, నాయకులు శేఖర్‌రెడ్డి, చిన్నారెడ్డి, నర్సింహారెడ్డి, రాజేందర్‌రెడ్డి, వెంకట్రాములు తదితరులు పాల్గొన్నారు. చిన్నచింతకుంట మండలం ఎదులపురం నర్సింగమ్మకు రూ.12వేలు, నెల్లికొండి నరేష్‌చారీకి రూ.60వేలు, ఉంద్యాల కృష్ణకుమారికి రూ.12వేలు సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈకార్యక్రమంలో టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఎస్ హర్షవర్ధన్‌రెడ్డి, కురుమూర్తి దేవస్థాన చైర్మన్ సురేందర్‌రెడ్డి, మురళీయాదవ్, అమరసింహారెడ్డిలు పాల్గొన్నారు.


చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే ఆలవెంకటేశ్వర్‌రెడ్డి

భక్తులతో కిక్కిరిసిన కురుమూర్తికొండలు

చిన్నచింతకుంట: కార్తిక పౌర్ణమి సందర్భంగా మండల పరిధిలోని అమ్మపూర్ సమీపంలో కొలువు దీరిన కురుమూర్తిస్వామికి ప్రత్యేక పూజలు చేశారు. జిల్లా నలుమూలల నుంచి భక్తులు అధికసంఖ్యలో తరలివచ్చారు. కోనేరులో పవిత్ర స్నానాలు చేసి స్వామి వారిని దర్శించుకున్నారు. వచ్చిన భక్తులకు ఆలయంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ చైర్మన్ సీ సురేందర్ రెడ్డి, ఈవో జీ ప్రభాకర్‌రావు, ఆలయ సిబ్బంది, కమిటీ సభ్యులు పర్యవేక్షణ చేశారు. స్వామి దర్శనానికి వచ్చిన భక్తులకు మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

ట్రాక్ మరమ్మతులతో నిలిచిపోయిన రైళ్లు


దేవరకద్రలో నిలిచిపోయిన తుంగభద్ర ఎక్స్‌ప్రెస్ రైలు

దేవరకద్ర, నమస్తేతెలంగాణ: మన్యంకొండ- కోటకదిర రైల్వే స్టేషన్ సమీపంలో రైల్వే అధికారులు మంగళవారం ట్రాక్‌లను మరమ్మతులు చేస్తుండటంతో సాయంత్రం 4 గంటల నుంచి మహబూబ్‌నగర్, కర్నూల్ తదితర ప్రాంతాలకు వెళ్లే రైళ్లు దేవరకద్ర, మన్యంకొండ , మహబుబ్‌నగర్ రైల్వే స్టేషన్‌లలో అధికారులు నిలిపి వేశారు. దీంతో దేవరకద్ర స్టేషన్‌లో సాయంత్రం 4 గంటలనుంచి దాదాపు ఒక గంట వరకు తుంగభద్ర ఎక్స్‌ప్రెస్ , గుంతకల్ రైళ్లను నిలిపివేయడంతో సుదూర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురైయ్యారు. సాయంత్రం 5.30 గంటలకు ట్రాక్‌లను పూర్తి స్థాయిలో మరమ్మతులు చేసిన తర్వాత రైళ్లను పంపించారు.

మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి

దేవరకద్ర, నమస్తే తెలంగాణ: గ్రామంలో వంద శాతం మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి చేయాలని సర్పంచ్ శోభాశ్రీనివాస్ సూచించారు. పట్టణంలోని మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయం దగ్గర గ్రామ సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ వ్యక్తిగత మరుగుదొడ్లు లేని వారు తప్పనిసరిగా నిర్మించుకోవాలన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం మరుగుదొడ్డి నిర్మిస్తే రూ.12వేలు అందించడం జరుగుతుందన్నారు. అదే విధంగా అభివృద్ధి విషయంలో పలు తీర్మానాలు చేశారు. వివిధ వార్డుల్లో ఉన్న కంప చెట్లను తొలగించాలని వార్డు సభ్యులు కోరారు. అంగన్‌వాడి కేంద్రాలకు ప్రభుత్వ స్థలాలు గుర్తించి భవనాలు నిర్మాణం అయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సుదర్శన్, వార్డు సభ్యులు, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సీపీఎస్‌ను రద్దు చేయాలి


వాల్‌పోస్టర్లను విడుదల చేస్తున్న దృశ్యం

మూసాపేట: వృద్ధాప్యంలోనే పెన్షన్ అవసరం వస్తుందని ఉద్యోగుల అభ్యున్నతి కోసం కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం రద్దు చేయాలని తెలంగాణ స్టేట్ కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు బాలస్వామి కోరారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో మంగళవారం అయుత ధర్మ దీక్ష వాల్‌పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2004 సెప్టెంబర్ 1వ తేది తర్వాత ఉద్యోగం పొందిన వారందనికి పెన్షన్ విధానం రద్దు చేస్తూ అప్పటి ప్రభుత్వం ఉద్యోగులకు అన్యాయం చేసిందని చెప్పారు. కావున ఈ విధానంను రద్దు చేసి పాత పెన్షన్ విధానమే అమలు చేయాలని డిమాండ్‌తో గజ్వేల్‌లో 7వ తేదిన అయుత ధర్మ దీక్ష చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి ఉద్యోగులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రాజేందర్‌రెడ్డి, ఎంపీపీ బగ్గి కమలమ్మ, ఎంఈవో రాజేశ్వర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ భాస్కర్‌గౌడ్, వివిధ శాఖల ఉద్యోగులు ఎండీ ఖదీర్, కరుణాకర్‌గౌడ్, వెంకటస్వామి, రవినాయక్, నాగవల్లిక, లక్ష్మీకాంత్‌రెడ్డి, తిరుపతయ్య, శ్రీనివాస్, కొండప్ప, మంజుల, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

రైతు కళ్లల్లో ఆనందమే ప్రభుత్వ ధ్యేయం

చిన్నచింతకుంట: రైతులు ఆరుగాలలు కష్టపడి పండించిన పంటలకు గిట్టుబాట ధర కల్పించి రైతుల కళ్లలో ఆనందం చూడటం ప్రభుత్వ లక్ష్యమని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అప్పంపల్లి అధ్యక్షుడు జైపాల్‌రెడ్డి, కార్యనిర్వహణాధికారి గోవిందరాజులు అన్నారు. మంగళవారం అప్పంపల్లి గ్రామ కందుల కొనుగోలు కేంద్రంలో విలేకరులతో వారు మాట్లాడుతూ రైతులు నాణ్యతతో 12 తేమశాతం కంటే తక్కువ ఉండి, పప్పు, రాళ్లు, మట్టిపెడ్డలు ఉండకుండా నాణ్యతతో ఉంటే ధర అధికంగా వస్తుందని అన్నారు. ప్రతిరోజు అప్పంపల్లి, ఉంద్యాల గ్రామాలలో ఏర్పాటుచేసిన కందుల కొనుగోలు కేంద్రాలలో 400 క్వింటాళ్ల పైచిలుకు కందులను కొనుగోలు చేస్తున్నామన్నారు. రైతులకు ప్రభుత్వం క్వింటాల్‌కు రూ.5450 ఇవ్వనుండడంతో రైతులు దళారులకు అమ్మకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకొవాలని సూచించారు. రైతు బ్యాంకు ఖాతాలలో పదహైదు రోజుల నుంచి 20 రోజులలోనే నగదును జమ చేస్తున్నామని అన్నారు.


కందులను కొనుగోలు చేస్తున్న పీఏసీఎస్ సిబ్బంది

నారాయణపేట

ntnews.com ntmbnr.com

ప్రజా సంక్షేమమే.. ప్రభుత్వ లక్ష్యం

- నేడు కొడంగల్‌కు డిప్యూటీ సీఎం రాక
- అన్ని వర్గాల వారికి సీఎం సమన్యాయం
- ఇమాం, మౌజంల వేతన చెక్కుల వితరణ
- మాజీ ఎమ్మెల్యే గుర్నాథ్‌రెడ్డి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే గుర్నాథ్‌రెడ్డి

కొడంగల్, నమస్తే తెలంగాణ/కోస్గి : ప్రజా సంక్షేమమే సీఎం కేసీఆర్ లక్ష్యమని మాజీ ఎమ్మెల్యే గుర్నాథ్‌రెడ్డి అన్నారు. మంగళవారం కొడంగల్‌లో టీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి అన్ని వర్గాల ప్రజల కోసం ఎన్నో అద్భుత సంక్షేమ పథకాలను ప్రవేశ పెడుతూ అన్ని వర్గాల వారి మన్ననలను పొందుతున్నారన్నారు. గతంలో కానీ రాష్ట్రంలోని ఏ నాయకుడికి రాని ఆలోచనా విధానంతో పాలన చేపడుతూ దేశానికే తెలంగాణ ఓ తలమానికంగా వెలుగొందేవిధంగా సీఎం కృషి కొనసాగుతుందన్నారు. అంతరించిపోతున్న చేతి వృత్తులవారికి చేయూతను అందిస్తూ వారి సంక్షేమానికి బడ్జెట్‌లో కోట్లాది నిధులను కేటాయించినట్లు తెలిపారు. తెలంగాణలోని అన్ని దేవాలయాలకు ధూప, దీప నైవేద్యాలు చేపట్టుకునే విధంగా ప్రత్యేక పథకాన్ని చేపట్టినట్లగానే ముస్లింలకు మసీదుల్లో ప్రార్థనలు చేపట్టే ఇమాం, మౌజన్లకు గౌరవ వేతనం నెలకు రూ.1000లు అందించే పథకాన్ని కేసీఆర్ ఇటీవలే ప్రారంభించడం జరిగిందన్నారు. మైనరిటీల సంక్షేమానికి కూడా టీఆర్‌ఎస్ ప్రభుత్వం కట్టుబడి ఉండటం హర్షించదగ్గ విషయంగా పేర్కొన్నారు. ఇందులో భాగంగా డిప్యూటీ సీఎం మహమూద్ అలీ బుధవారం కొడంగల్‌కు విచ్చేయనున్నట్లు పేర్కొన్నారు. పట్టణంలోని కేవీఎస్ ఫంక్షన్ హాల్‌లో ఉదయం 10 గంటలకు డిప్యూటీ సీఎం సమావేశం ప్రారంభం కానుందని, ఇందులో ఇమాం, మౌజన్‌లకు వేతన చెక్కులను అందించడం జరుగుతుందన్నారు. నియోజకవర్గ పరిధిలో మొత్తం 81 మసీదులు ఉన్నాయని వాటికి సంబంధించి 162 మందికి వేతన చెక్కులు, మైనారిటీల కమ్యూనిటీ భవన నిర్మాణానికి రూ.25లక్షలు మంజూరు కావడం జరిగిందనారు. డిప్యూటీ సీఎం ముస్లింలకు పలు పథకాలపై అవగాహన కల్పించనున్నట్లు పేర్కొన్నారు. కావున నియోజకవర్గంలోని కొడంగల్, బొంరాస్‌పేట, దౌల్తాబాద్ మండలాల ముస్లిం సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని పథకాలపై అవగాహన కలిగి సద్వినియోగం చేపట్టుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సర్పంచ్ గౌసర్, ఖైసర్, ఇంతియాజ్, ముక్తర్, ఇంతియాజ్. మద్దూర్ మండల నాయకులు సలీం పాల్గొన్నారు.

కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహిస్తున్న నాయకులు

ధన్వాడ : సీఎం కేసీఆర్ రైతులకు 24 గంటల కరెంట్ సరఫరా చేయడం పట్ల మండల టీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి చిత్రపటాలను ఏర్పాటు చేసి పాలాభిషేకం చేశారు. రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు నాగేశ్వర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి చాకలి చంద్రశేఖర్‌లు మాట్లాడుతూ గతంలో రుణమాఫీ చేసిన టీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రస్తుతం 24 కరెంటు రైతులకు ఎంతో సంతృప్తి నిస్తుందన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రాజేశ్వరి, మండల టీఆర్‌ఎస్ యువజన విభాగం అధ్యక్షుడు సయ్యద్, కంచె రఘువీర్, పటేల్ నర్సిములు, సంద లక్ష్మన్న, కంసాన్‌పల్లి శంకర్, రాంకిష్టాయ్యపల్లి సర్పంచ్ డీక్యానాయక్, ఎంనోన్‌పల్లి నాగేష్ పాల్గొన్నారు.

ఘనంగా మైసమ్మ జాతర

దామరగిద్ద : మండల కేంద్రంలోని మైసమ్మ దేవాలయం జాతరలో భాగంగా మొదటి రోజు హోమం నిర్వహించారు. ఈ జాతరను పురస్కరించుకుని ప్రతి మంగళవారం జరిగే సంత బజారు వ్యాపారులు మైసమ్మ దేవాలయం దగ్గర సంత బజారును నిర్వహించారు. సాయంత్రం బోనాలను ఊరేగించారు. బుధవారం రెట్టపట్ల కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు బాబు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రవీంద్రనాథ్, మధుకిరణ్, నర్సప్ప, ఆనంద్, జోషి తదితరులు పాల్గొన్నారు.

పశువులకు టీకాలు

దామరగిద్ద : ప్రభుత్వ పశువైద్య శాఖ ఆధ్వర్యంలో పశువులకు పుర్రు వ్యాధి రాకుండా టీకాలు వేస్తున్నామని డా అనిరుధ్ ఆచార్య తెలిపారు. వారం రోజుల పాటు ఈ కార్యక్రమం నిర్వహిస్తామని ఇప్పటి వరకు నర్సాపూర్, లోకుర్తి గ్రామాలలో నిర్వహించామని రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

ప్రిన్సిపాల్‌ను సన్మానించిన విద్యార్థులు



సత్యభాస్కర్‌రెడ్డికి సన్మానం చేస్తున్న విద్యార్థులు

నారాయణపేట టౌన్ : నారాయణపేట సూర్యలక్ష్మీ డిగ్రీ కళాశాల నూతన ప్రిన్సిపాల్‌గా సత్యభాస్కర్‌రెడ్డి డిసెంబర్ 31వ తేదీన బాధ్యత లు చేపట్టారు. ఈ సందర్భంగా మంగళవారం కళాశాలకు చెందిన పూర్వ, ప్రస్తుతం డిగ్రీ చదువుతున్న విద్యార్థులు ప్రిన్సిపాల్‌ను శాలువా తో ఘనంగా సత్కరించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో శెట్టి మహేష్, ఆనంద్, హరీష్, వెంకటేష్, భరత్, ప్రేమ్‌రాజ్, సురేష్, సాయిబాబా, నరేష్, చిన్న, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మారాం ఎడ్కేకు ఇంటర్‌నేషనల్ లయన్స్ క్లబ్ అవార్డు

నారాయణపేట, నమస్తే తెలంగాణ : పట్టణానికి చెందిన లయన్ ఆత్మారాం ఎడ్కే ఇంటర్‌నేషనల్ లయన్స్ క్లబ్ అవార్డుకు ఎంపికయ్యారు. హైదరాబాద్ నగరంలోని సికింద్రాబాద్‌లో మంగళవారం జరిగిన డిస్ట్రిక్ 320ఎ కార్యక్రమంలో పేట లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉత్తమ సేవలను అందించినందుకు అదేవిధంగా న్యాయకత్వ లక్షణాలకు మెచ్చి డీసీ సెంటినియల్ సెలబ్రేషన్ అండ్ ప్రెసిడెన్షియల్ అవార్డును ప్రదానం చేశారు.



అవార్డును అందుకుంటున్న ఆత్మారాం ఎడ్కే

మైనర్లను పనుల్లో పెట్టుకోవద్దు



విజ్ఞాన సదస్సులో మాట్లాడుతున్న న్యాయవాది

నారాయణపేట రూరల్ : మండల పరిధిలోని కోటకొండ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సీనియర్ సివిల్ జడ్జి జయలక్ష్మీ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో పలువురు న్యాయవాదులు విద్యార్థులు, బాలికల హక్కులు, ర్యాగింగ్, బాల్య వివాహాలు, బాలికల అక్రమ రవాణా గూర్చి వివరించారు. 14 ఏళ్లలోపు బాలబాలికలు పనులకు వెళ్లరాదని, పాఠశాలకు తప్పక వెళ్లి చదువుకోవాలని సూచించారు. కార్యక్రమంలో న్యాయవాదులు కృష్ణ గౌడ్, ఆనంద్ కుమార్, సురేందర్‌తో పాటు హజమ్మ, పాఠశాల హెచ్ఎం బాలకిష్టప్ప, ఉపాధ్యాయులు కృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

గ్యాస్ సిలిండర్లకు దరఖాస్తు చేసుకోవాలి

కోస్గి : మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన అర్హులైన వారు గ్యాస్ సిలిండర్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని టీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి డీకే నాగేశ్వర్ కోరారు. మంగళవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో గ్యాస్ కనెక్షన్ తీసుకోనివారికి మాత్రమే మంజూరు చేస్తామన్నారు. రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు కోస్గి మండలానికి 2500 గ్యాసు కనెక్షన్లు మంజూరి చేశారని వాటిలో 1300 గ్యాసు కనెక్షన్లు అర్హులైన లబ్ధిదారులకు మంజూరు చేశామన్నారు. ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు, అకౌంట్ పాసు పుస్తకం, ఫొటో పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

గుండుమాల్‌లో నూతన సంవత్సర వేడుకలు



ప్రాథమిక పాఠశాలలో కేక్ కట్ చేస్తున్న ఎంఈవో అంజలీదేవి

కోస్గి : మండలంలోని గుండుమాల్ గ్రామంలో ప్రభుత్వం ప్రాథమిక పాఠశాలలో ఎంఈవో అంజలీదేవి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు విఠల్, సీఆర్‌పీ పద్మావతి, అధ్యాపకులు, విద్యార్థులు 2018 నూతన సంవత్సర వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్‌ను కట్ చేసి విద్యార్థులు, అధ్యాపకులు కలిసి ఒకరికొకరు పంచుకుంటూ సంబురాలు చేసుకున్నారు.

ధన్వాడలో..

ధన్వాడ : మండల కేంద్రంలో మంగళవారం పలు పాఠశాలలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. బాలికల ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులతో కలిసి విద్యార్థులు కేక్ కట్ చేశారు. అదేవిధంగా భారతి విద్యానికేతన్, బాలికల ఉన్నత పాఠశాలలో వేడుకలు నిర్వహించారు. ఎమ్మార్సీ భవనంలోను పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో నూతన సంవత్సరం సందర్భంగా కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సంగీత, ఎమ్మార్సీలో ఎంపీపీ శశికళ, జడ్పీటీసీ కవిత, సర్పంచ్ ఇందిరా, ఎస్‌ఐ జానకిరాంరెడ్డి, తిమ్మారెడ్డి, కిష్టయ్య, పలువురు పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న ఉపాధ్యాయులు

అభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న జడ్పీటీసీ, ఎంపీపీ, ఎంఈవో

మరికల్ : సమాజ అభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర చాలా కీలకమైందని ధన్వాడ జడ్పీటీసీ సభ్యురాలు కవిత అన్నారు. మంగళవారం మరికల్ బాలుర ఉన్నత పాఠశాలలో పీఆర్‌టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గురువు చూపించే సన్మార్గంపైనే సమాజం ఆధారపడి ఉందన్నారు. విద్యార్థుల పట్ల ఉపాధ్యాయుడు స్నేహబంధం కలిగి ఉండాలని అన్నారు. పీఆర్‌టీయూ ఉపాధ్యాయుల సమస్యల సాధనకు కృషి చేయడం అభినందనీయమని అన్నారు. అనంతరం ఉపాధ్యాయులతో కలిసి నూతన సంవత్సర వేడుకలను కేక్ కట్ చేసి జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శశికళ బుచ్చప్ప, ఎంఈవో మధుసూదన్‌రెడ్డి, పీఆర్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నారాయణ, మండల అధ్యక్షుడు తిమ్మారెడ్డి, ప్రధాన కార్యదర్శి వీరభద్రప్ప, బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అపర్ణ, నాయకులు సదన్‌రావు, శ్రీరాములు, నవీన్, శివప్రసాద్ పాల్గొన్నారు.

పశువులకు టీకాలు పంపిణీ

మద్దూరు : మండలంలోని కొమ్మూరు, వీరారం గ్రామాల్లో మంగళవారం పశులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను పంపిణీ చేశారు. మండల పశువైద్య అధికారి రాఘవేంద్రగౌడ్ ఆధ్వర్యంలో 486 ఆవులు, కోడెలు, ఎద్దులు, 218 బర్రెలకు టీకాలు వేశారు. ప్రభుత్వం పంపిణీ చేస్తున్న టీకాలను సద్వినియోగం చేసుకోవాలని పశువైద్యాధికారి తెలిపారు. కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది యుద్దం నాయక్, రమేష్‌నాయక్, గోపాలమిత్ర మల్లేష్, శివాన్, బాలకిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు హెచ్‌ఎం, విద్యాకమిటీ చైర్మల సమావేశం

మద్దూరు : మండల కేంద్రంలోని విద్యావనరుల కేంద్రంలో బుధవారం మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యాకమిటీ చైర్మన్‌లు, ప్రధానోపాధ్యాయులకు సమావేశం ఏర్పాటు చేసినట్లు మండల విద్యాధికారి గోపాల్‌నాయక్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి కమిటీ చైర్మన్, ప్రధానోపాధ్యాయులతో పాటు పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు, విద్యార్థి తల్లిదండ్రులు హాజరు కావాలన్నారు.

నేడు అయ్యప్పస్వామి కలశ ఊరేగింపు

నారాయణపేట టౌన్ : నేడు స్థానిక సరాఫ్‌బజార్ బసవేశ్వరస్వామి దేవాలయ ఆవరణలో శబరిగిరీశుడు శ్రీ అయ్యప్పస్వామి 26వ మహాపూజ కార్యక్రమాన్ని ఉదయం 8 గంటలకు సుభాష్‌రోడ్‌లో గల బారం బావి శివాలయం నుంచి పురవీధుల గుండా డప్పు వాయిద్యాలతో, భజన సంకీర్తనలతో కలశ ఊరేగింపు ఉంటుందని నిర్వాహకులు చెప్పారు. అనంతరం భక్తులకు పెద్ద ఎత్తున అన్నదానం నిర్వహిస్తున్నట్లే పేర్కొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరుకావాలని అయ్యప్పస్వాములు కోరారు.


ఎమ్మెల్యే సమక్షంలో టీఆర్‌ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు

కాంగ్రెస్ నుంచి టీఆర్‌ఎస్‌లో చేరిక

మరికల్ : మరికల్ మండల వార్డు సభ్యులు మహాలింగంతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు నియోజకవర్గ ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి సమక్షంలో మంగళవారం టీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి గులాబీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. బంగారు తెలంగాణలో ప్రతి ఒక్కరూ భాగ్యస్వాములు కావాలని అభివృద్ధిని చూసి ఇతర పార్టీల నాయకులు టీఆర్‌ఎస్ పార్టీలో చేరుతున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ నుంచి టీఆర్‌ఎస్ పార్టీలో చేరిన వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నగేష్, శంకర్, రాము, మొగులప్పలు ఉన్నారు. కార్యక్రమంలో బుచ్చప్ప, రామస్వామి, జగదీష్, రాయుడులు పాల్గొన్నారు.

భూ సేకరణలో ..
వేగం పెంచండి

- కలెక్టర్ రొనాల్డ్‌రోస్

మహబూబ్‌నగర్, నమస్తే తెలంగాణ : జిల్లాలో నూతనంగా నిర్మిస్తున్న ప్రాజెక్టులకు సంబంధించి భూ సేకరణను త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రొనాల్డ్‌రోస్ పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని కలెక్టర్ చాంబర్‌లో సంబంధిత అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. నేషనల్ హైవే 167, ఐటీ పార్కు, నూతన కలెక్టరేట్ భవనం కోరకు స్థల సేకరణ సత్వరమే పూర్తి చేయాలన్నారు. రోడ్డు విస్తరణలో మహబూబ్‌నగర్, నారాయణపేట రోడ్డు విస్తరణ కొరకు 93 ఎకరాల 84 గుంటల పాంసీ పబ్లికేషన్ ఎంత వరకు అయిందని అడిగి తెలుసుకున్నారు. బైపాస్‌రోడ్డుకు భూ సేకరణ ఇండ్లు గోదాములు పెండింగ్‌లో ఉన్న గల కారణాలకు అడిగి తెలుసుకున్నారు. నూతన కలెక్టరేట్‌కు సంబంధించి భూమి యజమానులతో మాట్లాడి సమస్యలను పరిష్కారించాలని, పనులకు ఆటంకాలు కలగకుండ చూడాలన్నారు. ప్రాజెక్టుల కింద భూముల కొల్పోయిన రైతులకు డబ్బుల చెల్లింపులు కొంత ఆలస్యమైన త్వరలోనే చెల్లింపులు రైతులకు అందించడంలో ముందుకుపోతామన్నారు. ఈ విషయాన్ని రాష్ట్ర అధికారులకు నివేధించడం జరిగిందన్నారు. త్వరలోనే నిధులు అందుబాటులోకి రావడం జరుగుతుందని, రైతులకు ఇవ్వాల్సిన బకాయిలను అందిస్తామని చెప్పారు. కార్యక్రమంలో నారాయణపేట్ సబ్ కలెక్టర్ కృష్ణా ఆదిత్య, ఆర్డీవో లక్ష్మీనారాయణ, సర్వే ల్యాండ్ అధికారి శ్యాంసుందర్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కలెక్టర్ రొనాల్డ్‌రోస్

యోగా శిక్షణను సద్వినియోగం చేసుకోండి

- రాష్ట్ర అధ్యక్షుడు వాస్పరి శివుడు


సమావేశంలో మాట్లాడుతున్న శివుడు

మహబూబ్‌నగర్, నమస్తే తెలంగాణ : యోగా చేయడం వల్ల సంపూర్ణ ఆరోగ్యంతో పాటు మనసిక ప్రశాంతత లభిస్తుందని పతంజలి యోగా సమితి భారత్ స్వాభిమాన్ ట్రస్టు రాష్ట్ర అధ్యక్షుడు వాస్పరి శివుడు పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఆ ట్రస్టు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 7 నుంచి 11వరకు అసిస్టేంట్ యోగా టీచర్ ట్రైనింగ్ సర్టిఫికేట్ కోర్సు(రెసిడెన్షియల్ క్యాంపు) హైదరాబాద్ శివారు ప్రాంతంలో మెదక్ జిల్లా, నర్సపూర్ రోడ్డులో గల దుండిగల్ ఎయిర్‌పోర్సు అకాడమీ ఎదరుగా ఉన్న విశాల్ ప్రకృతి నివాస్‌లో ఉందన్నారు. ఈ కోర్సు పూర్తి చేసిన వారికి పతంజలి యోగా ఫిట్ ఆధ్వర్యంలో యోగా ప్రచారక్ ఉద్యోగ కల్పన ద్వారా ప్రతి జిల్లాకు మూగ్గురు చొప్పున నియమిస్తున్నట్లు వివరించారు.

మరింత సమాచారం కోసం 9000009060, 889764190 నంబర్లను సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో ట్రస్టు జిల్లా అధ్యక్షుడు గంగాధర్, శుభాష్‌రెడ్డి, మహ్మద్ ఖదీర్,ఆసిఫ్,ఎండీ నజీర్, దత్తూరావు తదితరులు పాల్గొన్నారు.

జీపీఎఫ్‌పై ఆంక్షలు ఎత్తివేయాలి

నారాయణపేట రూరల్ : ఉపాధ్యాయులు, ఉద్యోగుల జీపీఎఫ్‌పై ఆంక్షలు విధించడం సరైంది కాదని పీఆర్‌టీయూ టీఎస్ జిల్లా అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక ఎంఆర్‌సీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ హెల్త్ కార్డులు కార్పొరేట్ దవాఖానలలో అమలయ్యే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. సీపీఎస్‌ను రద్దు చేసి వేసవి సెలవులలో మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని పర్యవేక్షించినందుకు ఉపాధ్యాయులకు నూతన సంవత్సర కానుకగా ఈఎల్స్‌ను మంజూరు చేయాలని కోరారు. సమావేశంలో ఎంఈవో రాములు, రాష్ట్ర సహా అధ్యక్షుడు సంతోష్‌కుమార్, మండల అధ్యక్ష, కార్యదర్శులు జనార్దన్ రెడ్డి, రఘువీర్, ఊట్కూర్ మండల అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, నాయకులు సత్యనారాయణ, భాగ్యరేఖ, శ్యాప్రసాద్ రెడ్డిలు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న వెంకట్ రెడ్డి


జడ్చర్లలో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు

రైతుల పక్షపాతి సీఎం కేసీఆర్

- కేసీఆర్‌చిత్రపటానికి పాలభిషేకం
- 24గంటల విద్యుత్ చారిత్రాత్మక నిర్ణయం
- టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కోడ్గల్ యాదయ్య

జడ్చర్ల రూరల్ : సీఎం కేసీఆర్ రైతుల పక్షపాతి అని టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కోడ్గల్ యాదయ్య అన్నారు. మంగళవారం స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో టీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయానికి 24గంటల విద్యుత్ చారిత్రాత్మకమైన నిర్ణయమన్నారు. రాష్ట్రంలో వ్యవసాయం దండుగ అన్న ప్రతి పక్ష పార్టీల నాయకులు వ్యవసాయాన్ని పండుగ చేస్తున్న ప్రభుత్వ నిర్ణయంతో ముక్కున వేలేసుకోవాలని అన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, పేదల ప్రజల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలను చూసి ప్రతి పక్షనాయకులు ఓర్వలేక తప్పుడు ప్రచారాలు చేస్తున్నారన్నారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి డాక్టర్ లక్ష్మారెడ్డి ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న పాలమూరు రిజర్వాయర్‌లో నియోజక వర్గంలో దాదాపు లక్ష ఎకరాలకు పైగా నీరందేలా ప్రణాళికలు రూపొందించారన్నారు. జడ్చర్ల నియోజక వర్గం రాష్ట్రంలోనే ఆదర్శ నియోజక వర్గంగా అభివృద్ధి చేసేందుకు అనేక నిధులతో పథకాలను ప్రవేశ పెడుతున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ లక్ష్మీశంకర్ నాయక్, జడ్పీటీసీ జయప్రద, టీఆర్‌ఎస్ నాయకులు బాల్‌రెడ్డి,పిట్టల మురళి, ఇంతియాజ్, నాగిరెడ్డి, భీంరాజ్, కొండల్, శ్రీకాంత్, రవినాయక్, మొగులయ్య, యాదయ్య, మహిళ నాయకురాలు సుగుణమ్మ, శివయ్యగౌడ్,శంకర్ నాయక్, రైతు సంఘం నాయకుడు కొంగళి జంగయ్యలు పాల్గొన్నారు.

Find the value of 13_{c_r}?



10th Class MATHS SPECIAL

K. Kumar
Sr. Faculty,
Hyd
94929 56214



BINOMIAL THEOREM

Introduction: -

→ n is a positive integer than $(x+a)^n = n_{c_0}x^n + n_{c_1}x^{x-1}a + n_{c_2}x^{x-2}.a^2 + \cdots\cdots\cdots nc_r x^{x-2}\cdot a^2 + \cdots . + n_{c_n}a^2$

→ The expansion of $(x+a)^n$ contains $(x+1)$ terms

→ In the expansion the coefficients $n_{c_0}, n_{c_1}, n_{c_2} \ldots x_{c_n}$ are called binomial coefficients and these are simply denoted by $c_0, c_1, c_2 \ldots\ldots c_n$

→ $T_{r+1} = n_{c_r}\, x^{n-r}\, a^r$

→ Middle terms in the expansion of $(x+a)^n$:

→ If n is even then $\left(\frac{n}{2}+1\right)^{th}$ the term is middle term

→ If n is added then $\left(\frac{n+1}{2}\right)^{th}$ and $\left(\frac{n+3}{2}\right)^{th}$ terms are middle terms

→ If $|x| < 1$ then

(i) $(1+x)^{-1} = 1 - x + x^2 - x^3 - x^4 + \ldots\ldots + (-1)^r x^r + \ldots\ldots$

(ii) $(1-x)^{-1} = 1 + x + x^2 + x^3 + \ldots\ldots\ldots + x^r$

(iii) $(1+x)^{-2} = 1 - 2x + 3x^2 - 4x^3 + \ldots\ldots + (-1)^r(r+1)x^r \ldots$

(iv) $(1-x)^{-2} = 1 + 2x + 3x^2 + 4x^3 + \ldots(r+1)x^2 + \ldots$

→ If x is real number such a that $-|x| < 1$ and p q are positive integers then

(i) $(1+x)^{\frac{p}{q}} = 1 + \frac{p}{1!}\cdot\left(\frac{x}{q}\right) + \frac{p(p-q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \cdots + p(p-q)\ldots\ldots(p-(r-1)q)\left(\frac{x}{q}\right)^r + \cdots\infty$

(ii) $(1-x)^{\frac{p}{q}} = 1 - \frac{p}{1!}\left(\frac{x}{q}\right) + \frac{p(p-q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \ldots \frac{(-1)^r p(p-q)}{r!}\ldots\ldots \frac{(p-(r-1)q)}{r!}\left(\frac{x}{q}\right)^r \ldots\ldots\infty$

(iii) $(1+x)^{\frac{-p}{q}} = 1 + \frac{p}{1!}\left(\frac{x}{q}\right) + p\frac{(p+q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \cdots.\infty$

(iv) $(1+x)^{\frac{-p}{q}} = 1 + \frac{p}{1!}\left(\frac{x}{q}\right) + \frac{p(p+q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \cdots. + \frac{p(p+q)\ldots(p+(r-1)q)}{r!}\left(\frac{x}{q}\right)^2 + \cdots\infty$

2 Marks

1) If 22 $_{cr}$ is the largest binomial coefficient in the expansion of $(1+x)^{22}$. Find the value of 13 $_{cr}$

Sol: - n = 22 or an even number

[largest binomial coefficient is $^n C_{\frac{n}{2}}$]

i.e., 22 c = 22_{cr}

$\frac{22^{11}}{2_1}$

22 c_{11} = 22 $_{cr}$

$[n_{c_r} = n_{c_s}$ then $[r = s]]$ $\boxed{11 = r}$

∴ value of $13_{c_{11}} = 13_{c_2} = \frac{13\times 12^6}{2_1\times 1} = 78$

Value of $13_{c_{11}} = 78$

2) Find the no of terms in the expansion of $(2x+3y+z)^7$

Sol: The no of terms in expansion

$(2x+3y+z)^7 = \frac{(n+1)(n+2)}{2} = \frac{(7+1)(7+2)}{2} = 4\times 9 = 36$

∵The no of terms is $(x+y+z)$ is $\frac{(n+1)(n+2)}{2}$

3) Find the set of values of x for which (i) $(2+3x)^{\frac{-2}{3}}$ is valid

Sol: - Given $(2+3x)^{\frac{-2}{3}} = 2^{\frac{-2}{3}}\left[1+\frac{3n}{2}\right]^{\frac{-3}{2}}$ here $x = \frac{3x}{2}$

[Binomial expansion is valid $|x| < 1$]

∴ $\left|\frac{3x}{2}\right| < \Rightarrow |x| < \frac{2}{3} \Rightarrow -\frac{2}{3} < x < \frac{2}{3}$

∴ For $x \in \left(-\frac{2}{3}, \frac{2}{3}\right)$ the given expansion is valid

4) Find the middle terms in the expansion of $\left(\frac{3x}{7} - 2y\right)^{10}$

Sol: Given $\left(\frac{3x}{7} - 2y\right)^{10}$ n = 10

If n is even middle term is $\frac{T_n+2}{2} = \frac{T_{10}+2}{2} = \frac{l_{12}}{2}T_6$

$T_{r+1} = n\left(r^{x^{n-2}}a^r\right) = T_6 = T_5 + 1$

$= {}^{10}C_5\left[\frac{3x}{7}\right]^{10-5}(-2y)^5 = {}^{10}C_5\left(\frac{3x}{7}\right)^5(-2)^5y^5$

$= {}^{10}C_5\left(\frac{3}{7}\right)^5(-2)x^5y^5$

5) Find the term independent in x in the expansion of $\left(\frac{2x}{5}\right)^2 + \left(\frac{2x^2}{5} + \frac{15}{4x}\right)^9$

Sol: Given $\left(\frac{2x^2}{5} + \frac{15}{4x}\right)^9$

Here $n = 9, p = 2, q = 1 \Rightarrow r = \frac{(9)(2)}{2+1} = 6$

$T_{r+1} = T_{6+1} = 9_{C_6}\left(\frac{2}{5}\right)^3\left(\frac{15}{4}\right)^6$

$T_{r+1} = T_{6+1} = T_7$ is the term independent of x

6) Prove that $C_9 + 2C_1 + \Delta C_2 + 8C_3 + \ldots. + 2nc_n = 3^n$

Sol: We have $(1+x) = C_9 + C_1x + C_2x^2 + \ldots. + C_nx^n$

Put $x = 2$

$(1+2)^n = C_0 + C_12 + C_22^2 + \ldots\ldots + C_n2^n$

∴ $C_0 + 2C_1 + 4C_2 + \ldots\ldots + 2nC_n = 3^n$



7) If $(1 + x + x2)^n = a_0 + a_1x + a_2x^2 + \ldots.. + a_{2n}x^{2n}$ Then find the value of $a_0 + a_2 + a_4 + \cdots.. + a_{2n}$

Sol: Let $(1+x+x^2)^n = a_0 + a_1x + a_2x^2 + \ldots.. + a_{2n}x^{2n}$ .... (1)

Put $(x-1)$ in equal (1) we get

$3^n = a_0 + a_1 + a_2 + \ldots.. + a_{2n\to} \ldots\ldots\ldots\ldots (2)$

Put $x = -1$ in equation (1) we get

$1 = a_u - a_1 - a_3 + \ldots.. + a_{2n} \ldots\ldots\ldots (3)$

Adding 2 and 3 we get $3^n + 1 = 2(a_0 + a_2 + \cdots. + a_{2n})$

∴ $a_0 + a_2 + \cdots. + a_2 = \frac{3^n+1}{2}$

8) Find the remainder when $2\cdot^{2013}$ is divided by 17

Sol: $2^{2013} = (2^4)^{503}\cdot 2$

$= (17-1)^n \cdot 2$ where n = 503

$= ({}^nC_0 17^n - {}^nC_1 17^{n-1} + {}^nC_2 17^{n-2} \ldots\ldots + {}^nC_{n-1} 17\text{-}1)\,.\,2$

$= 2[{}^nC_0 17^n - {}^nC_1 17^{n-1} + {}^nC_2 17^{n-2} - \ldots\ldots + {}^nC_{n-1}17)\text{-}2$

$= 17[2({}^nC_0\cdot 17^{n-1} - {}^nC_1 17^{n-2} \ldots.. + {}^nC_{n-1}17)] -2$

= 17q -2 where q is integer

= 17q - 17 + 17 -2 = 17 (q - 1) +15

∴ Remainder = 15

9) If the coefficient of $(2r+4)^{th}$ term and $(3r+4)^{th}$ term in expansion of $(1+x)^{21}$ are equal then find r

Sol: Given expansion is $(1+x)^{21}$

Coefficient of T_{r+1} is 21_{Cr} Now the coefficient of $(2r+4)^{th}$ term 21 C_{2r} + 3.Now the coefficient of $(3r+4)^{th}$ term 21 C_{3r} +3 given coefficient are casual

→ $^{21}C_{22}$ = 21 C_{3r} + 3

2r + 3 = 3r + 3 (or) (2r + 3) + (3r + 3) = 21

r = 0 (or) 5r = 5

r = 3 ∴ r = 3

7 Marks

1) If $x = \frac{5}{(2!)3} + \frac{5.7}{(3!)3^2} + \frac{5.7.9}{(4!)3^3} + \ldots\ldots$ then find the value of $x^2 + 4x$

Sol: Given that $x = \frac{5}{(2!)3} + \frac{5.7}{(3!)3^2} + \frac{5.7.9}{(4!)3^3} + \ldots\ldots$

multiplying with s on both sides we get

$3x = \frac{3.5}{2!3} + \frac{3.5.7}{3!3^2} + \frac{3.5.7.9}{4!3^3} + \ldots\ldots$

$x = \frac{3.5}{2!3} + \frac{3.5.7}{3!3^3} + \frac{3.5.7.9}{4!3^4}$

$x = \frac{3.5}{2!} + \frac{3.5.7}{3!}\left(\frac{1}{3}\right)^3 + \frac{3.5.7.9}{4!}\left(\frac{1}{3}\right)^4 + \cdots$

Adding $1 + \frac{3}{11}$ on both sides we get

$1 + \frac{3}{11} + x = 1 + \frac{3}{2!}\left(\frac{1}{3}\right) + \frac{3.5.7}{3!}\left(\frac{1}{3}\right)^3 + \frac{3.5.7.9}{4!}\left(\frac{1}{3}\right)^4 + \cdots.$ .... ∞

R.H.S is compared with $1 + \frac{P}{1!}\left(\frac{x}{q}\right) + \frac{P(P+q)}{2!}\left(\frac{r}{q}\right) + \cdots$

Where P = 3 +q =5 → q = 2 and $\frac{x}{q} = \frac{1}{3} \to x = \frac{2}{3}$

$\because 1 + \left(\frac{px}{q}\right)\frac{p}{1!} + \frac{P(P+q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \cdots(1+x)^{\frac{-P}{q}}$

$\therefore 1 + \frac{3}{1!} + x = \left(1 - \frac{2}{3}\right)^{-3/2} = \left(\frac{1}{3}\right)^{-3/2} = (3)^{3/2}$

2) If $x = \frac{1}{5} + \frac{1.3}{5.10} + \frac{1.3.5}{5.10.15} + \cdots\infty$ then find $3x^2 + 6x$

Sol: Given $x = \frac{1}{5} + \frac{1.3}{5.10} + \frac{1.3.5}{5.10.15} + \cdots\infty$

Adding 1 on both sides

$\to 1 + x = 1 + \frac{1}{5} + \frac{1.3}{5.10} + \frac{1.3.5}{5.10.15} + \cdots$

$\to 1 + x = 1 + \frac{1}{1}\left(\frac{1}{5}\right) + \frac{1.3}{2!}\left(\frac{1}{5}\right)^2 + \cdots$

$\to 1 + \frac{1}{1!}\left(\frac{1}{5}\right) + \frac{1.3}{2!}\left(\frac{1}{5}\right) + \cdots$

RHS is compared with $1 + \frac{P}{1!}\cdot\left(\frac{x}{q}\right) + \frac{P(P+Q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \cdots$

Where P = 1, P + q = 3, → q=2 and $\frac{x}{q} = \frac{1}{5} \to x = \frac{2}{5}$

$\because 1 + \frac{P}{1!}\left(\frac{x}{q}\right) + \frac{P(P+q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \cdots = (1-x)^{\frac{-P}{q}}$

$\therefore 1 + \frac{P}{1!}x = \left(1 - \frac{2}{5}\right)^{\frac{-1}{2}} = \left(\frac{3}{5}\right)^{\frac{-1}{2}}$

$1 + x = \frac{5}{3}$ Now squaring on both sides

$\to (1+x)^2 = \left(\left(\frac{5}{3}\right)^{\frac{1}{2}}\right) \to 1 + x^2 + 2x = \frac{5}{3}$

$\to x^2 + 2x = \frac{5}{3} - 1 \to x^2 + 2x = \frac{2}{3}$

$\to 3x^2 + 6x = 2$

3) Find the sum of the infinite series $\frac{7}{5}\left[1 + \frac{1}{10^2} + \frac{1.3}{1.2}\left(\frac{1}{104}\right) + \frac{1.3.5}{1.2.3}\left(\frac{1}{10}\right) + \cdots\right]$

Sol: $1 + \frac{1}{10^2} + \frac{1.3}{1.2}\left(\frac{1}{104}\right) + \frac{1.3.5}{1.2.3}\left(\frac{1}{10}\right) + \cdots = 1 + \frac{1}{1!}\left[\frac{1}{100}\right] + \frac{1.3}{2!}\left[\frac{1}{100}\right]^2 + \cdots$

RHS is compared with $1 + \frac{P}{1!}\left(\frac{x}{q}\right) + \frac{P(P+q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \cdots$

Where P = 1 , p+q =3, q= 2 and $\frac{x}{q} = \frac{1}{100}$

$\to x = \frac{9}{100} = \frac{2}{100}$

$\because 1 + \frac{P}{1!}\left(\frac{x}{q}\right) + \frac{P(P+q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \cdots = (1-x)^{\frac{-D}{q}}$

$1 + \frac{1}{10^2} + \frac{1.3}{1.2}\cdot\frac{1}{10^4} + \frac{1.3.5}{1.2.3}\cdot\frac{1}{10^6} + \cdots = \left[1 - \frac{2}{100}\right]^{\frac{-1}{2}}$

$= \left[\frac{98}{200}\right]^{\frac{-1}{2}} = \left[\frac{49}{50}\right]^{\frac{-1}{2}} = \left[\frac{50}{49}\right]^{\frac{1}{2}} = \frac{5\sqrt{3}}{7}$

$\therefore \frac{1}{5}\left[1 + \frac{1}{10^2} + \frac{1.3}{1.2}\cdot\frac{1}{10^4} + \frac{1.3.5}{1.2.3}\cdot\frac{1}{10^6} + \cdots\right] = \frac{7}{5}\cdot\frac{5\sqrt{2}}{7} = \sqrt{2}$

4) If the coefficients are 4 consecutive terms in expansion of $(1+x)^n$ are a_1, a_2, a_3, a_4 respectively then show that $\frac{a_1}{a_1+a_2} + \frac{a_3}{a_3+a_4} = \frac{2a_2}{a_2+a_3}$

Sol: Let T_r T_{r+1} T_{r+2} T_{r+3} are 4 consecutive terms in expansion of $(1+x)^n$

Given a_1, a_2, a_3, a_4 are coefficients of 4 consecutive terms in $(1+x)^n$ respectively

Let $a_1 = {}^nC_r, a_2 = {}^nC_r, a_3 = {}^nC_{r+1}, a_4 = C_{r+2}$

$LHS = \frac{a_1}{a_1+a_2} + \frac{a_3}{a_3+a_4}$

$\frac{a_1}{a_1\left[1+\frac{a_2}{a_1}\right]} + \frac{a_3}{a_3\left(1+\frac{a_4}{a_3}\right)} = \frac{1}{1+\frac{^nC_{r+2}}{^nC_{r+1}}} = \frac{1}{\frac{1+n-x+1}{2}} =$

$\frac{1}{\frac{1+n-(x+2)+1}{x+2}}$

$\frac{1}{\left[\frac{r+n-r+1}{r}\right]} + \frac{1}{\left[\frac{(r+2)+n-(r+2)+1}{r+2}\right]} = \frac{r}{n+1} + \frac{r+2}{n+1} = \frac{r+r+2}{n+1}$

$= \frac{2r+2}{n+1} = \frac{2(r+1)}{n+1}$

$R.H.S = \frac{2a_2}{a_2+a_3} = \frac{2a_2}{a_2\left[1+\frac{a_3}{a_2}\right]} = \frac{2}{1+\frac{^nC_{r+1}}{^nC_r}} = \frac{2}{1+\frac{n-(r+1)+1}{r+1}}$

$= \frac{2}{\frac{r+1+n-r-1+1}{r+1}} = \frac{2(r+1)}{n+1} = LHS$

$\therefore \frac{a_1}{a_1+a_2} + \frac{a_3}{a_3+a_4} = \frac{2a_2}{a_2+a_3}$

5) If the 2^{nd} and 4^{th} terms is the expansion of $(a+x)^n$ are respectively 240, 720, 1080 find a, x, n

Sol: Given expansion = $(a+x)^n$ general term is $T_{r+1} = {}^nC_r\, a^{n\text{-}r}x^x$

2^{nd} term = $T_2 = T_{1+1} = {}^nC_1\, a^{(n\text{-}1)}x^x = 240$ ....(1)

3^{rd} term = $T_3 = T_{2+1} = {}^nC_2\,(a)^{n\text{-}2}(x)^2 = 720$ ....(2)

4^{th} term = $T_4 = T_{3\text{-}1} = {}^nC_3\,(a)^{n\text{-}3}(x)^3 = 1080$ ....(3)

Now $\frac{(ii)}{(i)} \to \frac{n_{c_2}}{n_{c_1}} \times \frac{a^{n-2}}{a^{n-1}x} = \frac{720}{240} = 3$

$\to \frac{n-1}{2}\times a^{-1}\times x = 3\left[\frac{n-1}{2}\right]\left(\frac{r}{a}\right) = 3$

$\to \frac{x}{a} = \frac{6}{n-1} \ldots.(iv).\ \frac{^nC_r}{^nC_{r-1}} = \frac{n-r+1}{r}$

Now $\left(\frac{iii}{ii}\right) \Rightarrow \frac{n_{c_3}a^{n-3}}{n_{c_2}a^{n-2}} = \frac{1080}{720} = \frac{3}{2} \Rightarrow \frac{n-2}{3}\times a^1$

$xx = \frac{3}{2} \Rightarrow \left[\frac{n-2}{3}\right]\times\left[\frac{x}{a}\right] = \frac{3}{2}$

$\frac{x}{a} = \frac{9}{2(n-2)} \ldots\ldots(v)$

Equating both values (iv)and (v)

$\frac{6}{n-1} = \frac{a}{2(n-2)} \Rightarrow \frac{2}{n-1} = \frac{s}{2(n-2)} \Rightarrow 7n - 8 - 3 \Rightarrow n - 5$

$From\ (iv)\ \frac{-x}{a} = \frac{6}{5-1} \Rightarrow \frac{x}{a} = \frac{6}{4} = \frac{3}{2} \Rightarrow x = \frac{3a}{2} \ldots (vi)$

Substitute x values in equally (i)

$S_{C_1}(a)57\left[\frac{39}{2}\right] = 240$

$a^5 = 32 \Rightarrow a^5 = 2^5$

$\therefore a = 2$

Substitute $a = 2$ in equation (vi)

$\Rightarrow x = \frac{6}{2} = 3$ $\therefore a = 2, x = 3, n = 5$

Practice questions:

6) The coefficient of r^{th}, $(r+1)^{th}$ and $(r+2)^{rd}$ term is the expansion of $(1+x)^n$ are in A.P then ST $n^2 - (4r+1)n + 4r^2 - 2 = 0$

7) If n is positive integer prove that $\sum_{r=1}^{n} r^3\left(\frac{n_{C_r}}{n_{C_{r-1}}}\right)^2 = \frac{n(x-1)^2(x+2)}{12}$

8) If the coefficient of x^{10} in the expansion of $\left(ax^2 + \frac{1}{bx}\right)^{11}$ is equal to the coefficient of x^{-10} in the expansion of $\left(ax - \frac{1}{bx^2}\right)^{11}$ and the relation between a and b are real numbers

ఇక్కడే చదివా.. ఇక్కడే ప్రిన్సిపాల్‌నయ్యా..

■ ఎస్‌ఎల్‌డీసీ మూడో ప్రిన్సిపాల్ బాధ్యతలు చేపట్టిన సత్యభాస్కర్‌రెడ్డి

'ఎక్కడో పుట్టి, ఎక్కడో పెరిగి.. ఏ చదువులమ్మ ఒడిలో చదివాడో..నేడు అదే చదువులమ్మ ఒడికి సంరక్షకుడయ్యాడు.. నారాయణపేట సూర్యలక్ష్మీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు చేపట్టాడు.. ఆయనే సత్యభాస్కర్‌రెడ్డి..' నమస్తే తెలంగాణతో సత్యభాస్కర్‌రెడ్డి పలు విషయాలు వెల్లడించారు.

నారాయణపేట, నమస్తే తెలంగాణ : సరిగ్గా 27 ఏళ్ల క్రితం ఆ కళాశాలలో అందరి మాదిరిగా సత్య భాస్కర్‌రెడ్డి కూడా ఓ విద్యార్థి. ఆయనలో ఉన్న పట్టుదల, క్రమశిక్షణ సరిగ్గా 27 ఏళ్ల తర్వాత నేడు అదే కళాశాలకు ప్రిన్సిపాల్ అయ్యేలా చేసింది. విద్యార్థి దశ నుంచే ఒక వైపు చదువుల్లో రాణిస్తూ మరోవైపు క్రీడాకారుడిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు. చిన్ననాటి నుంచి ఆయనకు క్రీడలపై ఉన్న మోజు చివరకు క్రీడోపాధ్యాయుడిని చేసింది. ఇలా క్రీడోపాధ్యాయుడిగా 22 ఏళ్ల సర్వీసులో ఎంతో మంది శిష్యులను ప్రత్యక్షంగా అర్జునుడిగా.. మరెంతో మందిని పరోక్షంగా ఏకలవ్యుడిలా తీర్చిదిద్దాడు. కేవలం వారిని క్రీడాకారులుగా తీర్చిదిద్దడమే కాకుండా తాను పయనించిన మాదిరిగానే విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరుకోవాలనే ధ్యేయంతో ఉత్తమ క్రీడాకారులుగా మార్చాడు. క్రీడారంగం రిజర్వేషన్‌పై వందలాది మంది విద్యార్థులు నేడు ఎస్‌ఐలుగా, క్రీడోపాధ్యాయులుగా జీవితంలో స్థిరపడ్డారు. ఎంతో మంది స్పోర్ట్స్ కోటాలో యూనివర్సిటీలలో సీట్లు సంపాదించి ఉన్నత చదువులు అభ్యసించారు. కేవలం కళాశాల ఫిజికల్ డైరెక్టర్‌గానే కాకుండా కళాశాలలోని ఎన్‌సీసీ, ఎన్‌ఎస్‌ఎస్, అకాడమిక్ అండ్ ఎగ్జామినేషన్ సెల్, ఎన్‌ఐఎస్ కో ఆర్డినేటర్ బాధ్యతలు చేపట్టి సమర్థవంతమైన సేవలను అందించి అందరి చేత శభాష్ అనిపించుకున్నాడు. ఆయన చేసిన సేవలు, చదువు కలిసి రావడంతో నేడు అదే కళాశాలకు ప్రిన్సిపల్‌గా బాధ్యతలు చేపట్టారు.

జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక

కళాశాలలో చదువుతున్న రోజుల్లో వివిధ అథ్లెటిక్ పోటీల్లో రాణించాడు. ముఖ్యంగా లాంగ్ రన్‌లో ఆయన చూపిన ప్రతిభకు ఏకంగా జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ఇంటర్ యూనివర్సిటీలో కబడ్డీ పోటీల్లో పా ల్గొన్నాడు. ఎస్‌వీ యూనివర్సిటీలో చదువుతున్న రోజుల్లో షటిల్ క్రీడలో తన ప్రతిభ కనబరిచి యూనివర్సిటీ స్థాయిలో బహుమతులు అందుకున్నాడు.

ఉద్యోగం

జూనియర్ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ : మొదట సూర్యలక్ష్మీ జూనియర్ కళాశాల ఫిజికల్ డైరెక్టర్‌గా 1995లో బాధ్యతలు చేపట్టి రెండేళ్లు విధులు నిర్వహించాడు.

డిగ్రీ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ : 1997లో సూర్యలక్ష్మీ డిగ్రీ కళాశాల ఫిజికల్ డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టి డిసెంబర్ 31వ తేదీ వరకు కొనసాగారు.

ఎన్‌ఎస్‌ఎస్, ఎన్‌సీసీ బాధ్యతలు : ఒక వైపు కళాశాలలో ఫిజికల్ డైరెక్టర్‌గా కొనసాగుతూనే మరో వైపు ఎన్‌సీసీ అధికారిగా రెండేళ్ల పాటు బాధ్యతలు నిర్వర్తించారు. ఆ తర్వాత ఎన్‌ఎస్‌ఎస్ అధికారిగా బాధ్యతలు చేపట్టి గ్రా మాలను దత్తత తీసుకొని పలు సేవా కార్యక్రమాలను నిర్వర్తించారు. అంతేగాక కళాశాలలో ఎంతో కీలకమైన అకాడమిక్ అండ్ ఎగ్జామినేషన్ సెల్ కో ఆర్డినేటర్‌గా విధులు నిర్వర్తించిన అనుభవం కూడా ఉంది.

యూనివర్సిటీ కోచ్, మేనేజర్‌గా : సూర్యలక్ష్మీ డిగ్రీ కళాశాలలో సత్యభాస్కర్‌రెడ్డి సేవలను గుర్తించిన యూనివర్సిటీ ప్రతి ఏడాది జాతీయ స్థాయిలో జరిగే యూనివర్సిటీ పోటీలకు కోచ్‌గా, మేనేజర్‌గా ఎంపిక చేస్తూ వస్తుంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తరపున ఉస్మానియా యూనివర్సిటీ కోచ్‌గా, మేనేజర్‌గా పనిచేశాడు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత కోచ్‌గా, మేనేజర్‌గా పాలమూరు యూనివర్సిటీ తరుపున ప్రతి ఏడాది పది నుంచి పదిహేను మంది విద్యార్థులను వివిధ రాష్ట్రాలలో జరిగే పోటీలకు క్రీడా కారులను తీసుకెళ్లి ఆటలు ఆడిస్తున్నాడు. ఇప్పటి వరకు ఆయన మధ్యప్రదేశ్‌లోని భూపాల్ యూనివర్సిటీ, తమిళనాడులోని చెన్నై యూని వర్సిటీ, వీట్ యూనివర్సిటీ, సత్యభామ యూనివర్సిటీలతో పాటు పంజాబ్‌లోని పాటియాల యూనివర్సిటీ, ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు సమీపంలో గల నాగార్జున యూనివర్సిటీ, గ్వాలియర్‌లోని జేఎన్ యూని వర్సిటీలలో జరిగిన ఆల్ ఇండియా నేషనల్ యూనివర్సిటీ టోర్నమెంట్ పోటీలకు కోచ్‌గా, మేనేజర్‌గా బాధ్యతలు నిర్వహించాడు.

రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే ఫిజికల్ ఎడ్యుకేషన్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ న్యాయ నిర్ణేతగా ఎనిమిది సంవత్సరాలుగా విధులు చేపడుతున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నాగార్జునసాగర్, గచ్చిబౌళిలో, వరంగల్‌లో జరిగిన ఫిజికల్ ఎడ్యుకేషన్ కామన్ ఎంట్రన్స్ టెస్టుకు న్యాయనిర్ణేతగా వ్యవహరించాడు.



ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు చేపట్టిన సత్యభాస్కర్‌రెడ్డి

కుటుంబ నేపథ్యం

పేరు : డాక్టర్ సత్యభాస్కర్‌రెడ్డి బీఎస్సీ (ఎంపీఎస్), ఎంఫిల్, పీహెచ్‌డీ
పుట్టిన తేదీ : 05.04.1970
సొంత గ్రామం : జక్లేరు, మక్తల్ తాలుకా
తల్లిదండ్రులు : మణెమ్మ – నర్సిరెడ్డి
భార్య : మంజుల
కుమారులు : సునిత్ కుమార్‌రెడ్డి, ప్రణవ్‌సాయి రెడ్డి

విద్యాభ్యాసం

1 నుంచి పదవ తరగతి : బేసిక్ ప్రాక్టిసింగ్ హైస్కూల్ (మహబూబ్‌నగర్)

ఇంటర్ విద్య

ఎంవీఎస్ కళాశాల (మహబూబ్‌నగర్)
డిగ్రీ : 1989 నుంచి 1992 వరకు సూర్యలక్ష్మీ డిగ్రీ కళాశాల (నారాయణపేట)
బీపీఈడీ : ఉస్మానియా యూనివర్సిటీ
ఎంపీఈడీ : ఎస్‌వీ యూనివర్సిటీ
ఎంఫిల్ : నాగార్జున యూనివర్సిటీ, గుంటూరు
పీహెచ్‌డీ : జేఎన్‌టీయూ

ప్రిన్సిపాల్‌గా..

సూర్యలక్ష్మీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌గా జనవరి 1వ తేదీ నుంచి బాధ్యతలు చేపట్టారు.

ఉన్నత స్థాయిలో స్థిరపడిన విద్యార్థులు

తన శిష్యరికంలో క్రీడల్లో రాణించిన ఎంతో మంది కళాశాల విద్యార్థులు నేడు ఉన్నత స్థాయిలో స్థిరపడ్డారు. కేవలం స్పోర్ట్ కోటా మీదనే ఎంతో మంది విద్యార్థులు యూనివర్సిటీల్లో సీట్లు సంపాదించారు. ఇటీవల సూర్యలక్ష్మీ డిగ్రీ కళాశాలలో డిగ్రీ పూర్తి చేసుకున్న తిమ్మప్ప అనే విద్యార్థి కెమిస్ట్రీలో, అరుణ్ అనే విద్యార్థి బాటనీలో, సునీల్ అనే విద్యార్థి హిస్టరీలో ఉస్మానియా యూనివర్సిటీలో పీజీ సీటు సంపాదించారు. వెంకటేష్ అనే విద్యార్థి మహాత్మాగాంధీ యూనివర్సిటీలో స్పోర్ట్స్ కోటాలో తెలుగులో పీజీ సీటు సంపాదించడమేగాక ఇటీవల కానిస్టేబుల్‌గా ఎంపికయ్యారు. కళాశాలలో చదివిన కొల్లూరు వెంకట్‌రెడ్డి స్పోర్ట్స్ కోటాలో ఎస్‌ఐగా ఎంపికై నేడు సైబరాబాద్ ఎస్‌ఐగా విధులు నిర్వహిస్తున్నాడు. అదే విధంగా అంకిళ్లకు చెందిన కృష్ణ స్పోర్ట్స్ కోటాలో ఎస్‌ఐగా ఎంపికై ప్రస్తుతం శంషాబాద్ ఎస్‌ఐగా విధులు చేపడుతున్నాడు. వారితో పాటు వందల మంది సూర్యలక్ష్మీ డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రభుత్వ పీఈటీలుగా విధులు నిర్వహిస్తున్నారు. 2004లో నిర్వహించిన డీఎస్సీలో స్పోర్ట్ కోటాలో జిల్లా వ్యాప్తంగా 32 మంది ఎంపికైతే అందులో 16 మంది నారాయణపేట సూర్యలక్ష్మీ డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థులు ఉండడం విశేషం. అంతేగాక 1, 10, 15 ర్యాంకులు కూడా కళాశాల విద్యార్థులు దక్కించుకోవడం జరిగింది. వారందరిని ఉత్తమ క్రీడాకారులుగా తీర్చిదిద్దిన ఘనత సత్యభాస్కర్‌రెడ్డికే దక్కిందని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు.



ఉత్తమ సేవలకు లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ అవార్డు అందుకుంటున్న సత్యభాస్కర్‌రెడ్డి (ఫైల్)

నిరుద్యోగుల్లో.. చిగురిస్తున్న ఆశలు

- టీఆర్‌టీ శిక్షణతో ఉద్యోగంపై ఆశలు
- టీఆర్‌టీ శిక్షణ ఒక వరం
- ప్రభుత్వ చేయూత అదుర్స్
- టీఆర్‌ఎస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు
- ఉద్యోగమే లక్ష్యంగా శిక్షణ
- నిర్వహకుడు కుమార్



టీఆర్‌టీ ఉచిత శిక్షణ నిర్వహిస్తున్న దృశ్యం

కోస్గి : సమైక్య రాష్ట్రంలో ప్రభుత్వ కొలువుల కోసం నానాతంటాలు పడ్డారు. నిరుద్యోగ యువతకు చేయూతనిచ్చేందుకు టీఆర్‌ఎస్ ప్రభుత్వం తరుపున ఎమ్మెల్సీ నరేందర్‌రెడ్డి కృషి చేస్తున్నారు. సొంత ఖర్చులతో ఉచిత టీఆర్‌టీ శిక్షణను నిర్వహించడం అభినందనీయమని నిరుద్యోగులు కొనియాడుతున్నారు. ఈ నెల 26న కోస్గి పట్టణంలోని పాలిటెక్నిక్ కళాశాలలో ఆరోగ్య శాఖ మంత్రి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా టీఆర్‌టీ ఉచిత శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన విషయం పాఠకులకు తెలిసిందే. కొడంగల్ నియోజకవర్గంలోని కోస్గి, కొడంగల్, దౌల్తాబాద్, మద్దూరు, బొంరాస్‌పేట మండలాలకు చెందిన ఉపాధ్యాయ శిక్షణను పూర్తి చేసుకున్న నిరుద్యోగులకు ఈ ఉచిత శిక్షణ ఓ చక్కటి వరంలా మారింది. తెలంగాణ ప్రభుత్వం వచ్చాక రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ లక్షకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తామని ఇచ్చిన హామీ మేరకు నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించేందుకు చేస్తున్న ఈ ప్రయత్నం నిరుద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపుతూ ఆశలు రేకెత్తిస్తుందని పలువురు నిరుద్యోగులు పేర్కొన్నారు. ఇప్పటికే టీఆర్‌టీ శిక్షణ కోసం నిరుద్యోగులు పెద్ద సంఖ్యలో హైదరాబాద్, మహబూబ్‌నగర్, కర్నూల్ జిల్లా అవనిగడ్డ లాంటి సుదూర ప్రాంతాలకు వెళ్లి తమ స్నేహితులు శిక్షణ పొందుతున్నారని పలువురు శిక్షణకు వచ్చిన నిరుద్యోగులు తెలిపారు. ఒక్కొక్క వ్యక్తి ఈ శిక్షణ కోసం కనీసం రూ.30వేలకు పైగా చెల్లిస్తూ తమ ఇళ్లకు, కుటుంబాలకు దూరంగా ఉంటూ శిక్షణను పూర్తి చేసుకుంటున్నారని తెలిపారు. చాలా మంది ఆర్థిక భారాన్ని మోయలేక శిక్షణలు పొందలేక, జీవితంపై విరక్తి కలిగి చేసేదిలేక తమ ఇళ్లవద్దే ఉంటున్నారు. ఇలాంటి తరుణంలో ఆశాకిరణంలా టీఆర్‌ఎస్ ప్రభుత్వం తరుపున ఎమ్మెల్సీ నరేందర్‌రెడ్డి దాతృత్వంతో కోస్గి పట్టణంలో ఈ శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం విశేషం. ఎలాంటి పరిధిలు లేకుండా అపరిమిత సంఖ్యలో ఉపాధ్యాయ శిక్షణ పొందిన నిరుద్యోగులందరికీ టీఆర్‌టీ శిక్షణతో పాటు మెటీరియల్, ఉచిత భోజన సౌకర్యాలను సహితం కల్పిస్తూ శిక్షణను ఇవ్వడం తమకు వరంలా మారిందని శిక్షణకు వచ్చిన పలువురు మహిళలు పేర్కొన్నారు. శిక్షణకు వచ్చిన ఒక్కొక్క నిరుద్యోగికి దాదాపు రూ.30వేలకు పైగా ఆర్థిక భారం తగ్గిందని ఆనందం వ్యక్తం చేశారు.

టీఆర్‌ఎస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు


తెలంగాణ ప్రభుత్వం నిరుద్యోగులకు చేయూతనిచ్చేందుకు లక్షకు పైగా ఉద్యోగాలను భర్తీ చేసే ప్రక్రియను వేగవంతం చేసింది. ఈ క్రమంలో నియోజకవర్గంలో నిరుద్యోగులకు ఉచిత టీఆర్‌టీ శిక్షణ ఇవ్వడంపై ఉపాధ్యాయ నిరుద్యోగులు ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఉద్యోగ లక్ష్యంగా శిక్షణ

కొడంగల్ నియోజకవర్గంలోని ఐదు మండలాలకు చెందిన నిరుద్యోగ ఉపాధ్యాయ శిక్షణ కోసం వచ్చే నిరుద్యోగ అభ్యర్థులకు ఉద్యోగం సంపాదించే విధంగా హైదరాబాద్‌కు చెందిన పీజేఆర్ అకాడమీ కృషి చేస్తోంది. 15 మంది అధ్యాపకులతో టీఆర్‌టీ పోటీ పరీక్షల్లో పాల్గొనే వివిధ పాఠ్యాంశాలకు సంబంధించిన అంశాలను బోధించేందుకు ఏర్పాటు చేశారు. పాఠ్యాంశాలకు సంబంధించిన టీఆర్‌టీ పరీక్ష మెటీరియల్‌ను ప్రత్యేకంగా తయారు చేసి శిక్షణకు వచ్చిన వారికి ఉచితంగా అందిస్తారు. ఉదయం 9.30 నుంచి సాయంత్రం 5.30గంటల వరకు ఈ శిక్షణ తరగతులు కొనసాగుతున్నాయి. ఇప్పటికే 150 మంది నిరుద్యోగులు శిక్షణలో చేరారు. ఈ ప్రాంతానికి చెందిన నిరుద్యోగులు ఇంకా వచ్చి చేరినా అభ్యంతరం లేదు. శిక్షణ పొందే వారు ప్రారంభ తరగతుల నుంచి చివరి రోజు వరకు హాజరయితే చక్కటి ఫలితం ఉంటుంది.




ఈ శిక్షణ ఓ వరం..
నియోజకవర్గ స్థాయిలో టీఆర్‌టీ ఉచిత శిక్షణ కేంద్రాన్ని అందరికీ అనువుగా ఉండేందుకు కోస్గి పట్టణంలో ఏర్పాటు చేయడం అభినందనీయం. నాలాంటి నిరుద్యోగులకు ఈ శిక్షణ ఎంతో దోహద పడుతుంది. ఇప్పటికే నా స్నేహితులంతా చాలా మంది శిక్షణ కోసం వెళ్లిపోయారు. నేను ఆర్థిక పరిస్థితి బాగాలేక ఇంటివద్దే ఉన్నాను. ఈ క్రమంలో ఉచిత శిక్షణ ఇవ్వడం నాకు చక్కటి అవకాశం ఏర్పడింది.
- కృష్ణవేణి, నీటూరు



శిక్షణ చాలా బాగుంది..
నాలాంటి వారికి, గ్రామీణ ప్రాంతాలలో ఉండే వారికి ఈ ఉచిత శిక్షణ చాలా బాగా ఉపయోగపడుతుంది. రాబోయే రోజుల్లో ఇలాంటి శిక్షణలు ప్రతి మండల కేంద్రంలో ఏర్పాటు చేస్తే మారు మూల పల్లెల్లో ఉంటు న్న నిరుద్యోగులకు మరింత ఉపయోగకరంగా ఉంటుంది.
- శ్రీనివాస్‌రెడ్డి, గండీడ్



పేద విద్యార్థులకు ప్రయోజనం
ఇళ్ల వద్దే ఉంటూ ఇంటి పనులు చూస్తూ కుటుంబ భారాన్ని మోసే పేద విద్యార్థులకు ఈ శిక్షణ ఎంతో ప్రయోజనకరం. ఆర్థిక స్థోమత లేని వారికి ఉచిత శిక్షణ చాలా బాగుంది.
- కృష్ణయ్య, గుండుమాల్



వివాహితులకు వరం..
పెళ్లైన భార్య, భర్త, పిల్లలతో కుటుంబ భారాన్ని మోస్తున్న నిరుద్యోగ వివాహితులకు ఈ ఉచిత శిక్షణ మరింత దోహదపడుతుంది. ఆర్థిక భారంతో కుటుంబ సమస్యలను పరిష్కరించుకోలేక ఇబ్బందులు పడుతున్న మాలాంటి వారికి ఈ శిక్షణ జీవంపోసినట్లుగా అయ్యింది. ఉద్యోగంపై ఆశలు సన్నగిల్లిన మాకు ఉచిత శిక్షణ మళ్లీ ఉద్యోగం, ఆత్మస్థైర్యాన్ని పెంపొందించింది.
- రాజేశ్వరి, కోస్గి

సర్కారు విద్యార్థులకు.. జియో సేవలు

- కంప్యూటర్, విద్యుత్ సౌకర్యాలున్న పాఠశాలలో వైఫై సేవలు..
- వివరాలను సేకరించే పనిలో విద్యాశాఖ అధికారులు



మహబూబ్‌నగర్ విద్యావిభాగం : ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వం దశల వారీగా చర్యలు తీసుకుంటున్నది. ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు సన్న బియ్యం భోజనం, ఉచిత పాఠ్య పుస్తకాలు, ఏకరూప దుస్తులను సరఫరా చేస్తున్న ప్రభుత్వం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ద్వారా సర్కారు పాఠశాలల విద్యార్థులకు అత్యున్నత రీతిలో విద్యను అందించేందుకు చర్యలు తీసుకుంటున్నది. ఇందులో భాగంగా పలు పాఠశాలల్లో డిజిటల్ తరగతులను జిల్లా అధికారులు ప్రారంభించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన సేవలు అందిస్తున్న జియోఫోన్ సంస్థ సేవలను ప్రభుత్వ పాఠశాలలకు ఉపయోగించుకునేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈ మేరకు విద్యాశాఖ అధికారులకు పాఠశాలల వివరాలను సేకరించాలని రాష్ట్ర విద్యాశాఖ అధికారులు ఆదేశాలు జారీచేశారు. ఇప్పటికే జియో ఫోన్ సిమ్‌కార్డులను రాష్ట్ర అధికారులు ఆయా జిల్లా మండలాల అధికారులకు సరఫరా చేసి పాఠశాలల పర్యవేక్షణ, వివరాల సేకరణకు వినియోగిస్తున్నారు. ఇప్పుడు ఈ సేవలను విద్యార్థులకు కూడా వినియోగించడంతో ఎన్నో ప్రయోజనాలు కలగనున్నాయి.

పాఠశాలల ఎంపిక ఇలా..

జిల్లాలో మొత్తం 220కు పైగా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలున్నాయి. వాటిలో విద్యార్థుల సంఖ్య, విద్యుత్, కంప్యూటర్లు, డిజిటల్ తరగతులు నిర్వహిస్తున్న పాఠశాలల వివరాలను గుర్తించి 'జియో' ద్వారా సేవలు అందించేందుకు పాఠశాలలను ఎంపిక చేస్తారు. ఇందుకు సంబంధించిన వివరాలను జిల్లా విద్యాశాఖాధికారులు ఇప్పటికే సేకరించే పనిలో ఉన్నారు. దాదాపుగా 100 నుంచి 120 పాఠశాలల వరకు జియో సేవలు అందే అవకాశాలున్నట్లుగా అధికారులు అభిప్రాయ పడుతున్నారు. వీటికి ఇంటర్నెట్ సౌకర్యాన్ని కల్పించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

తగ్గనున్న ఆర్థిక భారం

పాఠశాలల్లో జియో సేవలు అందుబాటులోకి రానున్న నేపథ్యంలో పాఠశాలలకు, విద్యార్థులకు ఆర్థికభారం తగ్గనుంది. పాఠశాలలో విద్యార్థుల నమోదు, చైల్డ్ ఇన్ఫో, ఆధార్ నమోదు వంటి సౌకర్యాలు లేక విద్యార్థులు, ఉపాధ్యాయులు కంప్యూటర్ సెంటర్లను ఆశ్రయించాల్సి వచ్చేది. దీనివల్ల విద్యార్థులు, అధ్యాపకులు, తల్లిదండ్రులు పలుమార్లు ఇబ్బందులకు గురి కావాల్సి వచ్చేది. జియో సేవలు అందుబాటులోకి రానున్న నేపథ్యంలో ఈ సమస్యలను సులభంగా అధిగమించేందుకు అవకాశాలు ఏర్పడుతాయి. ప్రత్యేకించి విద్యార్థుల నిరంతర సమగ్ర మూల్యాంకానానికి సంబంధించిన వివరాలు, నమోదు చాలా మంది విద్యార్థులు, తల్లిదండ్రులకు ఇబ్బంది కరంగా ఉండేది. వీటికి సంబంధిచిన వివరాలను తమ పాఠశాలలో ఇంటర్నెట్ నుండి పొందే అవకాశాలు ఉన్నాయి.

ఉపాధ్యాయుల కొరత కనిపించదు

జియో సేవలు అందుబాటులోకి వస్తే పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత కూడా కనిపించదు. ఇంటర్నెట్ ద్వారా విద్యార్థులకు సంబంధించిన పాఠ్యాంశాలనే కాకుండా ఆ పాఠానికి సంబంధించిన అనేక అంశాలను కూడా తెలుసుకోవడానికి అవకాశాలు ఏర్పడుతాయి. పాఠ్యాంశానికి సంబంధించి ఏమాత్రం సందేహాలు వచ్చినా వాటిని నివృత్తి చేసుకునేలా అవకాశాలు కూడా ఉంటాయి. వీటిలో విద్యార్థులకు అదనపు జ్ఞానాన్ని, ప్రపంచ ప్రజల జీవన విధానాలతోపాటు మరెన్నో వివరాలను తెలుసుకోవడానికి అవకాశాలు ఉంటాయి.

పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి

- గ్రామాల్లో డంపింగ్ యార్డులు..
- రూ.6కోట్ల నిధులు మంజూరు
- క్షేత్రస్థాయిలో మందకోడిగా పనులు..

మహబూబ్‌నగర్ రూరల్ : గ్రామాల్లో పారిశుద్ధ్యంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. అందుకు జిల్లాలోని 468 గ్రామ పంచాయతీలకు 392 డంపింగ్ యార్డులు మంజూరు చేయడంతో పాటు రూ.6కోట్ల నిధులను ప్రభుత్వం విడుదల చేసింది. జిల్లాలోని అన్ని గ్రామాల్లో తప్పనిసరిగా డంపింగ్ యార్డులను నిర్మించాలని ప్రభుత్వం అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. అయినప్పటికీ కొన్ని మండలాల అధికారుల నిర్లక్ష్యం కారణంగా 392 మంజూరైతే ఇప్పటికీ 45 గ్రామాలలో పూర్తి చేశారు. 116 యార్డులు నిర్మాణ దశలో ఉన్నాయి. మిగతా 200 పైచిలుకు నిర్మాణాలు ఇంకా మొదలు పెట్టలేదు. కొన్ని మండలాల్లో పనుల విషయంపై గ్రామసభలలో చర్చ కూడా చేయలేదు. స్వచ్ఛతకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధిక ప్రాధాన్యతను ఇస్తూ నిధులు కేటాయిస్తున్నప్పటికీ పనులు మాత్రం నత్తనడకన సాగుతున్నాయి. ఇటీవల కలెక్టర్ రొనాల్డ్‌రోస్ 50 గ్రామాల ప్రజాప్రతినిధులు, అధికారులతో స్వచ్ఛతపై ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి అన్ని గ్రామాల్లో డంపింగ్ యార్డులు నిర్మించాలని సూచించారు. అందుకు గ్రామసభలు ఏర్పాటు చేయడంతో పాటు ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు.



గ్రామాల్లో డంపింగ్ యార్డు

స్థలం సమస్య అధికారుల సమన్వయ లోపమే..


కొద్ది రోజులుగా రెవెన్యూ అధికారులు భూ రికార్డుల ప్రక్షాళనలో బిజీగా ఉన్నారు. సర్వే పూర్తి అయిన తర్వాత అధికారులను గ్రామాలకు పిలిస్తే ఒక్క రోజులో గ్రామంలోని ప్రభుత్వ భూమిని డంపింగ్ యార్డు కోసం స్థలం చూపుతారు. పంచాయతీ అధికారులకు రెవెన్యూ అధికారులను అడగకుండా జాప్యం చేస్తున్నారు. స్థల సమస్య ఉందంటూ కాలయాపన చేస్తున్నారు.

ఇలాగే ఉంటే స్వచ్ఛత సాధించేది ఎలా?

గ్రామాల్లో స్వచ్ఛత కోసం ప్రభుత్వం నిధుల కేటాయిస్తున్నా.. అధికారుల నిర్లక్ష్యం కారణంగా స్వచ్ఛతకు దూరంగా ఉంటున్నాయి. ఇప్పటికైనా అధికారులు ప్రత్యేక దృష్టి సారించి డంపింగ్ యార్డుల నిర్మాణం వేగవంతం చేయాలి. నిధులు పూర్తి స్థాయిలో వినియోగించుకుని గ్రామాల స్వచ్ఛతకు కృషి చేయాలి. అప్పుడే గ్రామాలలో ప్రభుత్వం ఆశించిన స్వచ్ఛ గ్రామాలు ఆవిష్కృతమవుతాయి.



వేగవంతం చేస్తాం..
రెవెన్యూఅధికారులు భూ రికార్డుల ప్రక్షాళనలో ఉండడం వల్ల కొంత ఆలస్యం జరగడం నిజమే. ఉన్నతాధికారుల వీసీలో వేగవంతం చేయాలని ఆదేశించారు. గ్రామాల వారీగా అధికారులతో మాట్లాడి వేగవంతం చేస్తాం. నిర్మాణాల అవశ్యకత అత్యవసరం. వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తాం. పని చేయని అధికారులపై చర్యలు తీసుకుంటాం.
- డీఆర్‌డీవో పీడీ ఆనంద్ కుమార్



మున్సిపాల్టీలో డంపింగ్ యార్డు

ఇక్కడే చదివా.. ఇక్కడే ప్రిన్సిపాల్‌నయ్యా..

■ ఎస్‌ఎల్‌డీసీ మూడో ప్రిన్సిపాల్ బాధ్యతలు చేపట్టిన సత్యభాస్కర్‌రెడ్డి

'ఎక్కడో పుట్టి, ఎక్కడో పెరిగి.. ఏ చదువులమ్మ ఒడిలో చదివాడో..నేడు అదే చదువులమ్మ ఒడికి సంరక్షకుడయ్యాడు.. నారాయణపేట సూర్యలక్ష్మీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు చేపట్టాడు.. ఆయనే సత్యభాస్కర్‌రెడ్డి..' నమస్తే తెలంగాణతో సత్యభాస్కర్‌రెడ్డి పలు విషయాలు వెల్లడించారు.

నారాయణపేట, నమస్తే తెలంగాణ : సరిగ్గా 27 ఏళ్ల క్రితం ఆ కళాశాలలో అందరి మాదిరిగా సత్యభాస్కర్‌రెడ్డి కూడా ఓ విద్యార్థి. ఆయనలో ఉన్న పట్టుదల, క్రమశిక్షణ సరిగ్గా 27 ఏళ్ల తర్వాత నేడు అదే కళాశాలకు ప్రిన్సిపాల్ అయ్యేలా చేసింది. విద్యార్థి దశ నుంచే ఒక వైపు చదువుల్లో రాణిస్తూ మరోవైపు క్రీడాకారుడిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు. చిన్ననాటి నుంచి ఆయనకు క్రీడలపై ఉన్న మోజు చివరకు క్రీడోపాధ్యాయుడిని చేసింది. ఇలా క్రీడోపాధ్యాయుడిగా 22 ఏళ్ల సర్వీసులో ఎంతో మంది శిష్యులను ప్రత్యక్షంగా అర్జునుడిగా.. మరెంతో మందిని పరోక్షంగా ఏకలవ్యుడిలా తీర్చిదిద్దాడు. కేవలం వారిని క్రీడాకారులుగా తీర్చిదిద్దడమే కాకుండా తాను పయనించిన మాదిరిగానే విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరుకోవాలనే ధ్యేయంతో ఉత్తమ క్రీడాకారులుగా మార్చాడు. క్రీడారంగం రిజర్వేషన్‌పై వందలాది మంది విద్యార్థులు నేడు ఎస్‌ఐలుగా, క్రీడోపాధ్యాయులుగా జీవితంలో స్థిరపడ్డారు. ఎంతో మంది స్పోర్ట్స్ కోటాలో యూనివర్సిటీలలో సీట్లు సంపాదించి ఉన్నత చదువులు అభ్యసించారు. కేవలం కళాశాల ఫిజికల్ డైరెక్టర్‌గానే కాకుండా కళాశాలలోని ఎన్‌సీసీ, ఎన్‌ఎస్‌ఎస్, అకాడమిక్ అండ్ ఎగ్జామినేషన్ సెల్, ఎన్ఐఎస్ కో ఆర్డినేటర్ బాధ్యతలు చేపట్టి సమర్థవంతమైన సేవలను అందించి అందరి చేత శభాష్ అనిపించుకున్నాడు. ఆయన చేసిన సేవలు, చదువు కలిసి రావడంతో నేడు అదే కళాశాలకు ప్రిన్సిపల్‌గా బాధ్యతలు చేపట్టారు.

జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక

కళాశాలలో చదువుతున్న రోజుల్లో వివిధ అథ్లెటిక్ పోటీల్లో రాణించాడు. ముఖ్యంగా లాంగ్ రన్‌లో ఆయన చూపిన ప్రతిభకు ఏకంగా జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ఇంటర్ యూనివర్సిటీలో కబడ్డీ పోటీల్లో పా ల్గొన్నాడు. ఎస్వీ యూనివర్సిటీలో చదువుతున్న రోజుల్లో షటిల్ క్రీడలో తన ప్రతిభ కనబరిచి యూనివర్సిటీ స్థాయిలో బహుమతులు అందుకున్నాడు.

ఉద్యోగం

జూనియర్ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ : మొదట సూర్యలక్ష్మీ జూనియర్ కళాశాల ఫిజికల్ డైరెక్టర్‌గా 1995లో బాధ్యతలు చేపట్టి రెండేళ్లు విధులు నిర్వహించాడు.

డిగ్రీ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ : 1997లో సూర్యలక్ష్మీ డిగ్రీ కళాశాల ఫిజికల్ డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టి డిసెంబర్ 31వ తేదీ వరకు కొనసాగారు.

ఎన్‌ఎస్‌ఎస్, ఎన్‌సీసీ బాధ్యతలు : ఒక వైపు కళాశాలలో ఫిజికల్ డైరెక్టర్‌గా కొనసాగుతూనే మరో వైపు ఎన్‌సీసీ అధికారిగా రెండేళ్ల పాటు బాధ్యతలు నిర్వర్తించారు. ఆ తర్వాత ఎన్‌ఎస్‌ఎస్ అధికారిగా బాధ్యతలు చేపట్టి గ్రా మాలను దత్తత తీసుకొని పలు సేవా కార్యక్రమాలను నిర్వర్తించారు. అంతేగాక కళాశాలలో ఎంతో కీలకమైన అకాడమిక్ అండ్ ఎగ్జామినేషన్ సెల్ కో ఆర్డినేటర్‌గా విధులు నిర్వర్తించిన అనుభవం కూడా ఉంది.

యూనివర్సిటీ కోచ్, మేనేజర్‌గా : సూర్యలక్ష్మీ డిగ్రీ కళాశాలలో సత్యభాస్కర్‌రెడ్డి సేవలను గుర్తించిన యూనివర్సిటీ ప్రతి ఏడాది జాతీయ స్థాయిలో జరిగే యూనివర్సిటీ పోటీలకు కోచ్‌గా, మేనేజర్‌గా ఎంపిక చేస్తూ వస్తుంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తరపున ఉస్మానియా యూనివర్సిటీ కోచ్‌గా, మేనేజర్‌గా పనిచేశాడు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత కోచ్‌గా, మేనేజర్‌గా పాలమూరు యూనివర్సిటీ తరుపున ప్రతి ఏడాది పది నుంచి పదిహేను మంది విద్యార్థులను వివిధ రాష్ట్రాలలో జరిగే పోటీలకు క్రీడా కారులను తీసుకెళ్లి ఆటలు ఆడిస్తున్నాడు. ఇప్పటి వరకు ఆయన మధ్యప్రదేశ్‌లోని భూపాల్ యూనివర్సిటీ, తమిళనాడులోని చెన్నై యూని వర్సిటీ, వీట్ యూనివర్సిటీ, సత్యభామ యూనివర్సిటీలతో పాటు పంజాబ్‌లోని పాటియాల యూనివర్సిటీ, ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు సమీపంలో గల నాగార్జున యూనివర్సిటీ, గ్వాలియర్‌లోని జేఎన్ యూని వర్సిటీలలో జరిగిన ఆల్ ఇండియా నేషనల్ యూనివర్సిటీ టోర్నమెంట్ పోటీలకు కోచ్‌గా, మేనేజర్‌గా బాధ్యతలు నిర్వహించాడు.

రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే ఫిజికల్ ఎడ్యుకేషన్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ న్యాయ నిర్ణేతగా ఎనిమిది సంవత్సరాలుగా విధులు చేపడుతున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నాగార్జునసాగర్, గచ్చిబౌళిలో, వరంగల్‌లో జరిగిన ఫిజికల్ ఎడ్యుకేషన్ కామన్ ఎంట్రన్స్ టెస్టుకు న్యాయనిర్ణేతగా వ్యవహరించాడు.

ప్రిన్సిపాల్‌గా..

సూర్యలక్ష్మీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌గా జనవరి 1వ తేదీ నుంచి బాధ్యతలు చేపట్టారు.

ఉన్నత స్థాయిలో స్థిరపడిన విద్యార్థులు

తన శిష్యరికంలో క్రీడల్లో రాణించిన ఎంతో మంది కళాశాల విద్యార్థులు నేడు ఉన్నత స్థాయిలో స్థిరపడ్డారు. కేవలం స్పోర్ట్ కోటా మీదనే ఎంతో మంది విద్యార్థులు యూనివర్సిటీల్లో సీట్లు సంపాదించారు. ఇటీవల సూర్యలక్ష్మీ డిగ్రీ కళాశాలలో డిగ్రీ పూర్తి చేసుకున్న తిమ్మప్ప అనే విద్యార్థి కెమిస్ట్రీలో, అరుణ్ అనే విద్యార్థి బాటనీలో, సునీల్ అనే విద్యార్థి హిస్టరీలో ఉస్మానియా యూనివర్సిటీలో పీజీ సీటు సంపాదించారు. వెంకటేష్ అనే విద్యార్థి మహాత్మాగాంధీ యూనివర్సిటీలో స్పోర్ట్స్ కోటాలో తెలుగులో పీజీ సీటు సంపాదించడమేగాక ఇటీవల కానిస్టేబుల్‌గా ఎంపికయ్యారు. కళాశాలలో చదివిన కొల్లూరు వెంకట్‌రెడ్డి స్పోర్ట్స్ కోటాలో ఎస్ఐగా ఎంపికై నేడు సైబరాబాద్ ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్నాడు. అదే విధంగా అంకిళ్లకు చెందిన కృష్ణ స్పోర్ట్స్ కోటాలో ఎస్ఐగా ఎంపికై ప్రస్తుతం శంషాబాద్ ఎస్ఐగా విధులు చేపడుతున్నాడు. వారితో పాటు వందల మంది సూర్యలక్ష్మీ డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రభుత్వ పీఈటీలుగా విధులు నిర్వహిస్తున్నారు. 2004లో నిర్వహించిన డీఎస్సీలో స్పోర్ట్ కోటాలో జిల్లా వ్యాప్తంగా 32 మంది ఎంపికైతే అందులో 16 మంది నారాయణపేట సూర్యలక్ష్మీ డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థులు ఉండడం విశేషం. అంతేగాక 1, 10, 15 ర్యాంకులు కూడా కళాశాల విద్యార్థులు దక్కించుకోవడం జరిగింది. వారందరిని ఉత్తమ క్రీడాకారులుగా తీర్చిదిద్దిన ఘనత సత్యభాస్కర్‌రెడ్డికే దక్కిందని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు.



ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు చేపట్టిన సత్యభాస్కర్‌రెడ్డి

కుటుంబ నేపథ్యం

పేరు : డాక్టర్ సత్యభాస్కర్‌రెడ్డి
బీఎస్సీ (ఎంపీఎస్), ఎంఫీల్, పీహెచ్‌డీ
పుట్టిన తేదీ : 05.04.1970
సొంత గ్రామం : జక్లేరు, మక్తల్ తాలుకా
తల్లిదండ్రులు : మణెమ్మ – నర్సిరెడ్డి
భార్య : మంజుల
కుమారులు : సునిత్ కుమార్‌రెడ్డి, ప్రణవ్‌సాయి రెడ్డి

విద్యాభ్యాసం

1 నుంచి పదవ తరగతి : బేసిక్ ప్రాక్టిసింగ్ హైస్కూల్ (మహబూబ్‌నగర్)

ఇంటర్ విద్య

ఎంవీఎస్ కళాశాల (మహబూబ్‌నగర్)
డిగ్రీ : 1989 నుంచి 1992 వరకు సూర్యలక్ష్మీ డిగ్రీ కళాశాల (నారాయణపేట)
బీపీఈడీ : ఉస్మానియా యూనివర్సిటీ
ఎంపీఈడీ : ఎస్వీ యూనివర్సిటీ
ఎంఫీల్ : నాగార్జున యూనివర్సిటీ, గుంటూరు
పీహెచ్‌డీ : జేఎన్‌టీయూ



ఉత్తమ సేవలకు లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ అవార్డు అందుకుంటున్న సత్యభాస్కర్‌రెడ్డి(ఫైల్)

నిరుద్యోగుల్లో.. చిగురిస్తున్న ఆశలు


- టీఆర్‌టీ శిక్షణతో ఉద్యోగంపై ఆశలు
- టీఆర్‌టీ శిక్షణ ఒక వరం
- ప్రభుత్వ చేయూత అదుర్స్
- టీఆర్‌ఎస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు
- ఉద్యోగమే లక్ష్యంగా శిక్షణ
- నిర్వహకుడు కుమార్



ఈ శిక్షణ ఓ వరం..

నియోజకవర్గ స్థాయిలో టీఆర్‌టీ ఉచిత శిక్షణ కేంద్రాన్ని అందరికీ అనువుగా ఉండేందుకు కోస్గి పట్టణంలో ఏర్పాటు చేయడం అభినందనీయం. నాలాంటి నిరుద్యోగులకు ఈ శిక్షణ ఎంతో దోహద పడుతుంది. ఇప్పటికే నా స్నేహితులంతా చాలా మంది శిక్షణ కోసం వెళ్లిపోయారు. నేను ఆర్థిక పరిస్థితి బాగాలేక ఇంటివద్దే ఉన్నా ను. ఈ క్రమంలో ఉచిత శిక్షణ ఇవ్వడం నాకు చక్కటి అవకాశం ఏర్పడింది.

- కృష్ణవేణి, నీటూరు



శిక్షణ చాలా బాగుంది..

నాలాంటి వారికి, గ్రామీణ ప్రాంతాలలో ఉండే వారికి ఈ ఉచిత శిక్షణ చాలా బాగా ఉపయోగపడుతుంది. రాబోయే రోజుల్లో ఇలాంటి శిక్షణలు ప్రతి మండల కేంద్రంలో ఏర్పాటు చేస్తే మారు మూల పల్లెల్లో ఉంటు న్న నిరుద్యోగులకు మరింత ఉపయోగకరంగా ఉంటుంది.


- శ్రీనివాస్‌రెడ్డి, గండీడ్



పేద విద్యార్థులకు ప్రయోజనం

ఇళ్ల వద్దే ఉంటూ ఇంటి పనులు చూస్తూ కుటుంబ భారాన్ని మోసే పేద విద్యార్థులకు ఈ శిక్షణ ఎంతో ప్రయోజనకరం. ఆర్థిక స్థోమత లేని వారికి ఉచిత శిక్షణ చాలా బాగుంది.

- కృష్ణయ్య, గుండుమాల్



వివాహితులకు వరం..

పెళ్లైన భార్య, భర్త, పిల్లలతో కుటుంబ భారాన్ని మోస్తున్న నిరుద్యోగ వివాహితులకు ఈ ఉచిత శిక్షణ మరింత దోహదపడుతుంది. ఆర్థిక భారంతో కుటుంబ సమస్యలను పరిష్కరించుకోలేక ఇబ్బందులు పడుతున్న మాలాంటి వారికి ఈ శిక్షణ జీవంపోసినట్లుగా అ య్యింది. ఉద్యోగంపై ఆశలు సన్నగిల్లిన మాకు ఉచిత శిక్షణ మళ్లీ ఉద్యోగం, ఆత్మస్థైర్యాన్ని పెంపొందించింది.

- రాజేశ్వరి, కోస్గి



టీఆర్‌టీ ఉచిత శిక్షణ నిర్వహిస్తున్న దృశ్యం

కోస్గి : సమైక్య రాష్ట్రంలో ప్రభుత్వ కొలువుల కోసం నానాతంటాలు పడ్డారు. నిరుద్యోగ యువతకు చేయూతనిచ్చేందుకు టీఆర్‌ఎస్ ప్రభుత్వం తరుపున ఎమ్మెల్సీ నరేందర్‌రెడ్డి కృషి చేస్తున్నారు. సొంత ఖర్చులతో ఉచిత టీఆర్‌టీ శిక్షణను నిర్వహించడం అభినందనీయమని నిరుద్యోగులు కొనియాడుతున్నారు. ఈ నెల 26న కోస్గి పట్టణంలోని పాలిటెక్నిక్ కళాశాలలో ఆరోగ్య శాఖ మంత్రి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా టీఆర్‌టీ ఉచిత శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన విషయం పాఠకులకు తెలిసిందే. కొడంగల్ నియోజకవర్గంలోని కోస్గి, కొడంగల్, దౌల్తాబాద్, మద్దూరు, బొంరాస్‌పేట మండలాలకు చెందిన ఉపాధ్యాయ శిక్షణను పూర్తి చేసుకున్న నిరుద్యోగులకు ఈ ఉచిత శిక్షణ ఓ చక్కటి వరంలా మారింది. తెలంగాణ ప్రభుత్వం వచ్చాక రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ లక్షకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తామని ఇచ్చిన హామీ మేరకు నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించేందుకు చేస్తున్న ఈ ప్రయత్నం నిరుద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపుతూ ఆశలు రేకెత్తిస్తుందని పలువురు నిరుద్యోగులు పేర్కొన్నారు. ఇప్పటికే టీఆర్‌టీ శిక్షణ కోసం నిరుద్యోగులు పెద్ద సంఖ్యలో హైదరాబాద్, మహబూబ్‌నగర్, కర్నూల్ జిల్లా అవనిగడ్డ లాంటి సుదూర ప్రాంతాలకు వెళ్లి తమ స్నేహితులు శిక్షణ పొందుతున్నారని పలువురు శిక్షణకు వచ్చిన నిరుద్యోగులు తెలిపారు. ఒక్కొక్క వ్యక్తి ఈ శిక్షణ కోసం కనీసం రూ.30వేలకు పైగా చెల్లిస్తూ తమ ఇళ్లకు, కుటుంబాలకు దూరంగా ఉంటూ శిక్షణను పూర్తి చేసుకుంటున్నారని తెలిపారు. చాలా మంది ఆర్థిక భారాన్ని మోయలేక శిక్షణలు పొందలేక, జీవితంపై విరక్తి కలిగి చేసేదిలేక తమ ఇళ్లవద్దే ఉంటున్నారు. ఇలాంటి తరుణంలో ఆశాకిరణంలా టీఆర్‌ఎస్ ప్రభుత్వం తరుపున ఎమ్మెల్సీ నరేందర్‌రెడ్డి దాతృత్వంతో కోస్గి పట్టణంలో ఈ శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం విశేషం. ఎలాంటి పరిధిలు లేకుండా అపరిమిత సంఖ్యలో ఉపాధ్యాయ శిక్షణ పొందిన నిరుద్యోగులందరికీ టీఆర్‌టీ శిక్షణతో పాటు మెటీరియల్, ఉచిత భోజన సౌకర్యాలను సహితం కల్పిస్తూ శిక్షణను ఇవ్వడం తమకు వరంలా మారిందని శిక్షణకు వచ్చిన పలువురు మహిళలు పేర్కొన్నారు. శిక్షణకు వచ్చిన ఒక్కొక్క నిరుద్యోగికి దాదాపు రూ.30వేలకు పైగా ఆర్థిక భారం తగ్గిందని ఆనందం వ్యక్తం చేశారు.

టీఆర్‌ఎస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు

తెలంగాణ ప్రభుత్వం నిరుద్యోగులకు చేయూతనిచ్చేందుకు లక్షకు పైగా ఉద్యోగాలను భర్తీ చేసే ప్రక్రియను వేగవంతం చేసింది. ఈ క్రమంలో నియోజకవర్గంలో నిరుద్యోగులకు ఉచిత టీఆర్‌టీ శిక్షణ ఇవ్వడంపై ఉపాధ్యాయ నిరుద్యోగులు ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఉద్యోగ లక్ష్యంగా శిక్షణ

కొడంగల్ నియోజకవర్గంలోని ఐదు మండలాలకు చెందిన నిరుద్యోగ ఉపాధ్యాయ శిక్షణ కోసం వచ్చే నిరుద్యోగ అభ్యర్థులకు ఉద్యోగం సంపాదించే విధంగా హైదరాబాద్‌కు చెందిన పీజేఆర్ అకాడమీ కృషి చేస్తోంది. 15 మంది అధ్యాపకులతో టీఆర్‌టీ పోటీ పరీక్షల్లో పాల్గొనే వివిధ పాఠ్యాంశాలకు సంబంధించిన అంశాలను బోధించేందుకు ఏర్పాటు చేశారు. పాఠ్యాంశాలకు సంబంధించిన టీఆర్‌టీ పరీక్ష మెటీరియల్‌ను ప్రత్యేకంగా తయారు చేసి శిక్షణకు వచ్చిన వారికి ఉచితంగా అందిస్తారు. ఉదయం 9.30 నుంచి సాయంత్రం 5.30గంటల వరకు ఈ శిక్షణ తరగతులు కొనసాగుతున్నాయి. ఇప్పటికే 150 మంది నిరుద్యోగులు శిక్షణలో చేరారు. ఈ ప్రాంతానికి చెందిన నిరుద్యోగులు ఇంకా వచ్చి చేరినా అభ్యంతరం లేదు. శిక్షణ పొందే వారు ప్రారంభ తరగతుల నుంచి చివరి రోజు వరకు హాజరయితే చక్కటి ఫలితం ఉంటుంది.



సర్కారు విద్యార్థులకు.. జియో సేవలు

- కంప్యూటర్, విద్యుత్ సౌకర్యాలున్న పాఠశాలలో వైఫై సేవలు..
- వివరాలను సేకరించే పనిలో విద్యాశాఖ అధికారులు

మహబూబ్‌నగర్ విద్యావిభాగం : ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వం దశల వారీగా చర్యలు తీసుకుంటున్నది. ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు సన్న బియ్యం భోజనం, ఉచిత పాఠ్య పుస్తకాలు, ఏకరూప దుస్తులను సరఫరా చేస్తున్న ప్రభుత్వం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ద్వారా సర్కారు పాఠశాలల విద్యార్థులకు అత్యున్నత రీతిలో విద్యను అందించేందుకు చర్యలు తీసుకుంటున్నది. ఇందులో భాగంగా పలు పాఠశాలల్లో డిజిటల్ తరగతులను జిల్లా అధికారులు ప్రారంభించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన సేవలు అందిస్తున్న జియోఫోన్ సంస్థ సేవలను ప్రభుత్వ పాఠశాలలకు ఉపయోగించుకునేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈ మేరకు విద్యాశాఖ అధికారులకు పాఠశాలల వివరాలను సేకరించాలని రాష్ట్ర విద్యశాఖ అధికారులు ఆదేశాలు జారీచేశారు. ఇప్పటికే జియో ఫోన్ సిమ్‌కార్డులను రాష్ట్ర అధికారులు ఆయా జిల్లా మండలాల అధికారులకు సరఫరా చేసి పాఠశాలల పర్యవేక్షణ, వివరాల సేకరణకు వినియోగిస్తున్నారు. ఇప్పుడు ఈ సేవలను విద్యార్థులకు కూడా వినియోగించడంతో ఎన్నో ప్రయోజనాలు కలగనున్నాయి.

పాఠశాలల ఎంపిక ఇలా..

జిల్లాలో మొత్తం 220కు పైగా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలున్నాయి. వాటిలో విద్యార్థుల సంఖ్య, విద్యుత్, కంప్యూటర్లు, డిజిటల్ తరగతులు నిర్వహిస్తున్న పాఠశాలల వివరాలను గుర్తించి 'జియో' ద్వారా సేవలు అందించేందుకు పాఠశాలలను ఎంపిక చేస్తారు. ఇందుకు సంబంధించిన వివరాలను జిల్లా విద్యాశాఖాధికారులు ఇప్పటికే సేకరించే పనిలో ఉన్నారు. దాదాపుగా 100 నుంచి 120 పాఠశాలల వరకు జియో సేవలు అందే అవకాశాలున్నట్లుగా అధికారులు అభిప్రాయ పడుతున్నారు. వీటికి ఇంటర్నెట్ సౌకర్యాన్ని కల్పించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

తగ్గనున్న ఆర్థిక భారం

పాఠశాలల్లో జియో సేవలు అందుబాటులోకి రానున్న నేపథ్యంలో పాఠశాలలకు, విద్యార్థులకు ఆర్థికభారం తగ్గనుంది. పాఠశాలలో విద్యార్థుల నమోదు, చైల్డ్ ఇన్‌ఫో, ఆధార్ నమోదు వంటి సౌకర్యాలు లేక విద్యార్థులు, ఉపాధ్యాయులు కంప్యూటర్ సెంటర్లను ఆశ్రయించాల్సి వచ్చేది. దీనివల్ల విద్యార్థులు, అధ్యాపకులు, తల్లిదండ్రులు పలుమార్లు ఇబ్బందులకు గురి కావాల్సి వచ్చేది. జియో సేవలు అందుబాటులోకి రానున్న నేపథ్యంలో ఈ సమస్యలను సులభంగా అధిగమించేందుకు అవకాశాలు ఏర్పడుతాయి. ప్రత్యేకించి విద్యార్థుల నిరంతర సమగ్ర మూల్యాంకాననానికి సంబంధించిన వివరాలు, నమోదు చాలా మంది విద్యార్థులు, తల్లిదండ్రులకు ఇబ్బంది కరంగా ఉండేది. వీటికి సంబంధిచిన వివరాలను తమ పాఠశాలలో ఇంటర్నెట్ నుండి పొందే అవకాశాలు ఉన్నాయి.

ఉపాధ్యాయుల కొరత కనిపించదు

జియో సేవలు అందుబాటులోకి వస్తే పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత కూడా కనిపించదు. ఇంటర్నెట్ ద్వారా విద్యార్థులకు సంబంధించిన పాఠ్యాంశాలనే కాకుండా ఆ పాఠానికి సంబంధించిన అనేక అంశాలను కూడా తెలుసుకోవడానికి అవకాశాలు ఏర్పడుతాయి. పాఠ్యాంశానికి సంబంధించి ఏమాత్రం సందేహాలు వచ్చినా వాటిని నివృత్తి చేసుకునేలా అవకాశాలు కూడా ఉంటాయి. వీటిలో విద్యార్థులకు అదనపు జ్ఞానాన్ని, ప్రపంచ ప్రజల జీవన విధానాలతోపాటు మరెన్నో వివరాలను తెలుసుకోవడానికి అవకాశాలు ఉంటాయి.

పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి

- గ్రామాల్లో డంపింగ్ యార్డులు..
- రూ.6కోట్ల నిధులు మంజూరు
- క్షేత్రస్థాయిలో మందకోడిగా పనులు..

మహబూబ్‌నగర్ రూరల్ : గ్రామాల్లో పారిశుద్ధ్యంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. అందుకు జిల్లాలోని 468 గ్రామ పంచాయతీలకు 392 డంపింగ్ యార్డులు మంజూరు చేయడంతో పాటు రూ.6కోట్ల నిధులను ప్రభుత్వం విడుదల చేసింది. జిల్లాలోని అన్ని గ్రామాల్లో తప్పనిసరిగా డంపింగ్ యార్డులను నిర్మించాలని ప్రభుత్వం అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. అయినప్పటికీ కొన్ని మండలాల అధికారుల నిర్లక్ష్యం కారణంగా 392 మంజూరైతే ఇప్పటికీ 45 గ్రామాలలో పూర్తి చేశారు. 116 యార్డులు నిర్మాణ దశలో ఉన్నాయి. మిగతా 200 పైచిలుకు నిర్మాణాలు ఇంకా మొదలు పెట్టలేదు. కొన్ని మండలాల్లో పనుల విషయంపై గ్రామసభలలో చర్చ కూడా చేయలేదు. స్వచ్ఛతకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధిక ప్రాధాన్యతను ఇస్తూ నిధులు కేటాయిస్తున్నప్పటికీ పనులు మాత్రం నత్తనడకన సాగుతున్నాయి. ఇటీవల కలెక్టర్ రొనాల్డ్‌రోస్ 50 గ్రామాల ప్రజాప్రతినిధులు, అధికారులతో స్వచ్ఛతపై ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి అన్ని గ్రామాల్లో డంపింగ్ యార్డులు నిర్మించాలని సూచించారు. అందుకు గ్రామసభలు ఏర్పాటు చేయడంతో పాటు ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు.




గ్రామాల్లో డంపింగ్ యార్డు

స్థలం సమస్య అధికారుల సమన్వయ లోపమే..

కొద్ది రోజులుగా రెవెన్యూ అధికారులు భూ రికార్డుల ప్రక్షాళనలో బిజీగా ఉన్నారు. సర్వే పూర్తి అయిన తర్వాత అధికారులను గ్రామాలకు పిలిస్తే ఒక్క రోజులో గ్రామంలోని ప్రభుత్వ భూమిని డంపింగ్ యార్డు కోసం స్థలం చూపుతారు. పంచాయతీ అధికారులకు రెవెన్యూ అధికారులను అడగకుండా జాప్యం చేస్తున్నారు. స్థల సమస్య ఉందంటూ కాలయాపన చేస్తున్నారు.

ఇలాగే ఉంటే స్వచ్ఛత సాధించేది ఎలా?


గ్రామాల్లో స్వచ్ఛత కోసం ప్రభుత్వం నిధుల కేటాయిస్తున్నా.. అధికారుల నిర్లక్ష్యం కారణంగా స్వచ్ఛతకు దూరంగా ఉంటున్నాయి. ఇప్పటికైనా అధికారులు ప్రత్యేక దృష్టి సారించి డంపింగ్ యార్డుల నిర్మాణం వేగవంతం చేయాలి. నిధులు పూర్తి స్థాయిలో వినియోగించుకుని గ్రామాల స్వచ్ఛతకు కృషి చేయాలి. అప్పుడే గ్రామాలలో ప్రభుత్వం ఆశించిన స్వచ్ఛ గ్రామాలు ఆవిష్కృతమవుతాయి.



వేగవంతం చేస్తాం..

రెవెన్యూఅధికారులు భూ రికార్డుల ప్రక్షాళనలో ఉండడం వల్ల కొంత ఆలస్యం జరగడం నిజమే. ఉన్నతాధికారుల వీసీలో వేగవంతం చేయాలని ఆదేశించారు. గ్రామాల వారీగా అధికారులతో మాట్లాడి వేగవంతం చేస్తాం. నిర్మాణాల అవశ్యకత అత్యవసరం. వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తాం. పని చేయని అధికారులపై చర్యలు తీసుకుంటాం.

- డీఆర్‌డీవో పీడీ ఆనంద్ కుమార్



మున్సిపాల్టీలో డంపింగ్ యార్డు

17. సర్కారియా కమిషన్

✔ కేంద్రప్రభుత్వం 1983, జూన్ 9న రంజిత్‌సింగ్ సర్కారియా ఆధ్వర్యంలో ఒక ఉన్నతస్థాయి కమిషన్‌ను ఏర్పాటు చేసింది. కేంద్ర, రాష్ర్టాల మధ్య సంబంధాల పునఃపరిశీలన దీని ముఖ్య ఉద్దేశం. ఈ కమిషన్ తన నివేదికను 230 సిఫారసులతో 1987, అక్టోబర్ 27న సమర్పించింది.

18. ఆర్థిక సంఘం

✔ 280, 281 అధికరణలు ఆర్థిక సంఘం గురించి వివరిస్తున్నాయి. ప్రతి ఐదేండ్లకోసారి రాష్ట్రపతి ఆర్థిక సంఘాన్ని ఏర్పాటు చేస్తారు. ఇది కేంద్ర, రాష్ర్టాల మధ్య ఆదాయ వనరుల పంపిణీ విషయంలో రాష్ట్రపతికి తగిన సిఫారసులు చేస్తుంది.

19. అంతర్రాష్ట్ర మండలి

✔ నిబంధన 263 ప్రకారం అంతర్రాష్ట్ర మండలి ఏర్పాటయ్యింది. దీన్ని 1990, మే 28న రాష్ట్రపతి ఏర్పాటు చేశారు. రాష్ర్టాల మధ్య సమన్వయం లేదా సమానత్వం సాధించడం దీని లక్ష్యం.

20. నీతి ఆయోగం


✔ ప్రణాళిక సంఘాన్ని రద్దుచేసి దాని స్థానంలో 'నీతి ఆయోగ్' (NITI Ayog- National Institution of Transforming India Ayog)ను 2015, జనవరి 1 నుంచి అమల్లోకి తెచ్చారు. పేదరిక నిర్మూలన, అసమానతల తొలగింపు దీని లక్ష్యాలు. నీతి ఆయోగ్‌కు చైర్మన్‌గా ప్రధానమంత్రి వ్యవహరిస్తారు.

For Feedback...
vijetha.nt@gmail.com

విజేత

హైకోర్టు నిర్మాణం, విధులను వివరించే అధికరణలు?

2 మార్కుల ప్రశ్నలు-జవాబులు


ధరావత్ సైదులు నాయక్
జూనియర్ లెక్చరర్
పుల్కల్
సంగారెడ్డి జిల్లా

కేంద్రప్రభుత్వం

1. ప్రధాన మంత్రి నియామకం

✔ లోక్‌సభలో మెజారిటీ పార్టీ లేదా గ్రూపు నాయకుడిని ప్రధానమంత్రిగా రాష్ట్రపతి నియమిస్తారు. కేంద్రప్రభుత్వ వాస్తవ కార్యనిర్వహణ అధిపతి ప్రధానమంత్రి.

2. కేంద్ర మంత్రిమండలి నిర్మాణం గురించి రాయండి?

✔ కేంద్ర మంత్రిమండలిలో మూడు రకాల మంత్రులు ఉంటారు.
1) క్యాబినెట్ మంత్రులు
2) డిప్యూటీ మంత్రులు
3) స్టేట్ మంత్రులు

3. మంత్రిమండలి అర్హతలు

✔ మంత్రులుగా నియమితులయ్యేవారు కింది అర్హతలను కలిగి ఉండాలి. అవి..
1) పార్లమెంట్ ఉభయసభల్లో ఒకదానిలో సభ్యత్వం కలిగి ఉండాలి.
2) ఒకవేళ సభ్యత్వం లేనట్లయితే కార్యాలయంలో విధులు చేపట్టిన ఆరునెలల్లోపు పార్లమెంట్ ఉభయ సభల్లో ఏదో ఒకదానికి ఎన్నిక కావాలి.

4. సమష్టి బాధ్యత అంటే ఏమిటి?

✔ పార్లమెంటరీ ప్రభుత్వ లక్షణాల్లో అత్యంత ప్రధానమైనదే సమష్టి బాధ్యత. ఈ నియమాన్ని బ్రిటిష్ రాజ్యాంగం నుంచి స్వీకరించారు. అధికరణ 75(3) ప్రకారం మంత్రిమండలి లోక్‌సభకు సమష్టి బాధ్యత వహిస్తుంది.

5. కోరం అంటే?

✔ సభ సమావేశాల నిర్వహణకు కావాల్సిన కనీస సభ్యుల హాజరు సంఖ్యయే కోరం. అంటే 1/10వ వంతు అని అర్థం. సభలో కోరం ఉంది/లేనిది నిర్ధారించే అధికారం స్పీకర్ లేదా చైర్మన్‌కు ఉంటుంది.

6. సమావేశాలు

✔ పార్లమెంట్ సమావేశాల తేదీ, సమయాలు రాష్ట్రపతి ద్వారా నిర్ణయించబడుతాయి. పార్లమెంట్ ఏడాదికి మూడుసార్లు సమావేశమవుతుంది.
1) ఫిబ్రవరి-మార్చి - బడ్జెట్ సమావేశాలు
2) నవంబర్-డిసెంబర్ - శీతాకాల సమావేశాలు
3) జూలై-ఆగస్టు - వర్షాకాల సమావేశాలు

7. స్పీకర్

✔ స్పీకర్ పదవిని.. బ్రిటిష్ కామన్ సభ స్పీకర్ పదవిని దృష్టిలో ఉంచుకొని ఏర్పాటు చేశారు. లోక్‌సభ సభ్యులు తమలో ఒకరిని స్పీకర్‌గా ఎన్నుకుంటారు. స్పీకర్ గురించి 93-97 అధికరణలు వివరిస్తున్నాయి.

8. రాజ్యసభ నిర్మాణం

✔ నిబంధన 80 రాజ్యసభ ఏర్పాటు గురించి తెలియజేస్తుంది. రాజ్యసభను ఎగువసభ, పెద్దల సభ, శాశ్వత సభ అని అంటారు. దీని గరిష్ఠ సభ్యుల సంఖ్య 250. ప్రస్తుతం 245 మంది సభ్యులు ఉన్నారు.

9. లోక్‌సభ నిర్మాణం

✔ ప్రజల సభ అని పిలిచే లోక్‌సభలో గరిష్ఠంగా 552 మంది సభ్యులు ఉంటారు. ప్రస్తుతం 545 మంది సభ్యులు ఉన్నారు. ఆంగ్లో ఇండియన్ తెగకు చెందిన ఇద్దరిని రాష్ట్రపతి నియమిస్తారు.

10. లోక్‌సభ సభ్యుల అర్హతలు

✔ లోక్‌సభ సభ్యులుగా పోటీచేసే వ్యక్తులు కింద తెలిపిన అర్హతలను కలిగి ఉండాలి.
1) భారత పౌరుడై ఉండాలి.
2) 25 ఏండ్ల వయస్సు పూర్తిచేసుకుని ఉండాలి.
3) పార్లమెంట్ నిర్ణయించిన ఇతర అర్హతలు ఉండాలి.

11. రాజ్యసభ సభ్యుల అర్హతలను తెల్పండి?

1) భారత పౌరసత్వాన్ని కలిగి ఉండాలి.



2) 30 ఏండ్లు నిండి ఉండాలి.
3) పార్లమెంట్ ఎప్పటికప్పుడు నిర్ణయించే ఇతర అర్హతలను కలిగి ఉండాలి.

12. సుప్రీంకోర్టు న్యాయమూర్తుల అర్హతలను గురించి రాయండి?

✔ సుప్రీంకోర్టు న్యాయమూర్తులకు కావాల్సిన అర్హతలు..
1) భారత పౌరుడై ఉండాలి.
2) ఏదైనా హైకోర్టులో ఐదేండ్లు న్యాయమూర్తిగా పనిచేసి ఉండాలి. లేదా
3) ఏదేని హైకోర్టులో పదేండ్లు న్యాయవాదిగా పనిచేసి ఉండాలి.
4) రాష్ట్రపతి దృష్టిలో ప్రముఖ ధర్మశాస్త్రవేత్త అయి ఉండాలి.

13. కోర్ట్ ఆఫ్ రికార్డ్

✔ దేశ అత్యున్నత న్యాయస్థానం కోర్ట్ ఆఫ్ రికార్డ్‌గా పనిచేస్తుంది. అంటే తీర్పులు నమోదు చేయబడి, భద్రపర్చబడతాయి. దీన్నే కోర్ట్ ఆఫ్ రికార్డ్ అంటారు.

INTER SPECIAL
Sr. CIVICS

14. న్యాయ సమీక్షాధికారం అంటే ఏమిటి?

✔ న్యాయసమీక్షాధికారానికి పుట్టినిల్లు అమెరికా దేశం. శాసన సభలు రూపొందించే చట్టాలు రాజ్యాంగానికి వ్యతిరేకంగా ఉంటే అవి చెల్లవని న్యాయస్థానాలు కొట్టివేయడాన్ని న్యాయ సమీక్షాధికారం అంటారు.

15. హైకోర్టు న్యాయమూర్తుల అర్హతలు

✔ హైకోర్టు న్యాయమూర్తులుగా నియమించబడేవారు కింది అర్హతలను కలిగి ఉండాలి.
1) భారత పౌరుడై ఉండాలి.
2) ఏదైనా ఒక న్యాయ కార్యాలయంలో పదేండ్లు పనిచేసి ఉండాలి.
3) ఒకటి లేదా అంతకన్నా ఎక్కువ హైకోర్టుల్లో వరుసగా పదేండ్లు న్యాయవాదిగా పనిచేసి ఉండాలి.

16. హైకోర్టుకు ఉన్న ఏవైనా మూడు పరిపాలన విధులను రాయండి?

1) కింది కోర్టుల సమాచారాన్ని తెప్పించుకోవడం
2) ఒక కేసుని ఒక కోర్టు నుంచి మరో కోర్టుకు బదిలీ చేయడం
3) కింది న్యాయస్థానాలకు సంబంధించిన దస్త్రాలు, రికార్డులను పరిశీలించడం

17. హైకోర్టు

✔ రాష్ట్రస్థాయి న్యాయవ్యవస్థలో హైకోర్టు అత్యున్నతమైనది. 214-231 వరకుగల అధికరణలు హైకోర్టు నిర్మాణం, విధులను గురించి వివరిస్తున్నాయి. ప్రస్తుతం దేశంలో 24 హైకోర్టులు ఉన్నాయి.

రాష్ట్రప్రభుత్వం

1. గవర్నర్ నియామకం గురించి రాయండి?

✔ రాష్ట్రప్రభుత్వ రాజ్యాంగబద్ధమైన అధిపతి గవర్నర్. 155 అధికరణ ప్రకారం గవర్నర్‌ను రాష్ట్రపతి నియమిస్తాడు. ఈ విషయంలో రాష్ట్రపతి ప్రధానమంత్రి సలహాను పాటిస్తారు.

2. గవర్నర్ వివేచనాధికారాలు?

1) ముఖ్యమంత్రిని ఎంపిక చేయడం
2) రాష్ట్ర మంత్రిమండలిని తొలగించడం
3) శాసనసభను రద్దుచేయడం
4) రాష్ట్రపతి పాలన ప్రవేశపెట్టాల్సిందిగా రాష్ట్రపతికి సలహా ఇవ్వడం

3. రాష్ట్ర కార్యనిర్వహణ శాఖ

✔ రాష్ట్రప్రభుత్వ కార్యనిర్వహణ అధికారాలన్నీ గవర్నర్ ఆధీనంలో ఉంటాయి.
1) ముఖ్యమంత్రిని నియమిస్తాడు.
2) ముఖ్యమంత్రి సలహా మేరకు మంత్రులను నియమిస్తాడు.

4. గవర్నర్ శాసనసభా అధికారాలు ఏవేనా రెండు రాయండి.

1) గవర్నర్ శాసనసభను సమావేశపరుస్తాడు. వాయిదా వేస్తాడు. శాసనసభను రద్దు చేస్తాడు.
2) శాసనమండలిలో 1/6వ వంతు సభ్యులను నామినేట్ చేస్తాడు.

5. ముఖ్యమంత్రి

✔ రాజ్యాంగంలోని 163, 164 అధికరణలు ముఖ్యమంత్రి పదవిని గురించి తెలుపుతాయి. 164 అధికరణ ప్రకారం గవర్నర్ రాష్ట్ర శాసన సభలో మెజార్టీ పార్టీ లేదా గ్రూపు నాయకుడిని ముఖ్యమంత్రిగా నియమిస్తాడు.

6. రాష్ట్ర మంత్రిమండలి నిర్మాణం గురించి రాయండి?

1) ముఖ్యమంత్రి 2) క్యాబినెట్ మంత్రులు
3) రాష్ట్రమంత్రులు

7. విధానసభ నిర్మాణాన్ని తెల్పండి?

✔ విధానసభను అసెంబ్లీ అని అంటారు. ప్రతి రాష్ర్టానికి ఒక విధానసభ ఉంటుంది. విధాన సభ సభ్యుల సంఖ్య కనీసం 60, గరిష్ఠంగా 500కు మించరాదు. తెలంగాణ విధానసభ సభ్యుల సంఖ్య 119. విధానసభ సభ్యులను ఎమ్మెల్యేలు అంటారు.

8. విధానసభ సభ్యుల అర్హతల గురించి రాయండి?

✔ విధానసభ సభ్యులుగా పోటీచేసే అభ్యర్థి కింద తెలిపిన అర్హతలను కలిగి ఉండాలి.
1) భారత పౌరుడై ఉండాలి.
2) 25 ఏండ్ల వయస్సు కలిగి ఉండాలి.
3) లాభాన్నిచ్చే పదవిలో ఉండరాదు.
4) పార్లమెంట్ నిర్ణయించే ఇతర అర్హతలను కలిగి ఉండాలి.

నోట్: ఒక వ్యక్తి ఏకకాలంలో పార్లమెంట్ ఉభయసభల్లోనూ లేదా రాష్ట్ర శాసనసభలో సభ్యుడిగా ఉండరాదు.

9. శాసనసభ స్పీకర్

✔ శాసనసభ కార్యకలాపాల నిర్వహణ కోసం విధానసభ సభ్యులు తమలో ఒకరిని స్పీకర్‌గా ఎన్నుకుంటారు. స్పీకర్ సభను హుందాగా నిర్వహిస్తాడు. శాసనసభ తీర్మానం ద్వారా అతడిని తొలగించవచ్చు.

10. శాసనమండలి/విధాన పరిషత్తు

✔ విధాన పరిషత్తు అనేది ఎగువ సభ దేశంలో 7 రాష్ర్టాల్లో విధాన మండలి ఉంది. అవి 1) తెలంగాణ 2) బీహార్ 3) ఉత్తరప్రదేశ్ 4) కర్ణాటక 5) మహారాష్ట్ర 6) ఆంధ్రప్రదేశ్ 7) జమ్ముకశ్మీర్

11. విధాన పరిషత్తు సభ్యుల అర్హతలను తెల్పండి?

1) భారతీయ పౌరసత్వం ఉండాలి.
2) 30 ఏండ్ల వయస్సు నిండి ఉండాలి.
3) పార్లమెంట్ కాలానుగుణంగా నిర్ణయించే ఇతర అర్హతలను కలిగి ఉండాలి.

12. విధాన పరిషత్తు నిర్మాణాన్ని తెల్పండి?

1) 1/3వ వంతు స్థానిక సంస్థల సభ్యులు (ఎంపీటీసీ, జడ్పీటీసీ, కౌన్సిలర్, కార్పొరేటర్)
2) 1/3వ వంతు శాసనసభ్యులు (ఎమ్మెల్యే)
3) 1/12వ వంతు ఉపాధ్యాయులు
4) 1/12వ వంతు పట్టభద్రులు
5) 1/6వ వంతు గవర్నర్ నామినేట్ చేస్తారు.

13. కేంద్ర జాబితాపై ఒక నోట్ రాయండి?

✔ జాతీయ ప్రయోజనాలు కలిగిన అంశాలు కేంద్ర జాబితాలో ఉంటాయి. వీటిపై శాసనాలు రూపొందించే అధికారం పార్లమెంట్‌కు ఉంది. రాజ్యాంగం ప్రారంభంలో ఇవి 97 అంశాలు ఉండేవి. ప్రస్తుతం 99 ఉన్నాయి.
ఉదా: ద్రవ్యం, బ్యాంకింగ్, నాణేలు, రైల్వేలు, తంతి తపాలా మొదలైనవి.

14. రాష్ట్ర జాబితా

✔ ప్రాంతీయ ప్రయోజనాలు కలిగిన అంశాలు రాష్ట్రజాబితాలో ఉంటాయి. వీటిపై శాసనాలను తయారుచేసే అధికారం పార్లమెంట్‌కు, రాష్ట్రశాసనసభలకు ఉంది. ఇవి ప్రారంభంలో 66 అంశాలు ఉండేవి. ప్రస్తుతం 61 ఉన్నాయి.
ఉదా: వ్యవసాయం, పోలీసు, శాంతిభద్రతలు మొదలైనవి.

15. ఉమ్మడి జాబితా

✔ ఉమ్మడి జాబితాను రాజ్యాంగ నిర్మాతలు ఆస్ట్రేలియా రాజ్యాంగం నుంచి స్వీకరించారు. కేంద్ర జాబితా, రాష్ట్ర జాబితాల్లో పేర్కొనని అంశాలు ఉమ్మడి జాబితాలో ఉన్నాయి. వీటిపై శాసనాలు రూపొందించే అధికారం పార్లమెంటుకు, రాష్ట్ర శాసనసభలకు ఉంది.
ఉదా: విద్య, వివాహం, విడాకులు, తూనికలు, కొలతలు మొదలైనవి.

16. అవశిష్ట అంశాలు

✔ అవశిష్ట అంశాలను కెనడా రాజ్యాంగం నుంచి స్వీకరించారు. ఒక అంశం అవశిష్ట అంశమా! కాదా! అని నిర్ధారించే అధికారం సుప్రీంకోర్టుకు ఉంది. వీటిపై పార్లమెంట్‌కు మాత్రమే శాసన అధికారం ఉంది.
ఉదా: అంతరిక్ష యానం.

కలెక్టర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు వెల్లువ

మహబూబ్‌నగర్, నమస్తే తెలంగాణ : జిల్లా కలెక్టర్ రోనాల్డ్ రోస్‌కు మంగళవారం ఉదయం నుంచి వివిధ శాఖల అధికారులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయా శాఖల అధికారులు పూలబోకేలతోపాటు.. మొక్కలను కలెక్టర్‌కు అందజేశారు. శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో గృహనిర్మాణ శాఖ నోడల్ అధికారి రమణారావు, బీసీ సంక్షేమాధికారి విద్యాసాగర్, వ్యవసాయశాఖ జిల్లా అధికారి సుచరిత, హార్టికల్చర్ అధికారి సరోజినీదేవి, ఎస్సీ వెల్ఫేర్ జిల్లా అధికారి విజయ్‌కుమార్‌తోపాటు వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

నేడు కవి సమ్మేళనం

మహబూబ్‌నగర్ సాంస్కృతిక విభాగం : దేశ మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలను పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ డిగ్రీ కళాశాలలో సాయంత్రం 5 గంటల నుంచి కవి సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు టీమాస్ సాహితీ వేదిక జిల్లా చైర్మన్ చరణ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని కవులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

4, 5 తేదీల్లో సైంటిఫిక్ మూవింగ్ గ్లోబ్ ప్రదర్శన

- సైన్స్, సోషల్ అధ్యాపకులకు ఆహ్వానం

మహబూబ్‌నగర్ విద్యావిభాగం : జిల్లా కేంద్రంలోని బీఈడీ కళాశాలలో ఈనెల 4, 5వ తేదీల్లో సైంటిఫిక్ మూవింగ్ గ్లోబ్ ప్రదర్శన ఉంటుందని డీఈవో సోమిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 4న ఉదయం 10 గంటల నుంచి డాక్టర్ సంయుక్త ఆధ్వర్యంలో వివరణాత్మకంగా ఈ ప్రదర్శన ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని ఆయా ప్రభుత్వ పాఠశాలలు, కేజీబీవీ మోడల్ స్కూల్స్‌లలో పనిచేస్తున్న సైన్స్, సోషల్ సబ్జెక్టులకు సంబంధించి ఒక్కొక్క స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయులను పంపాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమానికి హాజరయ్యే అధ్యాపకులు వాణి ఎంటర్‌ప్రైజెస్ పేరున రూ.4760లతో తీసిన చెక్కుతో హాజరు కావాలని ఆయన కోరారు. మొదటి రోజున ఉదయ 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు అడ్డాకుల, బాలానగర్, భూత్పూర్, సీసీ కుంట, దేవరకద్ర, హన్వాడ, గండీడ్,. మహబూబ్‌నగర్ రూరల్ మండలాల ఉపాధ్యాయులు మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జడ్చర్ల, కోయిలకొండ, మహబూబ్‌నగర్ అర్బన్, మిడ్జిల్, మూసాపేట, నవాబ్‌పేట, రాజాపూర్ మండలాలకు సంబంధించిన అధ్యాపకులు హాజరు కావాలని డీఈవో పేర్కొన్నారు. 5న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు దామరగిద్ద, ధన్వాడ, కోస్గి, కృష్ణ, మద్దూరు, మాగనూరు, మక్తల్, మరికల్, నారాయణపేట, నర్వ, ఊట్కూర్ మండలాల అధ్యాపకులు హాజరు కావాలని ఆయన సూచించారు.

నేడు ప్రపంచ మహాసభల సాహితీ సదస్సు

మహబూబ్‌నగర్ సాంస్కృతిక విభాగం : జిల్లా కేంద్రంలోని శ్రీ వాసవీ డిగ్రీ కళాశాలలో బుధవారం ఉదయం 10 గంటలకు ప్రపంచ మహాసభల ప్రత్యేక తెలుగు సాహిత్య సదస్సు నిర్వహిస్తున్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ కొండ స్వామి, అకాడమిక్ డైరెక్టర్ రజినీకాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాల కరస్పాండెంట్ ఒబుగారి శ్రీనివాసయ్య అధ్యక్షతన నిర్వహించే ఈ సదస్సుకు అమెరికా సృజన రంజని పత్రికా సంపాదకులు తాటిపాముల మృత్యుంజయుడు ముఖ్య అతిథిగా హాజరవుతారని, విశిష్ట అతిథులుగా డీఆర్‌వో కొట్ల వెంకటేశ్వర్లు, జాతీయ సాహిత్య పరిషత్ గౌరవ అధ్యక్షులు వల్లపురెడిడ మనోహర్, జాతీయ సాహిత్య పరిషత్‌జిల్లా అధ్యక్షులు పొద్దుటూరి ఎల్లారెడ్డి హాజరవుతున్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి సాహితీవేత్తలు పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు.

గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో..

జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో ప్రపంచ మహాసభలు- ప్రత్యేక తెలుగు సాహిత్య సదస్సును నిర్వహిస్తున్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ జె.సత్యనారాయణరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాలలో మధ్యాహ్నం 2 గంటల నుంచి నిర్వహించే ఈ సదస్సుకు సృజన రంజని పత్రిక సంపాదకులు తాటిపాముల మృత్యుంజయుడు ముఖ్య అతిథిగా హాజరు కానుండగా విశిష్ట అతిథులుగా పొద్దుటూరి ఎల్లారెడ్డి, డాక్టర్ భీంపల్లి శ్రీకాంత్ హాజరవుతారని ఆయన పేర్కొన్నారు.

పాలమూరులో వెల్లివిరిసిన

మతసామరస్యం

- అయ్యప్ప భక్తులకు వావర్ స్వాముల అల్పాహార విందు ఏర్పాటు
- సరికొత్త సంప్రదాయానికి శ్రీకారం
- భారీగా తరలి వచ్చిన ముస్లిం సోదరులు
- ఈ సంప్రదాయం రాష్ట్రానికే మార్గదర్శకం
- అసాధ్యాన్ని సుసాధ్యం చేస్తున్న సర్కారు
- పాలమూరు ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్



అయ్యప్ప ఆలయంలో ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్, అయ్యప్ప భక్తులతో కలిసి పూజల్లో పాల్గొన్న వావర్ స్వాములు(ముస్లింలు)



మాట్లాడుతున్న ఎమ్మెల్యే

స్వాములకు అల్పాహారాన్ని వడ్డిస్తున్న ఎమ్మెల్యే, ముస్లిం సోదరులు

మహబూబ్‌నగర్ సాంస్కృతిక విభాగం : మత సామరస్యానికి పాలమూరు వేదిక అయ్యింది. తరతరాలుగా హిందువులు, ముస్లిం సోదరులకు సంబంధించిన ఉర్సులు, పీర్ల పండుగలు, తదితర వేడుకల్లో భాగం పంచుకున్నప్పటికినీ ముస్లిం సోదరులు మాత్రం ఇతర మతాల వారి పండుగలు, వేడుకలకు నామమాత్రంగానే హాజరయ్యేవారు. ప్రత్యేకించి అయ్యప్ప భక్తుల పట్ల జిల్లాలోనే కాక రాష్ట్ర వ్యాప్తంగా దూరంగా ఉండేవారు. కానీ అయ్యప్ప స్వామి మిత్రుడు, ఓ ముస్లిం అయిన వావర్ స్వామి అని గుర్తించిన ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున తరలి వచ్చి మంగళవారం రాత్రి జిల్లాకేంద్రంలోని రైల్వేస్టేషన్ సమీపంలో ఉన్న అయ్యప్ప స్వామి దేవాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో అయ్యప్ప భక్తులకు అల్పాహారాన్ని ఏర్పాటు చేశారు. వందలాదిగా హాజరైన అయ్యప్ప భక్తులు ఆలయంలో చింటు గురుస్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వావర్ స్వాములు మరోవైపు నియమ నిష్టలతో అల్పాహారాలను ఏర్పాటు చేశారు. పట్టణానికి చెందిన మైనార్టీ నాయకులు రియాసత్ ఖాన్, మక్బూద్ హుస్సేన్, మేరాజ్, జావేద్‌బేగ్ తదితరులు ఈ విందును ఏర్పాటు చేశారు. ఏర్పాటు చేసిన ఈ విందుకు పలువురు ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయంలో అయ్యప్ప భక్తులు, వావర్ స్వాములతో కలిసి ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్, మున్సిపల్ చైర్‌పర్సన్ రాధాఅమర్, తదితరులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్, మైనార్టీ నాయకులు అయ్యప్ప భక్తులకు అల్పాహారాన్ని వడ్డించారు. ఈ సందర్భంగా ముస్లింలు, హిందువులు అన్న తేడా లేకుండా అందరిదీ భగవంతుడి దారే అన్నట్లుగా కార్యక్రమం జరగడంతో అందరిలో నూతన ఉత్సాహం నెలకొన్నది.

అయ్యప్ప స్వామి మిత్రుడు వావర్‌స్వామి : ఎమ్మెల్యే

అల్పాహార విందు సందర్భంగా ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ కోట్లాది మంది భక్తులు కొలిచే అయ్యప్ప స్వామికి మిత్రుడు ముస్లిం అయిన వావర్ స్వామి అన్నారు. అయ్యప్ప భక్తులందరూ వావర్ స్వామిని దర్శించుకొని పేటై తుల్లిని ఆడిన తర్వాతనే అయ్యప్పను దర్శించుకుంటారన్న విషయాన్ని అన్ని మతాల వారు గుర్తించాలన్నారు. తెలంగాణ వస్తే ఏ మొస్తదన్నారు... కానీ వచ్చాక 24 గంటల విద్యుత్, ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలతోపాటు ఇలా మత సామరస్యం వెల్లి విరుస్తుందన్నారు. గతంలో రాజకీయాల కోసం నాయకులు మతాల మధ్య చిచ్చుపెట్టేవారని అన్నారు. ఇప్పుడు ఆ పరిస్థితులు లేవు, అందరికీ ఒకే మతం, ఒకే భావన్న అన్నట్లుగా పాలమూరు ప్రజలు నిరూపించాలని ఆయనన్నారు. అనంతరం మున్సిపల్ చైర్‌పర్సన్ రాధా అమర్ మాట్లాడుతూ పాలమూరులో ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ సమక్షంలో మత సామరస్యం పెంపొందించేలా కార్యక్రమాలను నిర్వహించడం మనందరికీ గర్వకారణమన్నారు. అఖిల భారత అయ్యప్ప సేవా సమాజం రాష్ట్ర అధ్యక్షుడు దేశ్‌పాండే మాట్లాడుతూ ముస్లిం సోదరులు అల్పాహారాన్ని ఏర్పాటు చేసి పూజలలో పాల్గొనడం అభినందనీయమన్నారు. అన్ని మతాల వారు మాలలు ధరించినట్లయితే అయ్యప్ప స్వామికే కాదు, వావర్ స్వామికి కూడా మొక్కు తీర్చుకున్నట్లు అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్‌ఎస్ నాయకులు శివశంకర్, సుదీప్‌రెడ్డి తఖీ, రెహమాన్, అఖిల భారత అయ్యప్ప సేవా సమితి పట్టణ కార్యదర్శి సీమ నరేందర్, రమేష్ పీతటీ, సతీష్, చింతల నారాయణ, వెంకట్రాములు, సురేష్, రవిచందర్‌తోపాటు పలువురు ముస్లిం ప్రముఖులు పాల్గొన్నారు.

స్వచ్ఛత కోసం మరింత కృషి చేయాలి

చైర్‌పర్సన్ రాధాఅమర్



కేక్ కట్ చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ రాధాఅమర్

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ : దేశవ్యాప్తంగా స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా పాలమూరు మున్సిపాల్టీకి మెరుగైన స్థితి కోసం పురపాలికలోని అధికారులు, సిబ్బంది కృషి చేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ రాధాఅమర్ అన్నారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలోని తన ఛాంబర్‌లో నూతన సంవత్సర వేడుకలు చైర్‌పర్సన్ నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్‌చేసి ఉద్యోగుల మధ్య ఆనందంగా గడిపారు. ఉద్యోగులు చైర్‌పర్సన్‌కు పుష్పగుచ్ఛాలు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో కంటే మెరుగైన స్థితికి తీసుకురావాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. పురపాలిక అభివృద్ధి చెందితేనే మనకు మంచి పేరు వస్తుందన్నారు. ఆ దిశగా అందరం కలిసి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈ సత్యనారాయణ, డీఈ బెంజిమెన్, టౌన్ ప్లానింగ్ అధికారి విద్యాసాగర్‌రెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ మైనొద్దీన్, ఉద్యోగులు కృష్ణకుమారి, ప్రతాప్, వజ్రారెడ్డి, కౌన్సిలర్లు ఎం.ఎ.హాదీ, కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే, ఎంపీ కృషితో కమ్యూనిటీ భవనానికి నిధులు

కోయిలకొండ : పేట నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి, ఎంపీ జితేందర్‌రెడ్డి కృషితోనే నాయిబ్రాహ్మణ కమ్యూనిటీ భవనానికి నిధులు మంజూరు అయ్యావని ఆ సంఘం మండల అధ్యక్షుడు కృష్ణయ్య, కోశాధికారి తిరుపతి తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ భవనం కోసం ఎమ్మెల్యే ప్రతిపాదించినందుకే ఎంపీ ద్వారా రూ.9 లక్షలు మంజూరు కావడం జరిగిందన్నారు. నాయిబ్రాహ్మణ సంక్షేమానికి కృషి చేసిన ఎమ్మెల్యే, ఎంపీకి సంఘం తరపున కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో సంఘం నాయకులు గంగాధర్, నాగరాజు, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ సిలిండర్ల పంపిణీ

కోస్గి : కోస్గి పట్టణంలోని మూడో వార్డులో మంగళవారం గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేసినట్లు వార్డు సభ్యుడు బాలేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కట్టెల పొయ్యిపై వంట చేసుకునే 25 కుటుంబాలకు సిలిండర్లను పంపిణీ చేసినట్లు తెలిపారు. దీపం పథకం ద్వారా మంజూరైన ఈ సిలిండర్లను లబ్ధిదారులకు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు పాల్గొన్నారు.

అప్పన్నపల్లి పాఠశాలను తనిఖీ చేసిన డీఈవో

మహబూబ్‌నగర్ విద్యావిభాగం : జిల్లాకేంద్రం అప్పన్నపల్లిలో ఉన్న ప్రభుత్వ ఉన్నత, ప్రాథమికోన్నత పాఠశాలలను మంగళవారం డీఈఓ సోమిరెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు చదవడం, రాయడం, సక్రమంగా రాకపోవ డంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు ఎక్కువ మంది సెలవులో ఉండడం సరికాదని, వీలును బట్టి సెలవుల ను కేటాయించాలని ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. వచ్చేనెలలో మళ్లీ తనిఖీ చేస్తానని ఉపాధ్యాయుల పనితీరు మెరుగు పడడంతోపాటు విద్యార్థులకు చదవడం, రాయడం రావాలని సూచించారు.

నేడు పీయూలో మహనీయుల సంస్మరణ సభ

పాలమూరు యూనివర్సిటీ : పాలమూరు విశ్వ విద్యాలయం విద్యార్థులు బుధవారం మహనీయుల సంస్మరణ సభను నిర్వహిస్తున్నట్లు బీఎస్‌ఎఫ్ పీయూ అధ్యక్షుడు పృథ్వీరాజ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అదేవిధంగా సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలను నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశానికి రాష్ట్ర నాయకులు, ప్రజాకవి గద్దర్, ప్రముఖులు హాజరవుతున్నారని విద్యార్థులు అధికసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

దళిత ఉద్యోగులపై వివక్ష చూపొద్దు

మహబూబ్‌నగర్ తెలంగాణ చౌరస్తా : మహబూబ్‌నగర్ జిల్లాలో పనిచేస్తున్న దళిత ఉపాధ్యాయులపైన డీఈవో సోమిరెడ్డి వివక్షత చూపుతూ సస్పెండ్‌లకు గురిచేస్తున్నారని ఎంఎస్ఎఫ్ రాష్ట్ర ఇన్‌చార్జి టైగర్ జంగయ్య మంగళవారం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఉపాధ్యాయులలో అన్నివర్గాల వారు ఉన్నప్పటికీ దళిత ఉపాధ్యాయులపైనే ఎక్కువగా పర్యవేక్షణ కొనసాగిస్తున్నారని, ఇలాంటి చర్యలకు పాల్పడుతున్న డీఈవో సోమిరెడ్డిపై చర్యలు తీసుకోవాలని వారు కలెక్టర్‌ను కోరారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు కావలి కృష్ణయ్య, నాయకులు మస్తాన్, బి.రాములు, బాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కాన్పు ప్రభుత్వ..

దవాఖానలోనే కావాలి


మాట్లాడుతున్న వైద్యాధికారిణి సునితారెడ్డి

- మండల వైద్యాధికారిణి సునితారెడ్డి

భూత్పూర్: ప్రతికాన్పు ప్రభుత్వ దవాఖానలో అయ్యేలా ఆశ కార్యకర్తలు కృషి చేయాలని మండల వైద్యాధికారిణి సునితారెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశాడేను పురస్కరించుకుని ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆశ కార్యకర్తలు గ్రామాల్లో ప్రజలను ఎప్పటికప్పుడు చైతన్య పరచాలని, గర్భవతుల విషయంలో, జనన మరణాల విషయంలో చురుకుగా పనిచేయాలని తెలిపారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో సీహెవో రామ య్య, పీహెచ్‌ఎన్ చిన్నమ్మ, సూపర్‌వైజర్లు యాదమ్మ, రమేష్, ఏఎన్‌ఎ ంలు, హెల్త్ అసిస్టెంట్లు శ్రీనివాస్, ప్రమోద్, వివిధ గ్రామాల ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నా రు.

సీఎంను కలసిన వాల్యానాయక్


సీఎంకు శుభాకాంక్షలు తెలుపుతున్న వాల్యానాయక్

రాజపూర్: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావును టీఆర్‌ఎస్ రాష్ట్ర సహాయక కార్యదర్శి రామవత్ వాల్యానాయక్ హైదరాబాద్‌లో తన నివాసంలో కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల కోసం నిరంతరం కృషి చేస్తున్న సీఎం కేసీఆర్ సుఖ సంతోషాలతో జీవించాలని ఆయన కోరారు.

జేఎల్‌ఎం అభ్యర్థులకు శిక్షణ

భూత్పూర్: మండల కేంద్రంలోని పాలమూరు ఐటీఐ కళాశాలలో జేఎల్‌ఎం అభ్యర్థులకు ఉచితంగా శిక్షణ ఇస్తున్నట్లు కళాశాల కరస్పాండెంట్ కృష్ణయ్య తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో విద్యుత్ రంగంలో అభ్యర్థులను భర్తీ చేయాలనే ఉద్ధేశంతో పోస్టులను మంజూరు చేసింది. ప్రభుత్వానికి మద్ధతుగా ఉచితంగా శిక్షణ ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

నూతన సంవత్సర వేడుకలు

మిడ్జిల్ : మండల కేంద్రంతో పాటు మండలంలోని వస్పూల, చిల్వేర్, వల్లభరావుపల్లి, బోయిన్‌పల్లి, కొత్తూర్‌తో, వేముల, మసిగుండ్లపల్లి , మల్లాపూర్ ఆయా గ్రామాల్లో, తండాల్లో 2018 నూతన సంవత్సర వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్‌లు కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో, పాఠశాలల్లో నూతన సంవత్సర కేక్‌లను కట్ చేసుకుని పంచిపెట్టుకున్నారు.

విద్యార్థులు స్నేహభావం కలిగుండాలి

చిన్నచింతకుంట: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు ప్రతి ఒక్కరూ స్నేహభావం కలిగి ఉండి ఉన్నత విద్యను అభ్యసించాలని సర్పంచ్ కోటరాములు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ప్రాథమికోన్నత పాఠశాలలో నూతన సంవత్సర వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొని కేక్‌ను కట్‌చేసి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ప్రతి విద్యార్థి ప్రైవేట్ పాఠశాల విద్యార్థులకు ధీటుగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. మంచిగ చదివి తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పేరు నిలబెట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విజయకృష్ణ, ఎర్రన్న, టీఆర్‌ఎస్ నాయకులు స్వామి, కుమ్మరి నారాయణ, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆరెకటిక సంఘం కమిటీ ఎన్నిక

రాజాపూర్: మండల పరిధిలోని రాయపల్లి గ్రామ ఆరెకటిక సంఘం నూతన కమిటీని మండల అధ్యక్షుడు కర్నెకోట కిషన్‌జీ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రమేష్, ప్రధాన కార్యదర్శిగా మైబు, గౌరవ అధ్యక్షుడిగా నాగోజీ, ఉపాధ్యక్షులుగా పెంటజీ, శ్రీను, ప్రచార కార్యదర్శులుగా మహేష్, మల్లేష్, మహిళ కార్యవర్గ సభ్యులుగా యాదమ్మ, మల్లుబాయి, లక్ష్మీబాయిలను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా కిషన్‌జీ మాట్లాడుతూ ఆరెకటికెలు అన్ని రంగాల్లో వెనుకబడ్డారని అందుకు అందరూ ఉన్నత చదువులు చదివి ఆర్థికంగా ఎదగాలన్నారు.

అంబులెన్స్‌లో ఇద్దరు మహిళ లకు ప్రసవాలు


శిశువును కుటుంబ సభ్యులకు అందజేస్తున్న 108 సిబ్బంది

మహబూబ్‌నగర్ క్రైం: 108 అంబులెన్స్‌లో ఇద్దరు మహిళలకు సాధారణ ప్రసవాలు చేసిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించి వివరాలు ఉన్నాయి.. మహబూబ్‌నగర్ మండలంలోని నెమ్లీపూర్‌పూర్ తండాకు చెందిన స్వప్న, హన్వాడ మండలానికి చెందిన మల్లమ్మను వైద్య సేవల నిమిత్తం జనరల్ దవాఖానాకు తీసుకొస్తుండగా, వారికి ప్రసవ నొప్పులు రావడంతో అత్యవసర వైద్య సేవలను ఈఎంటి వెంకటేష్ అందించి ప్రసవం పోశారు. ఆ మహిళల ఇద్దరు సాధరణ ప్రసవం పొంది ఇద్దరు బంగారు తల్లులకు జన్మనిచ్చారు. ప్రస్తుతం వారి పరిస్థితి మెరుగ్గా ఉంది. జనరల్ దవాఖానలో చికిత్స పొందుతున్నారు.

కల్యాణం..కమణీయం


కల్యాణం నిర్వహిస్తున్న పండితులు

దేవరకద్ర, నమస్తే తెలంగాణ: మన్యం కొండ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి సన్నిధిలోని మంగళవారం స్వామివారి కల్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. మంగళవారం పౌర్ణమి సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పూజరులు వేదమంత్రాల మధ్య స్వామి వారి కల్యాణాన్ని ఘనంగా జరిపించారు. జిల్లా నలుమూలల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో దంపతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త ఆలహరి మధుసూదన్‌కుమార్, ఈవో వెంకటచారి, నిత్యనందాచారి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికీ మరుగుదొడ్డిని నిర్మించుకోవాలి

భూత్పూర్: ప్రతి ఇంటికీ మరుగుదొడ్డిని నిర్మించుకోవాలని సర్పంచ్ నాగయ్య కోరారు. మంగళవారం మండలంలోని వెల్కిచర్ల గ్రామంలో మరుగుదొడ్లను నిర్మించుకున్న 30మంది లబ్ధిదారులకు రూ.1లక్షా80వేల చెక్కులను గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మరుగుదొడ్ల నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు డబ్బులను బ్యాంక్‌లో జమచేసినట్లు ఆయన తెలిపారు. త్వరితగతిన మరుగుదొడ్లను నిర్మాంచుకోవాలని కోరారు. మరుగుదొడ్ల నిర్మాణం వలన గ్రామంలో పారిశుద్ధ్యం లోపించదని, అంటువ్యాధులు ప్రబలవని అన్నారు. వందశాతం మరుగుదొడ్ల నిర్మాణం కోసం కృషిచేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గోపి, ఫీల్డ్ అసిస్టెంట్ నారాయణగౌడ్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

తపస్ క్యాలెండర్ ఆవిష్కరణ

మూసాపేట: మండల కేంద్రంలోని ఆదర్శ మహిళా సెంటర్‌లో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) నూతన సంవత్సరం 2018 క్యాలెండర్‌ను మంగళవారం ఎంపీపీ బగ్గి కమలమ్మ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రాజేందర్‌రెడ్డి, ఎంఈవో రాజేశ్వర్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ భాస్కర్‌గౌడ్, ఆ సంఘం జిల్లా నాయకులు కరుణాకర్‌గౌడ్, శోభారాణి, వెంకటస్వామి, రవినాయక్, శ్రీనివాస్, లక్ష్మీకాంత్, నాగవల్లిక, తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత ఆశయాల కోసం కృషి చేయాలి: ఎంపీపీ



కేక్ కట్ చేస్తున్న ఎంపీపీ

భూత్పూర్: మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ఎంపీపీ సత్తూర్‌సుకన్య నారాయణగౌడ్ కేక్‌ను కట్ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నూతన సంవత్సరంలో అందరూ ఉన్నత ఆశయాల కోసం కృషిచేయాలని అన్నారు. కొత్త సంవత్సరాలు వస్తుంటాయి, పోతుంటాయి. కాని మనం చేసిన పనులు ఎల్లకాలం ఉండిపోయేలా ప్రయత్నించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో ఆప్షన్ సభ్యుడు పొనకల్ మహిమూద్, జడ్పీటీసీలు రాచూరి చంద్రమౌళి, రామన్‌గౌడ్, ఎంపీడీవో గోపాల్‌నాయక్, సూపరిండెంట్ వరలక్ష్మీ, ఏఈ సాయిలీల, టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు సత్తూర్‌బస్వరాజ్‌గౌడ్, నాగార్జునరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పనులు వేగవంతం చేయండి

- మినీ ట్యాంక్‌బండ్‌పై జాతీయ నేతల విగ్రహాలు ఏర్పాటు చేయాలి
- స్వామి వారి బ్రహ్మోత్సవాల్లోపు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి
- పంచాయతీరాజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు
- శ్రీవారి సముద్రం పనులు పరిశీలించిన మంత్రి



శ్రీవారి సముద్రం మినీ ట్యాంక్‌బండ్ పనులు పరిశీలిస్తున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

నెట్‌వర్క్ : సింగవట్నంలోని శ్రీవారి సముద్రం రిజర్వాయర్‌ను మినీ ట్యాంక్‌బండ్‌గా తీర్చి దిద్దేందుకు అన్ని విధాలా చర్యలు తీసుకోవాలని పంచాయతీరాజ్, పర్యాటక శాఖాధికారులను మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశించారు. మంగళవారం ఉదయం శ్రీవారి సముద్రం వద్ద జరుగుతున్న మినీ ట్యాంక్‌బండ్ పనులను ఆయ న పరిశీలించారు. ఈ సందర్భంగా సీసీ నిర్మాణ పనులు, స్టేజ్ థియేటర్, కాటేజీల నిర్మాణ పనులకు సంబంధించి తీసుకోవాల్సిన మార్పులపై అధికారులకు పలు సూచనలు చేశారు. అదే విధం గా ట్యాంక్‌బండ్‌పై మహాత్మాగాంధీ, అంబేద్కర్, జ్యోతిరావుపూలేతోపాటు తెలంగాణ తల్లి, ప్రొఫెసర్ జయశంకర్‌సార్ తదితర 20 విగ్రహాలు నెలకొల్పేందుకు వెంటనే మార్కౌట్ ఇచ్చి పది రోజుల్లోనే నెలకొల్పే విధంగా చర్యలు తీసుకోవాలని ఈఈ సుధాకర్‌రెడ్డికి సూచించారు. అదే విధంగా సింగోటం చౌరస్తా నుంచి కొల్లాపూర్ టౌన్ వరకు త్వరలో నిర్మాణం కాబోతున్న ఫోర్‌లైన్ రోడ్డు డివైడర్‌పై కొల్లాపూర్ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించి స్వర్గస్తులైన మాజీ ఎమ్మెల్యేల విగ్రహాలను నెలకొల్పేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని మంత్రి జూపల్లి అధికారులను ఆదేశించారు. సింగవట్నం శ్రీవారి సముద్రం రిజర్వాయర్ కట్టపై 50 అడుగుల కొలతల్లో జాతి నేతల విగ్రహాలను నెలకొల్పి ప్లీనరీ, లైటింగ్ తదితర నిర్మాణాలను వెనువెంటనే చేపట్టాలని, లక్ష్మీనర్సింహస్వామి బ్రహ్మోత్సవాల ఆరంభం రోజే విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమాన్ని చేపట్టేందుకు వీలుగా పనులు చేపట్టాలని ఆదేశించారు. అనంతరం శ్రీవారి సముద్రం నుంచి పొదుగుల గుట్ట వద్ద గల వివిధ చిత్రాలను ఆయన పరిశీలించారు. శ్రీవారి సముద్రంలో పర్యాటకులు విహరించేందుకు గాను అవసరమైన లాంచీలను కూడా ఏర్పాటు చేసే దిశగా చర్యలు చేపడుతామని మంత్రి జూపల్లి పేర్కొన్నారు. అక్కడే ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులతో ఆయన మాట్లాడుతూ సింగవట్నం శ్రీవారి సముద్రం రిజర్వాయర్‌ను పర్యాటక రంగ కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై వాకబ్ చేశారు. అంతకు ముందు ఈఈ సుధాకర్‌రెడ్డి పట్టణంలోని ఎంజేకేఎల్ఐ అతిథి గృహంలో మంత్రిని కలిసి పూలబొకే అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన వెంట జడ్పీటీసీ హన్మంతనాయక్, ఉమ్మడి మండలాధ్యక్షులు రాజేష్, నియోజకవర్గ ప్రత్యేకాధికారి కృష్ణయ్య, మంత్రి రాజకీయ కార్యదర్శి రాజశేఖర్‌రావు, టీఆర్ఎస్ నాయకులు రాజగోపాల్‌యాదవ్, సింగవట్నం గ్రామ నాయకులు లాలి, కృష్ణయ్య, మండల కో ఆప్షన్ మెంబర్ గౌస్, మాజీ ఎంపీటీసీ వేముల వెంకట్ పాల్గొన్నారు.

ప్రజాసంఘాలన్ని సంఘటితం కావాలి

భూత్పూర్: ప్రజాసంఘాలన్ని సంఘటితం కావాలని టీ మాస్ జిల్లా కన్వీనర్ కురుమూర్తి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో టీ మాస్ సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలోని అన్ని కులాలను, వివిధరకాల కార్మిక సంఘాలను కలుపుకొని టీ మాస్ ఏర్పడింది. ఈ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 16వ తేదీనుండి 19వరకు మండల కేంద్రాల్లో దీక్షలను చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. 27వ తేదీన జిల్లా కేంద్రంలో కలెక్టరేట్‌ను ముట్టడిస్తామన్నారు. ఇందుకు జిల్లాలోని ప్రతి గ్రామం నుంచి భారీ సంఖ్యలో తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు శ్రీనివాసులు, నరేందర్, నర్సింహులు, అంజి, ముత్తయ్య, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఆలయంలో ప్రత్యేక పూజలు

మిడ్జిల్: మండలంలోని వెలుగొమ్ముల గ్రామంలో లక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహోత్సవాలలో భాగంగా మంగళవారం మండల వైస్ ఎంపీపీ సుదర్శన్, జిల్లా నాయకులు శ్రీనివాస్ గుప్త, సుధాబాల్‌రెడ్డి, సాయిలు, నరసింహరెడ్డి, అయ్యప్ప ఆలయంలో కమిటీ చైర్మన్ నాగేశ్వర్ గౌడ్ సమక్షంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. బ్రహోత్సవాలలో భాగంగా ప్రజలు, మహిళలు, యువకులు ఆలయంలో అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నూతన సంవత్సరం కావడంతో భక్తులు పెద్ద ఎత్తున దేవాలయాలను సందర్శించారు.

అయుత ధర్మదీక్ష పోస్టర్ విడుదల

ఊట్కూర్ : తెలంగాణ స్టేట్ కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం అయుత ధర్మదీక్ష పోస్టర్‌ను విడుదల చేశారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి తహసీల్దార్ తిరుపతయ్య హాజరయ్యారు. టీఎస్‌సీపీఎస్‌యు మండల అధ్యక్షుడు కోరం గోవర్ధన్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పాలనలో ప్రవేశపెట్టిన కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ద్వారా ఉద్యోగ, ఉపాధ్యాయులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈనెల 7న గజ్వేల్‌లో నిర్వహించనున్న ధర్మదీక్షకు ఉద్యోగులు, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో తరలిరావాలని తెలిపారు. కార్యక్రమంలో టీఎస్‌సీపీఎస్‌యు మండల ప్రధానకార్యదర్శి రాజేశ్‌ఖన్నా, ఆర్ఐ సతీష్‌కుమార్‌రెడ్డి, నయాబ్‌తహసీల్దార్ నాగన్న, బన్నేష్, ఆనంద్, స్వరూప, చంద్రకళ, వెంకటేశ్వరమ్మ పాల్గొన్నారు.

ఎనిమిది మంది బైండోవర్

నారాయణపేట రూరల్: మండల పరిధిలోని బోమ్మన్‌పాడ్ గ్రామంలో ఈనెల 4,5 తేదిలలో కరుకులమ్మ జాతర జరుగనుంది. ఈ జాతర సందర్భంగా గత సంవత్సరం జరిగిన ఘర్షణను దృష్టిలో పెట్టుకొని శాంతి భద్రతకు భంగం వాటిల్లకుండా ఉండేందుకు ముందస్తు చర్యల్లో భాగంగా మంగళవారం గ్రామానికి చెందిన ఎనిమిది మందిని బైండోవర్ చేసినట్లు ఎస్ఐ మధుసూదన్‌గౌడ్ తెలిపారు.

మైనర్లకు ఎస్ఐ కౌన్సెలింగ్

నారాయణపేట టౌన్: మైనర్లు రోడ్లపై వాహనాలు నడుపుతున్నట్లు గుర్తించి వారికి ఎస్ఐ మధుసూదన్‌గౌడ్ స్థానిక పోలీస్‌స్టేషన్‌లో కౌన్సెలింగ్ నిర్వహించారు. ఎస్ఐ నేతృత్వంలో మంగళవారం పట్టణంలో తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా వాహనాలను నడుపుతున్న మైనర్లకు కౌన్సిలింగ్ ఇచ్చి సూచనలు చేశారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు వాహనాలు ఇచ్చి ప్రోత్సహించవద్దని, ప్రమాదాలు జరిగితే ఆ తర్వాత బాధపడేది మీరే అన్న విషయాన్ని గుర్తించుకోవాలన్నారు. ఈ సందర్భంగా నిబంధనలు అతిక్రమించిన వారికి జరిమానాలు విధించారు. పోలీస్ సిబ్బంది శ్యామప్ప, శంకరప్ప, అంబయ్యగౌడ్‌లు పాల్గొన్నారు.

రాష్ట్ర చరిత్రలో నూతన అధ్యాయం

◆ మాజీ ఎంపీ మంద జగన్నాథం



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎంపీ మంద జగన్నాథం

నెట్‌వర్క్ : కొత్త ఏడాదిలో తెలంగాణ రాష్ట్ర చరిత్రలో నూతన అధ్యాయం మొదలైందని, డిసెంబర్ 29 నుంచే రాష్ట్ర వ్యాప్తంగా వ్యవసాయానికి 24 గంటల కరెంట్‌ను సరఫరా చేసి సీఎం కేసీఆర్ చరిత్ర సృష్టించారని మాజీ ఎంపీ మంద జగన్నాథం అన్నారు. మంగళవారం అయిజ నగర పంచాయతీలోని సబ్ మార్కెట్ యార్డులో కందుల కొనుగోలు కేంద్రాన్ని అలంపూర్ టీఆర్ఎస్ ఇన్‌చార్జి మంద శ్రీనాథ్, అలంపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డిలతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మంద జగన్నాథం మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న రాష్ట్రాన్ని సీఎం కేసీఆర్ అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తున్నారన్నారు. రాష్ట్ర విభజన సమయంలో అప్పటి సీఎం కిరణ్‌కుమార్‌రెడ్డి రాష్ట్రం విడిపోతే తెలంగాణ అంధకారంలో ఉంటుందని చెప్పాడని, ఆయన మాటలను సీఎం కేసీఆర్ పటాపంచలు చేస్తూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుతోనే కోట్లాది రూపాయలు వెచ్చించి కరెంట్‌ను సరఫరా చేస్తున్నారన్నారు. నాలుగు రోజులుగా 24 గంటల కరెంట్‌ను ప్రభుత్వం సరఫరా చేస్తుంటే కళ్లు మూసుకున్న ప్రతి పక్షాలు అర్థం మాటలు మాట్లాడుతున్నారని ఎద్దేవ చేశారు. కరెంట్ సరఫరాను ప్రజలు గమనిస్తున్నారని, ప్రతి పక్షాలను ప్రజలు చీదరించుకునే రోజులు వస్తాయన్నారు. రైతులు రాత్రి సమయాల్లో వ్యవసాయానికి నీళ్లు పెట్టేందుకు వెళ్లి ప్రమాదాల బారిన పడి మరణిస్తున్నారని తెలుసుకున్న సీఎం కేసీఆర్ నిరంతర కరెంట్‌ను అందించేందుకు నిర్ణయం తీసుకుని అమలు చేస్తున్నాడన్నారు. నిజాం కాలంలో నిర్మించిన ఆర్డీఎస్ పునరుజ్జీవనానికి తుమ్మిళ్ల ఎత్తిపోతల పథకం చేపట్టాలని పలు మార్లు సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లామన్నారు. ఈ నెల 4న పథకానికి మంత్రి హరీష్‌రావు శంకుస్థాపన చేయాల్సి ఉండగా, అనివార్య కారణాల వల్ల ఈ నెల 8న రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి హరీష్‌రావు శంకుస్థాపన చేయనున్నట్లు ఆయన తెలిపారు. తుమ్మిళ్ల ఎత్తిపోతల పథకంతో అలంపూర్ నియోజకవర్గం సస్యశ్యామలం అవుతుందన్నారు. నియోజక వర్గంలో నాలుగు కేంద్రాలలో కందుల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, రూ.5,450 క్వింటాళ్లు కొనుగోలు చేస్తుందన్నారు. ఈ నెల 7న అయిజ మండలంలోని ఈడిగోని పల్లి గ్రామానికి రాష్ట్ర పశుసంవర్థకశాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ యాదవుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణకు రానున్నట్లు మంద జగన్నాథం తెలిపారు. అంతకుముందు నూతన సంవత్సరం సందర్భంగా కేక్‌కోసి నాయకులకు పంపిణీ చేశారు. ఈ సమావేశంలో నగర పంచాయతీ వైస్ చైర్మన్ నాగన్‌గౌడ్, వడ్డేపల్లి వైస్ ఎంపీపీ శ్రీనివాసులు, లక్ష్మీకాంతారావు, అయ్యన్నగౌడ్, టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

దళిత అమ్మాయిని.. రెండో పెళ్లి చేసుకున్న సర్పంచ్

జడ్చర్ల, నమస్తే తెలంగాణ: మిడ్జిల్ మండలం సింగందొడ్డి సర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్ మంగళవారం సాయంత్రం రెండో పెళ్లి చేసుకున్నాడు. తనకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నప్పటికి గత కాలంగా ప్రేమించిన దళిత కులానికి చెందిన మమతను అదే గ్రామానికి చెందిన సర్పంచ్ గ్రామస్తులు, కులపెద్దలు , పలువురు ప్రజాప్రతినిధుల సమక్షంలో రెండో పెళ్లి చేసుకోవడం స్థానికంగా చర్చనీ యాంశమైంది. శ్రీనివాస్ గౌడు మమతను రహస్యంగా అబార్షన్ చేయించాడనే అనుమానం వచ్చిన మమత కుటుంబ సభ్యులు శ్రీనివాస్‌గౌడ్‌పై మిడ్జిల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. మంగళవారం ఉదయం నుంచి హోటు చేసుకున్న పలు నాటకీయ పరిస్థితుల నడుమ, మండల కేంద్రంలోని వెంకటేశ్వరస్వామి దేవాలయంలో పెళ్లి జరిగిందని పలువురు ప్రజాసంఘాల నాయకులు తెలిపారు. దీంతో సర్పంచ్ తను ప్రేమించిన మమతను ఎట్టకేలకు కుల పెద్దల సమక్షంలో పెళ్లి చేసుకున్నాడు.

జాతీయ స్థాయి పర్వతారోహణ శిబిరానికి ఎంపిక

నారాయణపేట, నమస్తే తెలంగాణ: ఈ నెల 2 నుంచి 13 వరకు అస్సాం రాష్ట్రం దీపొఘుడ్‌లో జరిగే జాతీయ స్థాయి పర్వతారోహణ శిబిరానికి పేట సూర్యలక్ష్మి డిగ్రీ కళాశాలకు చెందిన బీజెడ్‌సీ తృతీయ సంవత్సరం విద్యార్థి ఎన్ కాంతు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా.కే సత్యభాస్కర్‌రెడ్డి, ఎన్‌సీసీ ఆఫీసర్ ఎస్ జైపాల్‌రెడ్డిలు తెలిపారు. జాతీయ స్థాయి శిబిరానికి ఎంపికైన ఎన్‌సీసీ క్యాడెట్‌ను మంగళవారం కళాశాల అధ్యాపక బృందం అభినందించారు.

అథ్లెటిక్స్ పోటీల్లో అధ్యాపకుడి ప్రతిభ

నవాబ్‌పేట: మండల కేంద్రంలోని గీతాంజలి కళాశాల అధ్యాపకుడు బీ క్రిష్టయ్య అథ్లెటిక్స్ పోటీల్లో తన ప్రతిభ చాటి జాతీయ స్థాయికి ఎంపికయ్యాడు. గత నెలలో మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలో జరిగిన తెలంగాణ మాస్టర్ అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొని 10కి.మీ, 5.5 కి.మీ, 1500 మీటర్స్, 400మీటర్స్‌లో తన ప్రతిభ చాటి మూడు గోల్డ్, ఒక సిల్వర్, రెండు బ్రాంజ్ మెడల్స్ సాధించి జిల్లాకు, నవాబ్‌పేట మండలానికి కీర్తి తీసుకువచ్చారు. అలాగే తదుపరి జరిగే జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. జాతీయ జట్టుకు ఎంపిక కావడం పట్ల కళాశాల కరస్పాండెంట్ జహీర్‌అక్తర్, డైరెక్టర్లు విజయ్, భానుప్రకాష్, రాహత్, జ్యోతి తదితరులు అభినందించారు.

సివిల్ సప్లయిలో..

లీక్ వీరులు



హలో.. మేం వస్తున్నాం.. మీరు జాగ్రత్త !

మహబూబ్‌నగర్, నమస్తే తెలంగాణ ప్రతినిధి : జిల్లాలో మిల్లర్ల రాజ్యం సాగుతుందని అధికారులు చేతులెత్తేస్తున్నారు. గ్రామ గ్రామాన పీడీఎస్ బియ్యాన్ని బ్రోకర్లు సేకరించి వాటిని మిల్లర్లకు విక్రయిస్తారు. వారు ఆ బియ్యాన్ని రీసైక్లింగ్ చేసి సన్నబియ్యంగా ఎఫ్‌సీఐకి అందిస్తున్నారు. అక్కడి నుంచి ఆ బియ్యాన్ని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, వసతి గృహాలకు పంపిస్తున్నారనే అనుమానాలు నిజమవుతున్నాయి. అయితే టన్నుల కొద్దీ పీడీఎస్ బియ్యాన్ని మిల్లర్లు ఎలా సేకరిస్తున్నారనే విషయంపై ఇప్పుడు విచారణ మొదలైంది. దీనిలో పలు విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. కొంతమంది సివిల్ సప్లై అధికారులే మిల్లర్లకు సమాచారం ఇస్తున్నట్లుగా గుర్తిస్తున్నారు. దాడుల విషయాన్ని ముందుగానే సంబంధిత మిల్లర్లకు సమాచారం ఇస్తున్నట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గతంలో జరిగిన సంఘటనలు కూడా దానికి బలం చేకూరుస్తున్నాయి. కొద్ది నెలల కిందట ఓ మిల్లులో బస్తాల కొద్దీ పీడీఎస్ బియ్యాన్ని దాచి పెట్టారని, రీసైక్లింగ్ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారని సివిల్ సప్లై అధికారులకు సమాచారం అందింది. కానీ సదరు అధికారులు అంతా రెడీ చేసుకుని తీరా సదరు మిల్లు వద్దకు వెళ్లారు.. కానీ అక్కడ పీడీఎస్ బియ్యం లేకపోవడంతో వెనుదిరిగి వచ్చారు. వాస్తవంగా పీడీఎస్ బియ్యం కొన్ని గంటల కిందట వరకు అక్కడ ఉన్నా.. అధికారులు తనిఖీలకు వస్తున్నారని సదరు మిల్లు యజమానులకు ముందుగానే సమాచారం అందింది. దీంతో అధికారులు తనిఖీలకు వెళ్లే సరికే అంతా ఖాళీ చేశారు.

లీకు వీరులెవ్వరో..?

పౌర సరఫరాల శాఖకు ఇప్పుడు లీకువీరుల బెడద పట్టుకున్నది. సర్కారు మధ్యాహ్న భోజనం, వసతి గృహాలకు సన్న బియ్యం ఇస్తుండటంతో అటు మిల్లర్లకు, ఇటు కొంత మంది అధికారులకు కలిసొస్తున్నది. స్థానికంగా లభ్యమయ్యే

- **అక్రమ నిల్వల సమాచారం ఇస్తే అంతే..**
- **మిల్లర్లకు డిపార్ట్‌మెంట్ నుంచే ఇన్ఫర్మేషన్**
- **సమాచారమిచ్చే అధికారికి నజరానా..**
- **దారి తప్పుతున్న పీడీఎస్ బియ్యం**
- **ఎఫ్‌సీఐకి చేరుతున్న దొడ్డు బియ్యం**
- **బహిరంగ మార్కెట్‌లో బ్లాక్ దందా**

బియ్యాన్ని స్థానిక అవసరాల నేపథ్యంలో వినియోగించుకునే వెసలుబాటు అక్రమార్కులకు లాభాలు తెచ్చి పెడుతున్నది. దీంతో సంబంధిత శాఖల్లో కొంతమంది సిబ్బంది, ద్వితీయ శ్రేణి అధికారులు లీకు వీరులుగా మారుతున్నారు. పలు ప్రాంతాల్లో పని చేసే రెవెన్యూ అధికారులు కూడా మిల్లర్లకు సమాచారం ఇస్తున్నారంటే బియ్యం దందా జోరుగా సాగుతున్నట్లు తెలుస్తున్నది. ప్రధానంగా గ్రామాల్లో పీడీఎస్ బియ్యాన్ని తీసుకువచ్చి మిల్లుల్లో రీసైక్లింగ్ చేస్తున్న నిజం బహిర్గతమైంది. కొంతమంది మిల్లర్లకు ప్రస్తుతం ఇదే ప్రధాన వ్యాపారం. ఎఫ్‌సీఐకి లెవీ కోసం ఇచ్చిన ధాన్యాన్ని పక్కన పెట్టుకుని పీడీఎస్ బియ్యాన్ని రీసైక్లింగ్ చేసి ఎఫ్‌సీఐకి పెడుతున్నారు. అయితే మిల్లుల్లో బియ్యం భారీగా చేరుతున్నట్లు అడపా దడపా సమాచారం ఇస్తూనే ఉన్నారు. సంబంధిత మండల రెవెన్యూ అధికారులకు, సివిల్ సప్లై అధికారులు గ్రామాల్లోని యువకులు సమాచారం చేరవేస్తున్నారు. ఎక్కడ నుంచి.. ఎంత మేరకు.. ఎక్కడి మిల్లుకు.. ఎవరెవరు తీసుకుపోతున్నారంటూ స్పష్టంగా చెబుతున్నారు. కానీ.. ఈ సమాచారం తనిఖీల వరకూ వెళ్లడం లేదు. కొంతమంది అధికారులు ఈ సమాచారం తీసుకుని తిరిగి మిల్లర్లకు జాగ్రత్తలు చెబుతున్నట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మరికొంత మంది అంతా సర్దుకుని.. ఆయా మిల్లులకు తనిఖీలకు వెళ్లేలోపే అక్కడ అంతా సర్దేస్తున్నారు. టన్నులు.. క్వింటాళ్ల కొద్దీ పీడీఎస్ బియ్యాన్ని అధికారులకు దొరక్కుండా దాచి పెడుతున్నారు. దీనికి కూడా చాలా సీక్రెట్ గోదాంలు, సమీపంలోని గ్రామాలు, పట్టణాల్లో ఇళ్లకు ప్రత్యేకంగా అద్దె చెల్లించి దాచి పెడుతున్నట్లు అనుమానం. అంటే అధికారులకు పీడీఎస్ బియ్యం అక్రమ దందాపై సమాచారం రాగానే.. సంబంధిత మిల్లర్లకు ఈ విషయం చేరవేస్తున్నట్లు తెలిసిపోతోంది.

విజిలెన్స్ రంగంలోకి..?

ఈ నేపథ్యంలో మండలాల వారీగా రెవెన్యూ అధికారులు, సివిల్ సప్లై అధికారులకు సమాచారం ఇవ్వడం మానేస్తున్నారు. ఎంతో కొంత తెలిసిన వారు మాత్రం విజిలెన్స్ అధికారులకు సమాచారం చేరవేస్తున్నారు. ఇటీవల కాలంలో జిల్లాలో పట్టుబడిన బియ్యం విజిలెన్స్‌కు చిక్కినవే. విజిలెన్స్ అధికారులకు సమాచారం ఇస్తే.. వారు నేరుగా ఆయా ప్రదేశాలకు వెళ్లడం.. మిల్లులను తనిఖీ చేయడం, పీడీఎస్ బియ్యాన్ని పట్టుకోవడం, స్థానిక అధికారులకు అప్పగించి పోతున్నారు. వారం రోజుల కిందట జడ్చర్ల మిల్లుల్లో కూడా పీడీఎస్ బియ్యాన్ని పట్టుకున్నది విజిలెన్స్ బృందమే. స్థానిక అధికారులకు మిల్లర్లలో 'చేతులు' కలిపినట్లు రూఢీ అవుతుండటంతో.. తప్పలేని పరిస్థితుల్లో విజిలెన్స్‌కు సమాచారం ఇవ్వాల్సి వస్తుందని ఓ స్వచ్ఛంద సంస్థ బృందం పేర్కొంది. ఈ విషయాన్ని జిల్లా ఉన్నతాధికారులకు వివరించేందుకు సిద్ధమవుతున్నారు. ఏ ఏ మిల్లర్లకు ఎక్కడెక్కడ నుంచి సమాచారం లీకు అవుతుందనే విషయాలను పూర్తిస్థాయిలో జిల్లా కలెక్టర్‌కు నివేదించాలని భావిస్తున్నారు. జిల్లాలో గతంలో మిడ్జిల్, నారాయణపేట ప్రాంతాల్లో కూడా విజిలెన్స్ అధికారులే పీడీఎస్ బియ్యాన్ని రీసైక్లింగ్ చేయడం, ట్రాక్టర్లు, ట్రాలీల్లో కల్వకుర్తి ప్రాంతానికి తరలిస్తుండగా పట్టుకున్నారు. కానీ.. స్థానికంగా ఉన్న రెవెన్యూ, సివిల్ సప్లై అధికారులకు మాత్రం బియ్యం అక్రమ రవాణా చిక్కడం లేదు.

లీకులను అరికట్టేదెట్లా..?

అక్రమంగా బియ్యం నిల్వలు మిల్లుల్లో ఉన్నాయనే సమాచారం అప్పుడప్పుడు వస్తున్నా.. అధికారుల చేతికి చిక్కేంతలోపే వాటిని దాటవేస్తున్నారు. అంటే సమాచారం రాగానే.. దాడులకు సిద్ధమవుతున్న అధికారులకు ఈ వ్యవహారం తలనొప్పిగా మారుతోంది. అక్రమంగా బియ్యం నిల్వ చేస్తున్న మిల్లర్లకు సమాచారం చేరవేసే వారిపై నిఘా పెట్టినా.. ఫలితం లేకుండా పోతోంది. సివిల్ సప్లైలో లీకువీరులున్నారనే విషయం అందరికీ తెలిసిందే. దీనిపై ఉన్నతాధికారులు సైతం అనుమానాలు వ్యక్తం చేస్తున్నా.. సమాచారం బయటకు పోకుండా చేయడంలో మాత్రం విఫలమవుతూనే ఉన్నారు.

మా దృష్టికి రాలేదు

పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా నిల్వ ఉంచిన రైస్‌మిల్లులను తనిఖీ చేసే సమాచారాన్ని సివిల్‌సప్లై శాఖలో పనిచేస్తున్న కొందరు అధికారులు లీక్ చేస్తున్నారన్న విషయం మా దృష్టికి రాలేదు. కానీ అక్రమ నిల్వల సమాచారం మాత్రం మా శాఖకు రావడం లేదు. నేరుగా టాస్క్‌ఫోర్స్ అధికారులకు సమాచారం ఇస్తున్నారు. మాకూ సమాచారం అందిస్తే మేము దాడులు చేస్తాం.. మాకు ఎందుకు సమాచారం ఇవ్వడం లేదన్న దానిపై విశ్లేషణ చేస్తున్నాం..

- శారదా ప్రియదర్శిని, డీఎస్‌వో

చేను చెలక

మెలకువలు పాటిస్తేనే..

అధిక దిగుబడులు



వేరుశనగ పంట

- **వాతావరణ పరిస్థితులను బట్టి పంటలను సాగు చేసుకోవాలి..**
- **పాలమూరు ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ రామకృష్ణబాబు**

మహబూబ్‌నగర్ వ్యవసాయం : ఉమ్మడి పాలమూరు జిల్లాలోని నేలలు, ప్రస్తుత వాతావరణ పరిస్థితులు యాసంగి పంటలకు అనుకూలంగా ఉన్నాయి.. ప్రాజెక్టుల కింద, చెరువు కుంటలు, బోరుబావుల కింద అక్కడక్కడ వరి పంటను సాగు చేశారు. ఈ పంటతోపాటు వేరుశనగ, టమాట, బెండ, బీర, కాకర వంటి కూరగాయల పంటను బోరుబావుల కింద సాగు చేశారు. అయితే అధిక దిగుబడుల కోసం తగిన మెలకువలు పాటించాలని జిల్లా కేంద్రంలోని ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్, సీనియర్ శాస్త్రవేత్త రామకృష్ణబాబు తెలిపారు.

వేరుశనగ సాగులో..

జిల్లాలో వేరుశనగ పంట అధికంగా సాగైంది. ప్రస్తుతం కాత దశలో ఉంది. ఈ పంటకు ఆకుముడత, పొగాకు లద్దె పురుగు, శనగ పచ్చపురుగు అధికంగా కనిపిస్తుంది.

ఆకు ముడత తెగులు : వేరుశనగ పంట సాగు చేసిన 15 రోజుల నుండే ఆకు ముడత తెగులు కనిపిస్తుంది. ఆకులపై గోదుమ రంగు మచ్చలు ఏర్పడతాయి. ఆకుమచ్చ రంగులో నల్లని తల కల్గిన పిల్ల పురుగులు ఉంటాయి. 2,3 ఆకులను కలిపి వాటిలో ఉండి పచ్చదనాన్ని తినడం వల్ల ఆకులు ఎండి, కాలినట్లు కనబడతాయి. దీనినే రైతులు అగ్గి తెగులు కూడా అంటారు. నివారణకు క్వినాల్ ఫాస్ 2.0 లేదా మోనోక్రోటోపాస్ 1.6 మి.లీ లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయాలి.

పొగాకు లద్దె పురుగు : తల్లి రెక్కల పురుగులు ఆకుల అడుగు భాగాన గుంపుగా గుడ్లు పెడతాయి. పిల్ల పురుగులు గుంపులుగా చేరి ఆకు పత్రహరితాన్ని గోకి తింటాయి. ఆకు జల్లెడగా మారుతుంది. రాత్రి పూట మొక్కలను ఆశించి ఆకులను పూర్తిగా తినేస్తాయి. పగటివేళ ఈ పురుగు నేలలో దాగి ఉంటుంది. నివారణకు నివారణకు క్వినాల్ ఫాస్ 2.మి.లీ, లేదా మోనోక్రోటాఫాస్1.6 మి.లీ. లేదా వేప నూనె 5 మి.లీ. కలిపి పిచికారి చేయాలి.

టమాట సాగులో..

జిల్లాలో టమాట సాగు పెరిగింది. ఈ తోటకు ఎక్కువగా ఆకు ముడత తెగులు సోకుతుంది. ఈ తెగులు సోకితే దిగుబడి తక్కువగా వచ్చే అవకాశం ఉంది. మొక్కల ఆకులు, కాండం, కాయమీడ గోదుమ రంగు మచ్చలు ఏర్పడి క్రమేణా ఆకులు మాడిపోతాయి. నివారణకు లీటరు నీటిలో 3 గ్రాముల కాప్టాన్ లేదా మాంకోజెబ్ కలిపి 15 రోజులు వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేయాలి. వడ తెగులు ఈ తెగులు సోకిన మొక్కల ఆకులు పసుపు రంగుకు మారి, వాడిపోయి మొక్క చనిపోతుంది.

కాయ తొలుచు పురుగు : ప్రస్తుతం వేరుశనగలో, టమాట, బెండ, వంటి తోటలో కాయతొలుచు పురుగు అధికంగా కనిపిస్తుంది. ఇది లేత ఆకులను కొమ్మలను తినేస్తుంది. కోత దశలో కాయలకు తొలిచి నాశనం చేస్తుంది. దీని నివారణకు ఎర పంటలను వేయాలి. ఒక వరుస బంతి మొక్కలను టమాట నారుకంటే 20 రోజుల ముందు వేయాలి. ఎకరాకు నాలుగు లింగాకర్షణ బుట్టలు ఏర్పాటు చేయాలి. అధికంగా కనిపిస్తే లీటర్ నీటికి క్వినాల్‌ఫాస్ 2.మి.లీ. కలిపి పిచికారి చేయాలి.

పచ్చదోమ : ఆకుల అడుగు భాగం నుంచి పచ్చదోమ రసాన్ని పీల్చిడం వల్ల ఆకుల చివర్లు పసుపు పచ్చగా మారి క్రమేపి ఆకు ఎర్రబడి ముడుచుకుంటుంది. నివారణకు డైమిథోయెట్ 2 మి.లీ. కలిపి పిచికారి చేయాలి.



జిల్లాలో వరి తుకం పనుల్లో కూలీలు



సాగైన టమాట తోట

వరి సాగులో..

జిల్లాలో యాసంగిలో అధికంగా వరి పంటను సాగు చేసే అవకాశం ఉంది. ఈ పంటకు కాండం తొలుచు పురుగు ఆశించే అవకాశం ఉంది. ముందుగానే రైతులు పంటను కాపాడేందుకు నాటే సమయంలో నారు కొనలు తుంచి నాటుకుంటే కాండం తొలుచు పురుగు గుడ్లను అరికట్టవచ్చు. దీని నివారణకు కార్బోఫ్యూరాన్ 3జీ గుళికలు 800 గ్రాములు పిచికారి చేయాలి. పై పంటలకు సస్యరక్షణ చర్యలు పాటిస్తేనే దిగుబడులు అధికంగా వచ్చే అవకాశం ఉంది.

మిక్స్‌డ్ ఆల్ఫాజోలం పట్టివేత


ఆల్ఫాజోలం ప్యాకెట్లను చూయిస్తున్న సీఐ

జడ్చర్ల, నమస్తే తెలంగాణ : రాజాపూర్ మండల కేంద్రంలో మంగళవారం సాయంత్రం జిల్లా ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు జరిపిన దాడుల్లో రూ.10వేలు విలువ చేసే 2ప్యాకెట్ల మిక్స్‌డ్ ఆల్ఫాజోలం పట్టుబడింది. సీఐ గణపతిరెడ్డి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. రాజాపూర్‌కు చెందిన రాజేష్(28) బాదేపల్లికి చెందిన ఓ కల్లు వ్యాపారి నుంచి రూ.10వేలు విలువ చేసే రెం డు మిక్స్‌డ్ ఆల్ఫాజోలం ప్యాకెట్లు కొ ను గోలు చేసి తీసుకువెళ్తుండగా అందిన సమాచారం మేరకు దారి కాచి పట్టుకున్నట్లు తెలిపారు.ఈ మేరకు నిందితుడిని విచారించగా బాదేపల్లిలోని సదరు అనుమానితుడి ఇంట్లో తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ క్రమంలోనే ఆల్ఫాజో లం అమ్మినట్లు ఆరోపణలు ఎదురొ ్కంటున్న వ్యాపారి పరారీలో ఉన్నట్లు తెలిపారు. అయితే పట్టుబడిన రాజేష్‌తో పాటు బాదేపల్లికి చెందిన కల్లువ్యాపారిపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. దాడుల్లో ఎక్సైజ్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

నేడు మంత్రి రాక

మిడ్జిల్: మండలంలోని వెలుగొమ్ముల గ్రా మంలో చెన్నకేశవ‌స్వామి బ్రహ్మోత్సవాల్లో భా గంగా బుధవారం తెలవారుజామున రథోత్సవం (తేరు) సాయంత్రం గుడిచుట్టు బండ్లు కార్యక్రమానికి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి డా.సీ. లక్ష్మారెడ్డి వస్తున్నట్లు వైస్ ఎంపీపీ సుదర్శన్ తెలిపారు. మండల ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు అధిక స ంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

మోటర్ సైకిల్‌ను ఢీకొట్టిన కారు

మూసాపేట : మండల కేంద్రంలో జాతీయ రహదారిపై మోటర్‌సైకిల్‌ను కారు ఢీకొట్టడంతో ఇద్దరికి గాయాలయ్యాయి. ఈ సంఘటన మూసాపేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని మూసాపేట ఏపీజీవీబీ బ్యాంకు వద్ద గ్రామ మలుపు వద్ద జరిగింది. వివరాల్లోకి వెళ్తే.. మండలంలోని నిజాలాపూర్ గ్రామానికి చెందిన సీడీ మొత్కన్న, మూసాపేట జిల్లా పరిషత్‌లో డబ్ల్యూఏపీ ఉపాధ్యాయునికిగా పనిచేస్తున్న సీజీ మధులు మోటర్ సైకిల్‌పై జాతీయ రహదారి మూసాపేట గ్రామానికి వస్తుండగా హైదరాబాద్ నుంచి కర్నూల్ వైపు వెళ్తున్న కారు వేగంగా వచ్చి ఢీకొట్టింది. దీంతో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం జిల్లా దవాఖానకి తరలించారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఎండీనాసర్ తెలిపారు.

టీఆర్‌టీ పరీక్షా కేంద్రాలను జిల్లా కేంద్రాలలో ఏర్పాటు చేయాలి

ఊట్కూర్ : భాషా పండితులకు ఇబ్బందులు లేకుండా టీఆర్‌టీ పరీక్షా కేంద్రాలను ఉమ్మడి జిల్లా కేంద్రాలలో ఏర్పాటు చేయాలని తెలంగాణ విద్యావంతుల వేదిక జిల్లా సమన్వయ కర్త బిజ్వారం మహేష్‌గౌడ్, టీవీవీ మండల అధ్యక్షుడు ఖాజా మైనొద్దీన్ కోరారు. మంగళవారం స్థానిక విలేకరులతో వారు మాట్లాడుతూ పరీక్షా కేంద్రాన్ని కేవలం హైదరాబాద్‌లో మాత్రమే ఏర్పాటు చేయడంతో అభ్యర్థులు ఇబ్బందులు పడాల్సి వస్తోందన్నారు. ఈ నేపథ్యంలోనే హిందీ విద్వాన్ ద్వారా ఉపాధ్యాయ శిక్షణ పూర్తిచేసిన అభ్యర్థులకు టీఆర్‌టీ రాసుకునే అవకాశం కల్పించేందుకు చర్యలు చేపట్టాలని కోరారు.

జాతీయ మాస్టర్ అథ్లెటిక్స్ పోటీలకు గుండుమాల్ పీఈటీ


అనంతసేన

కోస్గి : రాష్ట్ర స్థాయిలో నిర్వహించే మాస్టర్ అథ్లెటిక్స్ పోటీలకు గుండుమాల్ ఉన్నత పాఠశాలలో పీఈటీగా పనిచేస్తున్న అనంతసేన ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు వెంకట్రాములు తెలిపారు. మంగళవారం ఆయన వివరాలను వెల్లడిస్తూ డిసెంబర్ 29, 30 తేదీలలో మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలో మాస్టర్స్ అథ్లెటిక్స్ రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ పోటీలలో పీఈటీ అత్యంత ప్రతిభ కనబర్చి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. 45 సంవత్సరాల విభాగంలో 400 మీటర్ల రిలే పరుగులో ప్రథమ స్థానం, 100,200 మీటర్ల పరుగులో తృతీయస్థానం, ట్రిపుల్ జంప్‌లో తృతీయస్థానం సాధించినట్లు పేర్కొన్నారు. ఫిబ్రవరి మాసంలో కర్ణాటక రాష్ట్రంలోని బెంగుళూరులో నిర్వహించే జాతీయస్థాయి పోటీలలో పాల్గొంటున్నట్లు తెలిపారు. సర్పంచు సురేష్‌రెడ్డి, ఎంపీటీసీలు మధుకర్‌రావు, వెంకట్‌రెడ్డి, మాస్టర్స్ అథ్లెటిక్స్ జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ గౌడ్, కార్యదర్శి పరుశరాములు, ఉపాధ్యాయులు ఆయన్ని అభినందించారు.

స్పోర్ట్స్ మీట్‌లో విద్యార్థుల ప్రతిభ


హోంమంత్రి నాయిని చేతుల మీదుగా బహుమతి అందుకుంటున్న దృశ్యం

మక్తల్ టౌన్ : తెలంగాణ ఎడ్యుకేషనల్‌డెవలప్ మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో షాద్‌నగర్ లో నిర్వహించిన స్టేట్ లెవెల్ స్పోర్ట్స్ మీట్‌లో మక్తల్ పట్టణానికి చెందిన కేరళ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబర్చారని కరస్పాండెంట్ మీరా రాబిన్స్ అన్నారు. మంగళవారం విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ దాదాపు వందకుపైగా పాఠశాలల విద్యార్థులు పోటీల్లో పాల్గొనగా, కేరళ స్కూల్‌కు చెందిన ధనుశ్రీ సబ్ జూనియర్ విభాగం వందమీటర్ల పరుగులో ప్రథమ స్థానం, బాలుర విభాగంలో శివశంకర్‌కు ద్వితీయ స్థానం, జూనియర్స్ విభాగంలో షాట్‌పుట్ లో గాయత్రి, ఆంజనేయులు ద్వితీయ స్థా నంలో నిలిచి గోల్డ్, సిల్వర్ మెడల్స్ అందుకున్నట్లు వివరించా రు. హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి చేతులమీదుగా మెడల్స్ అందుకోవడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో పీఈటీ సందీప్ , ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

డెంగ్యూ సోకి బాలుడి మృతి

- బాధిత కుటుంబాన్ని పరామర్శించిన నాయకులు


పరామర్శిస్తున్న దృశ్యం


ముస్తఫా(ఫైల్)

నవాబ్‌పేట : డెంగ్యూ వ్యాధి సోకి బాలుడు మృతి చెందిన సంఘటన మండలంలోని కాకర్లపహాడ్ గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు, వైద్యుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. టీఆర్ఎస్ కార్యకర్త ఇబ్రహీం కుమారుడు ముస్తఫా(8) గత నెల రోజుల క్రితం కాకర్లపహాడ్ గ్రామానికి చెందిన ఇబ్రహీం కుమార్తె తన్వీర్‌సుల్తానా మలేరియాకు గురైంది. చికిత్స నిమిత్తం ఆమెను హైదరాబాద్‌కు తరలించగా అక్కడ చికిత్స పొంది ఆమె కోలుకుంది. తర్వాత బాలుడు ముస్తఫాకు డెంగ్యూ సోకడంతో కొన్ని రోజులు హైదరాబాద్‌లో చికిత్స చేయించారు. అనంతరం మహబూబ్‌నగర్ జిల్లాకేంద్రంలో ఒక ప్రైవేటు దవాఖానలో చికిత్స చేయించి వ్యాధి కాస్త నయం కాగానే రెండ్రోజుల క్రితం కాకర్లపహాడ్ గ్రామానికి తీసుకువచ్చారు. మళ్లీ గత సోమవారం మధ్యాహ్నం నుంచి బాలుడు తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. మంగళవారం అర్ధరాత్రి ఇంట్లో నిద్రలోనే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎంపీపీ శీనయ్య,జడ్పీటీసీ ఇందిరాదేవి, మార్కెట్ చైర్మన్ రవీందర్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ రాంప్రసాద్, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మాడెమోని నర్సిములు, నాయకులు సంతోష్‌రెడ్డి, పాశం గోపాల్, కుప్పిరెడ్డి సంజీవరెడ్డి, బండెనికి బాలయ్య, కృష్ణయ్య, మాధవులు తదితరులు ఇబ్రహీం కుటుంబాన్ని పరామర్శించారు.

తమ వద్దకు రాలేదు..

డెంగ్యూకు గురైన బాలుడు ముస్తఫాను తమ పీహెచ్‌సీకి తీసుకురాలేదు. హైదరాబాద్, మహబూబ్‌నగర్ పట్టణాల్లో చికిత్సలు చేయించారు. బాబు చనిపోయిన తర్వాత డెంగ్యూ సోకిన విషయం తమకు తెలిసింది. చుట్టుపక్కల ఇండ్ల ప్రజలను అప్రమత్తం చేశాం. చుట్టుపక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. దోమలు వాలకుండా చర్యలు చేపట్టాలి.

– డా . విజయలక్ష్మీ, మండల వైద్యాధికారి, నవాబ్‌పేట.

గ్రహ గమనాలు

గొల్లపెల్లి సంతోష్ కుమార్ శర్మ

మేషం : ఈ రోజు పని ఒత్తిడి అధికంగా ఉంటుంది. మీ తోబుట్టువుల సహాయ, సహకారాలు అవసరమవుతాయి. ప్రయాణాల్లో జాగ్రత్త అవసరం. మీ తొందరపాటు కారణంగా ఏదైనా వస్తువును పోగొట్టుకునే అవకాశముంది. మానసికంగా కృంగి పోకుండా ధైర్యంగా అడుగేయటం మంచిది. ఉద్యోగంలో ఉన్నతి సాధిస్తారు.

వృషభం : ఈ రోజు వృత్తిపరంగా అనుకూలంగా ఉంటుంది. మీ కోరిక నెరవేరటం, లక్ష్యానికి చేరువవటం జరుగుతుంది. వాయిదా పడుతున్న పనులు పూర్తవుతాయి. ఉద్యోగవిషయంలోవిదేశీయానానికి సంబంధించి శుభవార్త వింటారు. మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. గృహ వ్యవహారాలలో బిజీగా గడుపుతారు.

మిథునం : మీ కుటుంబ సభ్యులతో కానీ, జీవిత భాగస్వామితో కానీ వ్యవహరించేప్పుడు జాగ్రత్త అవసరం. అనవసర వివాదాలకు తావివ్వకండి. ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. తీసుకునే ఆహారం విషయంలో జాగ్రత్త అవసరం. ఉదర సంబంధ లేదా మూత్ర సంబంధ అనారోగ్యం కారణంగా బాధపడతారు. అనుకున్న లక్ష్యాలను చేరుకోవడానికి చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి.

కర్కాటకం : మీ పై అధికారులతో కానీ, సహోద్యోగుల తో కానీ, స్నేహ పూర్వకంగా మెలగటం మంచిది. అనుకోని వివాదాలు జరిగే అవకాశముంటుంది. కోపానికి, ఆవేశానికి తావివ్వకండి. వాద వివాదాలకు దూరంగా ఉండండి. శివారాధన మేలు చేస్తుంది. ఆహార విషయంలో జాగ్రత్త అవస ం.

సింహం : మీ జీవిత భాగస్వామితో ఆనందంగా గడుపుతారు. మీ పిల్లలు మీ ఆనందాన్ని రెట్టింపు చేస్తారు. ప్రయాణం కానీ, దేవాలయ సందర్శన కానీ చేస్తారు. మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. వ్యాపారంలో అనుకూల ఫలితాలుంటాయి.

కన్య : ఈ రోజు చాలా కాలం నుంచి వాయిదా పడుతున్న పనులు చేయటానికి అనుకూలంగా ఉంటుంది. వాటిని విజయవంతంగా పూర్తి చేయగలుగుతారు. అలాగే ఉద్యోగంలో మీ పనికి మంచి గుర్తింపు వస్తుంది. ప్రయాణాలకు సాధారణ దినం.

తుల : డబ్బు విషయంలో సామాన్యంగా ఉం టుంది. అవసరానికి తగిన డబ్బు లభించక పోవటం కానీ, పెట్టుబడుల కారణంగా నష్టపోవటం కానీ జరగవచ్చు. ఆర్థిక వ్యవహారాల్లో జాగ్రత్త అవసరం. వ్యాపార లావాదేవీలకు అనువైన దినం కాదు. ఏ నిర్ణయమైనా ఆలోచించి తీసుకోవడం మంచిది.

వృశ్చికం : ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. ఉదర లేదా ఛాతి సంబంధ సమస్యలు ఉండే అవకాశముంది. అలాగే మీ కుటుంబ సభ్యుల లేదా బంధువుల ఆరోగ్యం కూడా మీ ఆందోళనకు కారణమవుతుంది. నీరు, ఆహారం విషయంలో జాగ్రత్త అవసరం. గర్వానికి, అహంకారానికి తావివ్వకండి

ధనుస్సు : ఆర్థికంగా చాలా అనుకూలంచే దినం. రావలసిన బకాయిలు రావటమే కాకుండా మీరు తీర్చవలసిన బాకీలు కూడా తీర్చగలుగుతారు. అనుకోని డబ్బు కానీ, చేపట్టిన పనిలో విజయం కానీ వరిస్తుంది. ఉద్యోగ విషయంలో శుభవార్త విం టారు. అలాగే ఇతరులతో వ్యవహరించేప్పుడు జాగ్రత్త అవసరం.

మకరం : చేపట్టిన పనులు వాయిదా పడటం కానీ, అనుకోని అడ్డంకులు రావటం కానీ జరగవచ్చు. ఇది కేవలం తాత్కాలికమే కాబట్టి పట్టువదలక ప్రయత్నించండి.. విజయం మీ స్వంతమవుతుంది. పని ఒత్తిడి కారణంగా స్వల్ప అనారోగ్యానికి గురయ్యే అవకాశముంటుంది. తగిన విశ్రాంతి తీసుకోవటం మంచిది. కుటుంబ సభ్యుల కోసం డబ్బు ఖర్చు చేస్తారు.

కుంభం : ఈ రోజు దూర ప్రదేశం నుంచి ఒక శుభ వార్త వింటారు. మీరు చేసిన పనికి మంచి గుర్తింపు లభిస్తుంది. పై అధికారుల నుంచి ప్రశంసలు అందుకుంటారు. ప్రయాణం చేసే అవకాశముంటుంది. బంధువులను కలుసుకుంటారు.

మీనం : ఈ రోజు ఆరోగ్యం విషయంలో కొంచెం శ్రద్ధ అవసరం. నేత్ర సంబంధ మైన సమస్యలు కానీ, ఎలర్జీ బారిన కానీ పడే అవకాశముంటుంది. అలాగే మానసికంగా ఏదో తెలియని ఒత్తిడిని ఫీల్ అవుతారు. ఆర్థిక విషయాలలో కూడా కొంత జాగ్రత్త అవసరం. డబ్బు ఎక్కువ దగ్గర పెట్టుకుని ప్రయాణం చేయకండి.

సలహాలు సూచనల కోసం.. onlinejyotish.comని చూడండి


అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ రొనాల్డ్‌రోస్

నేటి నుంచి అంగన్‌వాడీల్లో.. ఆంగ్ల బోధన

- తిమ్మసానిపల్లి పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రంలో ఆంగ్ల బోధన ప్రారంభం
- హాజరు కానున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్, కలెక్టర్ రొనాల్డ్‌రోస్
- 120 అంగన్‌వాడీ కేంద్రాల టీచర్లకు ఇంగ్లీష్ బోధన పూర్తి..
- దశల వారీగా పట్టణ కేంద్రాల్లో ఇంగ్లీష్ బోధన కేంద్రాలుగా అంగన్‌వాడీలు
- అధికారులతో సమీక్షించిన కలెక్టర్ రొనాల్డ్‌రోస్

మహబూబ్‌నగర్, నమస్తే తెలంగాణ : ఏ ఫర్ ఆపిల్.. బీ ఫర్ బాల్.. సీ ఫర్ క్యాట్.. అంటూ ఇంగ్లిష్ మీడియంలో మాత్రమే వినిపించే ఈ శబ్దాలు నేటి నుంచి అంగన్‌వాడీ కేంద్రాల్లో వినిపించనున్నాయి. తెలంగాణ ప్రభుత్వం దశల వారీగా అంగన్‌వాడీ వ్యవస్థను పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేస్తున్నది. ఈ తరుణంలో పట్టణ కేంద్రాల్లో నివాసం ఉన్న ప్రజలు తమ బిడ్డలను ఇంగ్లిష్ మీడియం పాఠశాలలకు పంపిస్తున్నారని గుర్తించిన కలెక్టర్ రొనాల్డ్‌రోస్ పట్టణ కేంద్రాల్లో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాల్లో ఇంగ్లిష్ బోధన కేంద్రాలుగా తీర్చిదిద్దాలని దశల వారీగా చర్యలు తీసుకుంటున్నారు. పట్టణ కేంద్రాల్లో 120 మంది అంగన్‌వాడీ టీచర్లకు ఆంగ్ల బోధనపై 20 రోజుల పాటు ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. జనవరి ప్రారంభం నుంచి ఆంగ్ల బోధన అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రారంభించాలని ప్రణాళికలు సిద్ధం చేశారు. నేటి నుంచి శిక్షణ పొందిన అంగన్‌వాడీ టీచర్ల కేంద్రాల్లో ఆంగ్ల బోధన ప్రారంభించేందుకు అన్ని చర్యలు తీసుకున్నారు. కలెక్టర్ మంగళవారం సంబంధిత శాఖ అధికారులతో తన ఛాంబర్‌లో మాట్లాడారు. అంచెలంచెలుగా చిన్నారులు అంగన్‌వాడీ కేంద్రాలకు అధిక సంఖ్యలో వచ్చేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాలలో ఉన్న చిన్నారుల జాబితాను పరిగణలోకి తీసుకుంటు రెండు, మూడు కేంద్రాలను అనుసంధానం చేయాలని సూచించారు. ఎక్కడా ఎలాంటి సమస్యలు లేకుండా ఏ,బీ,సీ,డీలను తమ బిడ్డలకు నేర్పించేందుకుగాను ప్రైవేటు పాఠశాలల చుట్టూ ప్రదక్షిణలు చేసే రోజులు దూరం చేసి, అంగన్‌వాడీ కేంద్రాలకు వారిని దగ్గర చేసేలా అంగన్‌వాడీ కేంద్రాల పనితీరు ఉండాలని చెప్పారు. రెండు, మూడు కేంద్రాలను అనుసంధానం చేస్తూ ఇంగ్లిష్ మీడియం అంగన్‌వాడీ కేంద్రాలుగా తీర్చిదిద్దాలని సూచించారు. పిల్లలు ఎక్కువ సమయం చదువుకుంటూ ఉండలేరని.. అంగన్‌వాడీ కేంద్రాల్లో విద్యతో పాటు ఆటపాటలు కూడా నేర్పించాలన్నారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రం ముందు ఉంచనున్న ఇంగ్లిష్ మీడియం అంగన్‌వాడీ కేంద్రం బోర్డును సబ్ కలెక్టర్ కృష్ణాదిత్యతో కలిసి కలెక్టర్ ప్రత్యేకంగా పరిశీలించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ పీడీ శంకరాచారి, సీడీపీవోలు రేణుక, శాంతిరేఖ, సూపర్‌వైజర్ మాదవి తదితరులు ఉన్నారు.


కేక్ కట్ చేస్తున్న జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్

24గంటల విద్యుత్ సరఫరా.. దేశానికే ఆదర్శం

- జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్

మహబూబ్‌నగర్ రూరల్ : ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులకు 24గంటల నాణ్యమైన విద్యుత్‌ను అందించడం దేశానికే ఆదర్శంగా నిలిచిందని జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్ అన్నారు. మంగళవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడారు. ఏ రాష్ట్రంలో అమలు చేయని విధంగా తెలంగాణలో సీఎం కేసీఆర్ అమలు చేస్తున్నారని అన్నారు. ఉచిత కరెంటు రైతులకు వరం లాంటిదన్నారు. రైతు ప్రయోజనాల కోసం ముఖ్యమంత్రి నిరంతరం శ్రమిస్తున్నారని అన్నారు. నాడు ఎన్నికల ముందు చెబితే ప్రతిపక్షాలు ఎద్దేవా చేశాయన్నారు. నేడు సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న పనులు చూసి ప్రతిపక్షాలు నివ్వెర పోతున్నాయని అన్నారు. రైతు బాగుంటునే ఆ ప్రాంతం సుభిక్షంగా ఉంటుందని నమ్మిన సీఎం ప్రాజెక్టుల కట్టేందుకు ప్రయత్నిస్తుంటే కాంగ్రెస్ నాయకులు కోర్టులకెక్కి అడ్డుకోవాలని చూస్తున్నారని అన్నారు. కులవృత్తులకు చేయూత నిచ్చేందుకు గొర్రెల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. చెరువులలో చేప పిల్లలను వదలడమే కాకుండా వాటి పరిరక్షణ సోసైటీలకు అప్పగించి వారి ఉన్నతికి ప్రభుత్వం పాటుపడుతుందన్నారు. అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. సమావేశంలో మహబూబ్‌నగర్ జడ్పీటీసీ శ్రీదేవి తదితరలు పాల్గొన్నారు.

నూతన ఉత్తేజంతో విధులు నిర్వహించాలి

నూతన సంవత్సరంలో జిల్లా పరిషత్ ఉద్యోగులందరూ నూతన ఉత్తేజంతో విధులు నిర్వహించి జడ్పీకి మంచి పేరు తీసుకురావాలని జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్ అన్నారు. మంగళవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ కేక్‌ను కట్‌చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లా పరిషత్‌లో మూడున్నరేళ్లుగా అవినీతి రహిత పాలనకు అందరూ సహకారం అందించడం మరువలేనని అన్నారు. అదే స్ఫూర్తిని నూతన సంవత్సరంలో కూడా కొనసాగించాలన్నారు. జడ్పీ ఉద్యోగుల సమస్యలు నేరుగా తన వద్దకు తీసుకురావచ్చన్నారు. అందరి సహాయ సహకారాలతో అభివృద్ధి పథం వైపు నడిపిస్తానన్నారు. వేడుకల్లో అందరూ కుటుంబ సభ్యుల్లా పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఉద్యోగుల సంఘం నాయకులు మహ్మద్ షబ్బీర్, జగన్మోహన్‌రెడ్డి, శ్రీహరి, సూపరింటెండెంట్లు విజయ్‌కుమార్, కరుణశ్రీ, కె.కరుణశ్రీ, వేదావతి, యూనియన్ నాయకులు దస్తగిరి, జిలాని, ఉద్యోగులు సత్తయ్య, యాదయ్యగౌడ్, సతీష్, నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం నాయకులు శేఖర్, గోపాల్, రాములు పాల్గొన్నారు.

జూన్ నాటికి.. మినీ ట్యాంక్‌బండ్ నిర్మిస్తాం

- మిషన్ కాకతీయ ఎస్ఈ ఆనంద్‌సాగర్
- పనుల పరిశీలన

మరికల్ : ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో చేపట్టిన మినీ ట్యాంక్ బండ్‌ల నిర్మాణాలను జూన్ నాటికి పూర్తి చేయ్యాలని మిషన్ కాకతీయ ఎస్ఈ ఆనంద్‌సాగర్ అన్నారు. మంగళవారం మరికల్‌లో జరుగుతు న్న మినీ ట్యాంక్ బండ్ పనులను ఆయ న పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో మినీ ట్యాంక్‌బండ్ పనులు చురుకుగా సాగుతున్నాయని అన్నారు. జిల్లా కేం ద్రంలో 90 శాతం పనులు పూర్తి కావడం జరిగిందని తెలిపారు. నాగర్‌కర్నూల్, వనపర్తి, అచ్చంపేటలలో 70 శాతం ప నులు పూర్తి అయినట్లు తెలిపారు. మరికల్, మక్తల్‌లో మార్చి నాటికి మినీ ట్యాంక్‌బండ్ పనులు పూర్తి చేసే విధంగా కృషి చెస్తామని తెలిపారు. వర్షాల వల్ల చెరువుల్లో నీరు చేరడంతో పనులు కాస్త ఆలస్యం కావడం జరిగిందన్నారు. చెరువుల్లో నీటి విడుదలపై కలెక్టర్‌కు ఆయా మండలాల్లోని తహసీల్దార్లు నివేదికలు ఇవ్వడం జరిగిందన్నారు. పాలమూరు జిల్లాలో పూర్తి స్థాయిలో మినీ ట్యాంక్‌బండ్ నిర్మాణం పనులు పూర్తి చేసి ఆదర్శంగా నిలుస్తామని తెలిపారు. మరికల్‌లో జరుగుతున్న పనులపై ఆయన సంతృప్తి వ్య క్తం చేశారు. ఈ కార్యక్రమంలో మిషన్ కాకతీయ ఈఈ మోహన్‌గౌడ్, డీఈ మల్లయ్య, ఏఈ మంగారెడ్డి పాల్గొన్నారు

జేసీ శివకుమార్‌నాయుడు బదిలీ

మహబూబ్‌నగర్, నమస్తే తెలంగాణ : జాయింట్ కలెక్టర్‌గా విధులునిర్వహిస్తున్న శివకుమార్‌నాయుడు మంగళవారం మహబూబ్‌నగర్ నుంచి బదిలీ చేస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్ర ప్లానింగ్ బోర్డు కార్యాలయానికి బదిలీ చేసినట్లు పేర్కొన్నారు.

20న జడ్పీ సర్వసభ్య సమావేశం

మహబూబ్‌నగర్ రూరల్ : జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం ఈనెల 20న నిర్వహించనున్నట్లు జడ్పీ ముఖ్య కార్య నిర్వాహకుడు కొ మురయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ఉమ్మడి జిల్లాలోని జడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు, ఎమ్మెల్సీలు హాజరవుతారని పేర్కొన్నారు. అన్ని జిల్లాల అధికారులు తమ శాఖల పూర్తిస్థాయి ప్రగతి నివేదికలతో హాజరు కావాలని ఆయన కోరారు.

ప్రాజెక్టుల నిర్మాణానికి.. భూ సేకరణ అడ్డుకావొద్దు

- అవసరమైన భూమిని అందుబాటులో ఉంచండి
- వీసీలో స్పెషల్ ఛీఫ్ సెక్రటరీ ఎస్.కే జోషి, ప్రిన్సిపల్ సెక్రటరీ వికాస్‌రాజ్

మహబూబ్‌నగర్, నమస్తే తెలంగాణ : ప్రతి ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంతో తెలంగాణ ప్రభు త్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రాజెక్టుల నిర్మాణా లకు ఎట్టి పరిస్థితుల్లో భూ సేకరణ జాప్యం కావొద్దని, అందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని స్పెషల్ ఛీఫ్ సెక్రటరీ ఎస్.కే జోషి, ప్రిన్సిపల్ సెక్రటరీ వికాస్ రాజ్ పేర్కొన్నారు. మంగళవారం హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వా రా కలెక్టర్ రొనాల్డ్‌రోస్‌తో మాట్లాడారు. భూ సేకరణ యుద్ధప్రాతిపదికన మార్చి 31 వరకు పూర్తి చేయాలన్నారు. సీఎం కేసీఆర్ అనుకున్న సమయానికి ప్రాజెక్టుల నిర్మాణం పూర్తి చేయాలని, అందుకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేస్తూ సంబంధిత అధికారులకు దిశనిర్దేశం చేయాలన్నారు. కలెక్టర్ రొనాల్డ్‌రోస్ మాట్లాడుతూ జిల్లాలో కర్వెన, ఉద్దండాపూర్ రిజర్వాయర్‌ల కింద భూములు కోల్పోయిన రైతులకు ఇప్పటికే అవార్డు పాస్ చేయడం జరిగిందని, భూము లిచ్చిన రైతులకు నిధుల కొరత వల్ల ఏమీ మాట్లాడలేకపోతున్నామని చెప్పా రు. ప్రస్తుతం అవసరాలకు కనీసం రూ. 6కోట్ల నిధు లు మంజూరు చేయాలని కోరారు. మార్చి 31వ తేదీ లోపు భూ సేకరణ పనుల్లో ముందు ఉంటామని, నిధులను సకాలంలో మంజూరు చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూ చించారు. కార్యక్రమంలో ఈఈ గంగారెడ్డి, ఈఈ విష్ణువర్ధన్‌రెడ్డి, ఈఈ మురళీకృష్ణ, డీఈ దేవన్న పాల్గొన్నారు.


వీసీలో పాల్గొన్న కలెక్టర్, అధికారులు